సప్తగిరి రియల్ ఎస్టేట్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాప్రత్యేకత.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 195 వెల : 4 బుధవారం 02 జూలై 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12





# సిగాచీ పేలుడులో 51 మంది ఆహుతి...

☛మృతుల్లో ఆరుగురు తెలుగువారు ☛తెలుగు రాష్ట్రాల్లోనే ఇది అతిపెద్ద ప్రమాదం ☛బాంబుల్లా పేలిన రియాక్టర్లు.. కూలిన భవనాలు ☛అంతకంతకూ పెరుగుతున్న మృతుల సంఖ్య ☛ఒక్క పటాన్‌చెరు దవాఖానలోనే 37 మృతదేహాలు ☛మృతుల్లో ఆరుగురు తెలుగు రాష్ట్రాల వారు ☛ఇప్పటి వరకు 14 మృతదేహాల గుర్తింపు.. అప్పగింత ☛23 మృతదేహాలనుంచి డీఎన్ఏ శాంపిల్స్ సేకరణ ☛తమవారి కోసం కుటుంబసభ్యుల ఎదురుచూపులు ☛గల్లంతైన బిడ్డల జాడ చెప్పాలని చేతులెత్తి వేడుకోలు ☛గతంలో ఇలా జరిగిందా అన్నది ఆరా తీయండి ☛ప్రమాదస్థలిని పరిశీలించి....అధికారులతో సిఎం సమీక్ష ☛బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక ☛మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇప్పిస్తామని ప్రకటన

సంగారెడ్డి,జూలై 01: సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో సోమవారం ఉదయం చోటు చేసుకున్న ప్రమాదం తెలుగు రాష్ట్రాల్లో విషాదం నింపింది. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఇది అతిపెద్ద ప్రమాదం. ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య 51కి పెరిగింది. శిథిలాలను

మిగతావి 2లో

## ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే
# ఈ స్థాయికి...

- కలసికట్టుగా పార్టీ విజయానికి కృషి
- బిజెపిలో పాత, కొత్త భేదం లేదు
- స్థానిక ఎన్నికల నుంచి విజయం నమోదు చేద్దాం
- యువత ,మహిళలు పార్టీలోకి రావాలి
- కాంగ్రెస్ ఫేక్ యూనివర్సిటీని ఎదుర్కొంటాం
- బిజెపి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు






హైదరాబాద్,జులై 1: ఎంతో మంది కార్యకర్తల త్యాగాల ఫలితంతోనే బీజేపీ ఈ స్థాయికి చేరుకుందని బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం గర్వంగా భావిస్తున్నాను.. ప్రతి కార్యకర్త గర్వించాలి.. అందరం కలిసికట్టుగా పని చేద్దాం అని పిలుపునిచ్చారు. తాను పేరుకే అధ్యక్షుడిని.. నేనెప్పటికీ కార్యకర్తనే.. మీ సేవకుడినే పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జనసంఘ్ అభ్యర్థి పోటీ చేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి.. కమ్యూనిస్టు

మిగతావి 2లో

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- నీళ్ల ఫామ్ హౌజ్‌కు.. నిధులు కెసిఆర్‌కు
- నిజామాబాద్ సభలో మంత్రి సీతక్క ఘాటు విమర్శలు



నిజామాబాద్,జులై 1: బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన మూడేళ్లకే కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని ఇంఛార్జీ మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. కేవలం కమిషన్ల కోసం కట్టిన ప్రాజెక్ట్ గురించి గొప్పలు చెప్పుకోవడం బిఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు. మంగళవారం నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె

మిగతావి 2లో

# కెసిఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం

- గోదావరి జలాలను సీమకు తరలించే యత్నం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్



హైదరాబాద్,జూలై 01: ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం/బనకచర్ల లింక్

మిగతావి 2లో



# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

- దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం
- రెవెన్యూ అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి

/హైదరాబాద్,జులై 1: తెలంగాణలో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై

మిగతావి 2లో

## పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో
# ప్రైవేటుకు ప్రోత్సాహం

- ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులకు వడ్డీరహిత ఫైనాన్సింగ్
- ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు కేబినేట్ ఆమోదం
- జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- కేబినేట్ కీలక నిర్ణయాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ,జూలై 01: పరిశోధనా భివృద్ధి, ఆవిష్కరణల రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించ డమే లక్ష్యంగా పరిశోధన–అభివృద్ధి– ఆవిష్క రణ పథకానికి కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు పచ్చజెండా ఊపింది. ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ రేటు లేదా వడ్డీరహిత దీర్ఘకాలిక

మిగతావి 2లో

# బనకచర్లపై బిఆర్ఎస్‌ది అలుపెరగని పోరాటం

- ప్రభుత్వం మొద్దు నిద్ర వీడేలా చేసాం: హరీష్ రావు



హైదరాబాద్,జులై 1:ఎపి నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో కాంగ్రెస్‌ను మొద్దు నిద్ర లేపింది బిఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు తిరస్కరించే వరకు అలుపెరుగని పోరాటం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. గోదావరిలో 1000 టిఎంసిలు, కృష్ణాలో 500 టిఎంసిలు చాలు అని చెప్పిన రేవంత్‌కు.. మిగులు జలాల్లోనూ తెలం గాణకు వాటా ఉంటుందని జ్ఞానోదయం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని పేర్కొన్నారు. అవే పాత అబద్దాలు ప్రచారం చేస్తున్న రేవంత్ రెడ్డి.. అపెక్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ఇప్పటికీ ఎందుకు డిమాండ్ చేయడం లేదని ప్రశ్నిం చారు. చంద్రబాబు పట్ల రేవంత్‌రెడ్డి చూపుతున్న గురు భక్తికి ఇది నిదర్శనం కాదా..? అని నిలదీ శారు. జిడబ్లూడిటి అవార్డు ప్రకారం, సిడబ్లూసి అనుమతి పొందకుండా ఈఏసీ అనుమతి ఇవ్వదు అని తెలిపారు. ఎపి అనుమతుల కోసం సిడబ్లూసికి వెళ్లే కంటే ముందే అపెక్స్ కౌన్సిల్‌కు వెళ్లాలనే సోయి కూడా లేదు రేవంత్‌రెడ్డికి లేదని విమర్శించారు. కనీస అవగాహన లేని వ్యక్తులు నీటి పారుదల శాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రస్తావనే

మిగతావి 2లో



# ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మృతి

- గుండెపోటుతో మృతి చెందినట్లు వెల్లడి

హైదరాబాద్,జులై 1: ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మరణించారు. మంగళవారం హైదరాబాద్ లో ఖైరతాబాద్‌లోని స్వగృహంలో ఆయన

మిగతావి 2లో

# ఇందిరమ్మ రాజ్యంతో మళ్లీ పాతరోజులు



వివరాలు 2లో

## తెలంగాణ రైజింగ్ - 2047‘ లక్ష్యం దిశగా
# సమాయత్తం

☛సిఎస్‌తో మిషన్ కర్మయోగి బృందం భేటీ
☛లక్ష్యసాధనకు ముందుకు సాగాలని సూచన



/హైదరాబాద్,జులై 1: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ‘తెలంగాణ రైజింగ్ - 2047‘ లక్ష్యం దిశగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసేందుకు విభాగాల వారీగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ ‘మిషన్ కర్మయోగి‘ అధికారుల బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ ఎస్ అధికారులతో సమావేశం అయ్యింది. సమావేశంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, సిబ్బందికి వారిలో నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు మిషన్ కర్మయోగి చేపట్టిన శిక్షణా కార్యక్రమాలను, కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ అడ్మినిస్ట్రేషన్ సభ్యురాలు డాక్టర్ అల్కా మిట్టల్ వివరించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ మిషన్ కర్మయోగి సహకారంతో మన రాష్ట్రంలో కూడా రాష్ట్ర ప్రభు త్వ ఉద్యోగులు, అధికారులు,

మిగతావి 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

(మొదటి పేజీ తరువాయి)

సమగ్ర పరిశీలన ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అన్నింటినీ పరిశీలించి పరిష్క రిస్తామని అన్నారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఏప్రిల్ 17 నుంచి జూన్ 20 వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు వివరించారు. 594 మండలా ల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించి తద్వారా వచ్చిన 8,27,230 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తుల డేటాను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసినట్లు మంత్రి వివరించారు. మిగిలిన వాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. సర్వే నంబర్లలో లోపాలు పీపీబీ, ఆర్వోఆర్, నాలా, ఆర్ఎస్ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టు కేసులు, పోడు భూములు తదితర 30 రకాల భూ సమస్యలకు చెందిన 8.27లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు.

## బనకచర్లపై బిఆర్ఎస్‌ది అలుపెరగని పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

రాని బనకచర్ల ప్రాజెక్టు, ఇప్పుడు ఎవరి అండ చూసుకొని ముందుకు వచ్చిందో తెలంగాణ ప్రజలకు తెలియదా..? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి మౌనంగా ఉంటూ అందిస్తున్న సహకారం వల్లనే కదా బనకచర్ల వ్యవహారం ఇక్కడి దాకా వచ్చింది అని నిలదీశారు. తెలంగాణ నీటి హక్కుల విషయంలో అన్యాయం చేస్తూనే, లెక్కకు మించి అబద్దాలు ప్రచారం చేస్తూ.. బిఆర్ఎస్‌పై చేస్తున్న రేవంత్‌రెడ్డి క్షుద్ర రాజకీయాన్ని తెలంగాణ సమాజం గమనిస్తున్నదని, ఆయన తెలంగాణ వ్యతిరేక విధానాలను అసహ్యించుకుంటున్నదని పేర్కొన్నారు.

# ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మృతి

(మొదటి పేజీ తరువాయి)

గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు. హిప్నాటిస్టుగా ఆయన పేరు పొందారు. బుధవారం ఉదయం 9 గంటలకు స్వగృహం వద్ద అభిమానుల సందర్శనార్థం పట్టాభిరామ్ పార్థీవదేహాన్ని ఉంచుతారు. అనంతరం మధ్యాహ్నం 3.00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు వెల్లడించారు. వ్యక్తిత్వ వికాసంపై ఆయన పలు పుస్తకాలు రాశారు. ఆయనకు భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు. 1949లో బీవీ పట్టాభిరామ్ జన్మించారు. ఆయన స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా. ఆయన తండ్రి పేరు రావ్ సాహెబ్ భావరాజు సత్యనారాయణ. కౌమారదశలో కాలి వైకల్యం కారణంగా.. ఆత్మన్యూనతా భావాన్ని జయించేందుకు ఇంద్రజాలికుడిగా, రచయితగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్యను ఆయన అభ్యసించారు. ఆ సమయంలో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి వద్ద ఆ విద్యను ఆయన నేర్చుకున్నారు. ఒకటి రెండు టాలీవుడ్ చిత్రాల్లో సైతం ఆయన నటించారు. దాదాపు అర్థ శతాబ్దం పాటు ఆయన ఇంద్రజాలికుడిగా, సైకాలజీస్టుగా సమాజానికి సేవలందించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సైకాలజీ, ఫిలాసఫీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా పొందారు. అలాగే ఇదే యూనివర్సిటీ నుంచి యోగా, హిప్నోటిజనంలో పీహెచ్‌డీ చేశారు. భారత ఆహార సంస్థలో ఆయన ఉద్యోగిగా విధులు నిర్వహించారు. పలు పురస్కారాలను సైతం ఆయన అందుకున్నారు.

## ఇందిరమ్మ రాజ్యంతో మళ్లీ పాతరోజులు

**- యూరియా కోసం రైతుల పడిగాపులు: కెటిఆర్**

హైదరాబాద్,జులై 1:ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.. ఆనాటి రోజులు తిరిగి తెచ్చిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. యూరియా కోసం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలో రైతులు, మహిళలు బారులు తీరారని పేర్కొన్నారు. ఈ మేరకు యూరియా కోసం వందలాది మంది రైతులు ఇబ్బంది పడుతున్న వీడియోను కెటిఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. మ ఇళ్లు కూల్చొద్దని, హైకోర్టు స్టే ఆర్డర్ ఉందని నిరుపేదలు నెత్తి నోరు మొత్తుకున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనికరం చూపకపోవడం అత్యంత దుర్మార్గం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి కొడంగల్లో రెడ్డికుంటని పూడ్చి మహల్ కట్టవచ్చు, ఆయన అన్న తిరుపతి రెడ్డికి దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్‌లో ఇల్లు ఉండవచ్చు, రెవిన్యూ మంత్రి హిమాయత్ సాగర్‌లో ప్యాలసులు కట్టవచ్చు, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి చెరువు నడుమ గెస్ట్ హౌస్ కట్టవచ్చు, కేవీపీ లాంటి పెద్దలు చెరువు బఫర్‌లో గెస్ట్ హౌసులు కట్టుకోవచ్చు? పెద్ద బిల్డర్లు సిఎంకు లంచం ఇచ్చి మూసి నదిలోనే అపార్ట్‌మెంట్స్ కట్టుకోవచ్చు, కానీ సిఎం రేవంత్‌రెడ్డికి, హైడ్రాకు ఇవేవి కనబడవు అని మండిపడ్డారు. బుల్డోడర్‌రాజ్, కాంగ్రెస్ ఫెయిల్డ్ తెలంగాణ హ్యాష్ ట్యాగ్‌తో కెటిఆర్ ట్వీట్ చేశారు.

# సిగాచీ పేలుడులో 51 మంది ఆహుతి..

(మొదటి పేజీ తరువాయి)

తొలగిస్తున్న కొద్దీ కార్మికులు, సిబ్బంది మృతదేహాలు వెలికి వస్తూనే ఉన్నాయి. ప్రమాదంలో 36 మంది మరణించినట్టు మంగళవారం సాయంత్రం అధికారులు ప్రకటించారు. ఇప్పటి వరకు 14 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిగతా వారిని గుర్తించాల్సి ఉన్నది. మరోవైపు, తమ వారు బతికున్నారో, లేదో తెలియక బాధిత కుటుంబ సభ్యులు నరకం అనుభవిస్తున్నారు. మృతుల్లో ఎక్కువమంది బీహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు చెందినవారే. **అంతకంతకూ పెరిగిన సంఖ్య...** సిగాచి పరిశ్రమలో మృతి చెందిన వారి సంఖ్య అంతకంతకూ పెరుగూ వచ్చింది. ఇప్పటి వరకు 51మంది మృతి చెందినట్టు తెలిసింది. ప్రభుత్వం నుంచి దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నది. సోమవారం ప్రమాదం జరగడానికి ముందు మొదటి షిఫ్టుకు 143 మంది కార్మికులు హాజరయ్యారు. వీరిలో కార్మికులతోపాటు అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది కూడా ఉన్నారు. వారు విధుల్లో ఉండగా ఉదయం 9.18 గంటల ప్రాంతంలో కంపెనీలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. పేలుడుతో ప్రొడక్షన్ ప్రాంతం, ల్యాబ్స్ ఇతర భవనాలు కూలిపోయాయి. పేలుడు ధాటికి పక్కనే ఉన్న మూడంతస్తుల అడ్మినిస్ట్రేషన్ భవనం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో తొలిరోజున 12 మంది మృతి చెందినట్టు అధికారులు ప్రకటించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాల సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు పెద్ద సంఖ్యలో మృతదేహాలను వెలికితీశాయి. ఇప్పటి వరకు 51 మంది చనిపోయినట్టు తెలుస్తున్నా, ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నదని అక్కడి పరిస్థితులను బట్టి తెలుస్తున్నది. వేర్వేరు దవాఖానల్లో 34 మంది చికిత్స పొందుతున్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం సిగాచి పరిశ్రమను సందర్శించి ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకున్నారు. పటాన్‌చెరు దవాఖానలో క్షతగ్రాతులను, బాధిత కుటుంబాలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ సిగాచి పరిశ్రమను సందర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని జాన్‌వెస్లీ ఆరోపించారు. **మృతుల్లో ఆరుగురు తెలుగువారు..** ప్రమాదంలో మృతి చెందిన వారిలో 14 మంది మృతదేహాలను అధికారులు గుర్తించారు. వీరిలో ఆరుగురు తెలుగు రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు. జీవీ నాగేశ్వర్‌రావు(మంచిర్యాల), నిఖిల్‌కుమార్(కడప), పోలిశెట్టి ప్రసన్న(తూర్పుగోదావరి), బోరిగుట్ట హేమచందర్ (వేటువంక,చిత్తూరు), శ్రీరమ్య(కడప), దాసరి సునీల్‌కుమార్ (ప్రకాశం) ఉన్నారు. వీరి మృతదేహాలు కుటుంబసభ్యులకు అప్పగించారు. అలాగే, నాగజిత్ తివారి(ఒడిశా), శశిభూషణ్ అలియాస్ అభిషేక్‌కుమార్(బీహార్), జగన్‌మోహన్(ఒడిశా), రాంసింగ్ రాజ్‌బార్(నగరా,ఉత్తర్‌ప్రదేశ్), రుక్సానా ఖాతూన్(బీహార్), నిఖిల్‌కుమార్‌రెడ్డి(కడప), మనోజ్‌రౌత్(యూపీ), డోలా గోవింద్ సాహు(ఒడిశా), రాజ్‌కుమార్(బీహార్) మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. **డీఎన్‌ఏ శాంపుల్స్ సేకరణ...** సిగాచి ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలు 70 నుంచి 90 శాతం కాలిపోవడంతో వాటి గుర్తింపు అధికారులకు సవాలుగా మారింది. దీంతో డీఎన్‌ఏ పరీక్ష ద్వారా మృతదేహాలను గుర్తించాలని అధికారులు నిర్ణయించారు. మంగళవారం పటాన్‌చెరు ప్రభుత్వ దవాఖానలోని మార్చురీలో ఉన్న 23 మృతదేహాల నుంచి హైదరాబాద్ ఎఫ్ఎస్ఎల్ ల్యాబరేటరీ సిబ్బంది డీఎన్‌ఏ శాంపిల్స్ సేకరించారు. బాధిత కుటుంబాల శాంపిల్స్‌ను సైతం తీసుకున్నారు. ఫలితాలు వచ్చేందుకు రెండు రోజులు పట్టే అవకాశం ఉన్నది. **జాడలేని కంపెనీ యాజమాన్యం...** సిగాచి పరిశ్రమలో అతిపెద్ద ప్రమాదం జరిగి పెద్ద సంఖ్యలో కార్మికులు మృతి చెందినా కంపెనీ ప్రతినిధులు ఎవరూ సంఘటన స్థలానికి రాలేదు. దీంతో కంపెనీ ప్రతినిధులు తీరుపై అటు అధికారులు ఇటు బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశంలో కంపెనీ ప్రతినిధుల గురించి ఆరా తీయగా ఎవరూ రాలేదని అధికారులు సమాచారం చెప్పారు. దీంతో కంపెనీ తీరుపై సీఎం, మంత్రి శ్రీధర్‌బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. సిగాచి పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిపై కార్మిక సంఘాలు, కార్మికులు తీవ్రంగా మండిపడుతున్నారు.

# ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ స్థాయికి...

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ గెలిచింది.. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు.. ఇవాళ అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నామని రామచందర్ రావు తెలిపారు. అయితే, పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డామని టీబీజేపీ చీఫ్ రామచందర్ రావు పేర్కొన్నారు. బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే.. ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు త్యాగాలున్నాయి.. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది.. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాల వల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది.. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ, సిద్దాంత బలమున్న పార్టీ.. కలిసికట్టుగా గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దామని తెలిపారు. బీజేపీలో కొత్త, పాత అనే పంచాయతీ లేదు.. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే అన్నారు. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే అని రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఇక, యువకులారా.. మహిళలారా.. బీజేపీలోకి రండి అంటూ రామచందర్ రావు పిలుపునిచ్చారు. 33 శాతం రిజర్వేషన్ల ఆమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయి.. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు.. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పని చేస్తాను.. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాట్సాప్ యూనివర్శిటీలను పెట్టుకుని ఫేక్ న్యూస్ ను ట్రోలింగ్ చేస్తున్నారు.. స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు తెచ్చుకుని పోరాడుదాం.. మీకు దమ్ముంటే.. నేరుగా ఎదురుగా పోరాడదాం.. నేను క్రిమినల్ లాయర్ ను.. ఫేక్ న్యూస్ సూత్రధారులను బోనులో నిలబెట్టేందుకూ వెనుకాడనని తేల్చి చెప్పారు. రామచంద్రరావు సౌమ్యుడినే.. యుద్ధంలోకి దిగితే యోధుడినే.. కత్తి దూయడంలో ముందుంటానని చెప్పుకొచ్చారు. ఇక, తెలంగాణ ప్రజల తరపున అలుపెరుగని పోరాటం చేస్తానని తెలంగాణ కమలం పార్టీ అధినేత తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీఎల్ సంతోష్ తదితరులు నాయకత్వంలో వారి సహకారంతో ముందుకెళ్తామన్నారు. 14 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భాజపా ఉంది. అలాంటి రాజకీయ పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్షుడినయ్యా. తెలంగాణ అధ్యక్షుడిగా నన్ను ప్రకటించడం గర్వంగా భావిస్తున్నా. కార్యకర్తగానే పనిచేస్తా. పార్టీలో నాయకులంతా సమష్టిగా పనిచేస్తారు. కొత్తపాత తేడా లేదు.. ఎవరైనా భాజపాలో చేరినప్పటి నుంచే పార్టీ వ్యక్తులు. కొత్తనీరు రావాలి. యువత, మహిళలు భాజపాలో చేరాలి. పార్టీని బలపరచాలి. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి. కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోంది. భాజపా నేతలను ట్రోల్ చేస్తున్నారు. రామచందర్‌రావు సౌమ్యుడు కాదు. 14 సార్లు జైలుకు వెళ్లి వచ్చా. విద్యార్థుల కోసం పోరాడి పోలీసుల దెబ్బలు తిన్నాను. ప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వంపై పోరాటం చేస్తాను. తెలంగాణ ప్రజల కోసం పోరాడతాను. ప్రజలు, కార్యకర్తలు, నేతలు కలిసి రావాలి' అని రామచందర్‌రావు అన్నారు. కార్యక్రమంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల, డికె అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. 2014 తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నిధులు, నియామకాలు అని చెప్పి నిధులన్నింటిని కెసిఆర్ కుటుంబసభ్యులు నీళ్లన్నీ ఫాంహౌస్ లోకి తరలించారని ఆరోపించారు. వరి వేస్తే రైతులకు ఉరి పడ్డట్టేనని అన్నారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పండించిన రైతులకు రూ 500 బోనస్ ఇస్తుందని ప్రశంసించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇళ్లకు కరెంట్ ఇస్తోందని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం పదేళ్లలో కేవలం 60 వేల ఇళ్లు మాత్రమే మంజూరు చేసిందని, అందులో సగానికి పైగా బిల్లులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రతికార్యకర్త కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టీ పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. గ్రూపు రాజకీయాలతో పార్టీ స్థాయి తగ్గిపోతుందని కార్యకర్తలు, నాయకులను హెచ్చరించారు. ఈ నెల 4 వ తేదిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నూతన పిసిసి నియామకం తర్వాత మొదటి సారిగా రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. అందుకు ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రావాలని పిలుపు ఇచ్చారు. ఆ రోజు ప్రతి కాంగ్రెస్ నాయకులకు, పార్టీ దిశ నిర్దేశర చేస్తారని తెలిపారు. అందుకే ప్రతి నియోజక వర్గ ఇంఛార్జీలు తమ పరిధి గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ ఛైర్మన్లు సురేశ్ షెట్కార్, సుదర్శన్ రెడ్డి, జీవన్ రెడ్డి, భూపతిరెడ్డి, ఈరవత్రి అనిల్, మదన్ మోహన్, లక్ష్మీ కాంతారావు, సంజయ్, బల్మూరి వెంకట్, వీరం బొజ్జ, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో ప్రైవేటుకు ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

ఫైనాన్సింగ్ లేదా రీఫైనాన్సింగ్ అందించడమే ఈ పథకం లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ప్రైవేట్ రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే అడ్డంకులు, సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్లు తెలిపింది. ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న అనుసంధన్ జాతీయ పరిశోధనా ఫౌండేషన్ పాలక మండలి.. ఆర్‌డీఐ పథకానికి దిశానిర్దేశర చేస్తుందని పేర్కొంది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. కేంద్ర క్యాబినెట్ మంగళవారంనాడు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.3 లక్షల కోట్లకు పైగా విలువచేసే పలు కీలక పథకాలకు ఆమోదం తెలిపింది. రూ.1.07 లక్షల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇది మ్యాన్యుఫ్యాక్చరింగ్-డ్రైవెన్ ఎకానమీకి కీలక గ్రోత్ ఇంజన్ అని గత బడ్జెట్‌లో వైష్ణవ్ ప్రకటించారు. దేశంలో క్రీడా మౌలిక సదుపాయాలు పెంచడం, క్రీడాకారుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి పచ్చజెండా ఊపింది. తద్వారా తయారీ రంగంలో ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వనుంది. రెండేళ్ల కాలపరిమితిపై రూ.99,446 కోట్లతో ఉపాధి ఆధారిత ప్రోత్సాహక (ఇఎఐ) పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే, తమిళనాడులోని పరమ కుడి-రామనాథపురం హైవే నాలుగు లేన్‌ల విస్తరణకు ఆమోదం తెలిపిన క్యాబినెట్.. ఈ ప్రాజెక్టు కింద 46.7 కి.మీల పొడవైన రహదారి నిర్మాణానికి రూ.1853 కోట్ల వ్యయం చేయనుంది. గత దశబ్దా కాలంలో భారతదేశం క్రీడారంగంలో సాధిస్తున్న వృద్ధిని దృష్టిలో ఉంచుకుని జాతీయ క్రీడా విధానం-2025కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతిభావంతులైన క్రీడాకారులను అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లడం, కోచింగ్ అవకాశాలు పెరుగుపరచడం, దేశంలోని క్రీడా సదుపాయాలను పటిష్టం చేయడం వంటికి ఈ పథకం ప్రధాన ఉద్దేశాలు. 46.7 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారి నిర్మాణానికి రూ.1,853 కోట్లు వ్యయం చేయనుంది

# తెలంగాణ రైజింగ్ - 2047 ' లక్ష్యం దిశగా సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బందికి పలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆయా శాఖల వారీగా తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి ఈ కార్యక్రమం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు సమర్థవంతంగా అమలైయ్యేందుకు ఈ శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడుతాయని అన్నారు. ఇదివరకే తెలంగాణ రాష్ట్రంలో డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ పోలీస్ అకాడమీ, ఫారెస్ట్ అకాడమీ, ఎక్సైజ్ అకాడమీ తదితర సంస్థలు సమర్థవంతంగా పలు శిక్షణా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ సిబ్బందికి అధికారులకు మార్గనిర్ధేశనర చేస్తూన్నాయని సి.ఎస్ తెలిపారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ తరపున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టామని ప్రత్యేక కమిషనర్ సిహెచ్ ప్రియాంక వివరించారు. అదే విధంగా సమాచార శాఖ అధికారులకు, సిబ్బందికి కూడా వృత్తి నైపుణ్యం పెంచే శిక్షణా కార్యక్రమాలు చేపడుతామని ఆమె తెలిపారు. శుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, జిఎడి కార్యదర్శి రఘునందన్ రావు, రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, పిసిసిఎఫ్


# కెసిఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పోలవరం-బనకచర్లపై కేంద్రానికి మన అభ్యంతరాలను తెలిపామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి వాటర్ ట్రైబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమని వాదించామన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'పోలవరం, ధవళేశ్వరానికి కలిపి ఏపీ 484 టీఎంసీలకు మించి వాడుకోరాదు. పోలవరం నుంచి నీటి ఎత్తిపోతల కోసం 2 టన్నెల్ నిర్మాణాలు ప్రతిపాదించారు. రోజుకు 20వేల క్యూసెక్కులు తరలించేలా 2 టన్నెల్స్ ప్రతిపాదన పెట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్ల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. కృష్ణా గోదావరి జలాల్లో గత పదేళ్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. గోదావరి జలాలను సీమకు తరలిస్తుంటే కేసీఆర్ నోరెత్తలేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో బనకచర్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లతోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిలో ఏపీకి ఎక్కువ నీళ్లు ఇచ్చేందుకు గత ప్రభుత్వం ఒప్పుకొని తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. గోదావరి జలా లను రాయలసీమకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు మొదలయ్యాయిని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు తాము చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని

# ములుగు నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు

**దేవాలయాల అభివృద్ధి కోసం రూ.1.42 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం**
**మంత్రి సీతక్క విజ్ఞప్తితో మంజూరైన నిధులు**


No. & Name of the Assembly Constituency: 109 MULUGU
MLA Name: Smt Anasuya Seethakka Dansari Party: INC Incharge Name:
Proposal seeking CGF Sanction:

| Sl. No. | Name of the Temple, Village, Mandal & District & Name of the Work (Nature of the Work) | Category of the temple. | Proposed Estimate Value of Rs. | Matching Contribution (20 %) Paid or Not Paid | CGF Sanction Given |
|---|---|---|---|---|---|
| 1 | [illegible] | [illegible] | [illegible] | Paid | 12,00,000/- |
| 2 | [illegible] | [illegible] | [illegible] | Not Paid (MC Exempted) | 50,00,000/- |
| 3 | [illegible] | [illegible] | [illegible] | Not Paid (MC Exempted) | 30,00,000/- |
| 4 | [illegible] | [illegible] | [illegible] | Not Paid(MC Exempted) | 20,00,000/- |
| 5 | [illegible] | [illegible] | [illegible] | Not Paid(MC Exempted) | 20,00,000/- |
| 6 | [illegible] | [illegible] | [illegible] | Not Paid(MC Exempted) | 10,00,000/- |
| | | | | | Total:1,42,00,000/- |

**ములుగు ప్రతినిధి జూలై 01**
:సీజీఎఫ్ నిధుల నుంచి రూ.1.42 కోట్లు మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ గోవిందరావు పేట మండలం బుస్సాపూర్ జానకి రామాలయానికి రూ.12 లక్షలు, కొత్తగూడ మండలం గుంజేడు లోని ముసలమ్మ ఆలయానికి రూ. 50 లక్షలు ములుగు మండలం జగ్గన్నపేట పుట్టా మల్లిఖార్జున స్వామి దేవాలయానికి రూ.30 లక్షలు, మల్లంపల్లి లోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రూ.20 లక్షలు, ములుగు పట్టణంలోని నాగేశ్వర స్వామి దేవాలయానికి రూ.20 లక్షలు, రామాలయానికి రూ.10 లక్షలు మంజురు త్వరలో టెండర్లు పిలిచి అభివృద్ధి పనులు అప్పగించనున్న అధికారులు నిధుల మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సీతక్క

# జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామాలలోని భూమిలేని నిరుపేద కుటుంబాలకు

**ఆసరాగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను చిత్త శుద్ధితో పకడ్బందీగా అమలు చేయాలి**
**తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొనగంటి మధుకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు**



**రేగొండ ప్రతినిధి జూలై 01**
: రేగొండ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్ధిదారులకు రకరకాల నియమ నిబంధనలతో పథకాన్ని తప్పు దోవ పట్టించడానికి కుట్రలు జరుగుతున్నాయని అర్హులైన నిరుపేద భూమి లేని కుటుంబాలకు వెంటనే ఆర్థికంగా మద్దతు నిలవాలన్నారు బడ్జెట్లో అర కొర నిధులు కేటాయించకుండా పూర్తిస్థాయిలో నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు పొనగంటి అశోక్ పొనగంటి శంకర్ ఎడ్ల మొగిలి పొనగంటి సదయ్య పొనగంటి శివయ్య ఎడ్ల నరసయ్య ఎస్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# జిల్లా విద్యాశాఖ అధికారిగా దురిశెట్టి చంద్రకళ



**ములుగు ప్రతినిధి జూలై 01**
ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిగా దురిశెట్టి చంద్రకళ నియామకం చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేసిన జి.పాణిని గత నెల 16న ఏసీబీ అధికారులు కస్టడికి తీసుకోవడంతో జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టుకు ఖాళీ ఏర్పడిందని, ఈ సందర్భంలో హనుమకొండలో జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న డి. వాసంతికి బాధ్యతలు అప్పగించగా ఆమె విధులలో చేరకపోవడంతో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారిగా పనిచేస్తున్న దురిశెట్టి చంద్రకళకు ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

# బిజెపి బీసీ ద్రోహుల పార్టీ

**-బీసీలను నమ్మించి రాష్ట్ర మోసం చేసింది..అధ్యక్ష పదవి ఇవ్వకుండా నట్టేట ముంచింది**
**-వచ్చే ఎన్నికల్లో బిజెపిని బీసీలే రాజకీయంగా భూస్థాపితం చేస్తరు**
**-బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ వెల్లడి**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూలై 01**
తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీలకు ఇస్తామని ఊరడించి, ఊరించి, చివరికి బీజేపీ బీసీలను మోసం చేసిందని, 60 శాతం జనాభా ఉన్న బీసీలను కాదని ఒక శాతం ఉన్న అగ్రకుల సామాజిక వర్గానికి పార్టీ అధ్యక్షులుగా బిజెపి కట్టబెట్టి బీసీలను దగా చేసిందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీల జపం చేస్తుంటే బిజెపి మాత్రం అగ్రకులాల జపం చేస్తుందన్నారు. 6 శాతం ఉన్న బీసీలను కాదని, ఒక శాతం ఉన్న బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన రామచందర్ రావుకు రాష్ట్ర పగ్గాలు అప్పగిస్తే బిజెపి వచ్చే ఎన్నికలలో ఘోర పరాజయం చవి చూడక తప్పదని ఆయన హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీని సీఎం చేస్తానన్న బిజెపి, చివరికి ఫ్లోర్ లీడర్ గా కూడా అగ్రకులానికి చెందిన మహేశ్వర్ రెడ్డి కి కట్టబెట్టి బిజెపి మాటలకు చేతలకు ఎక్కడ పొంతన లేదని రుజువు చేసుకుందన్నారు. పార్టీ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వని పార్టీ, రేపు భవిష్యత్తులో బీసీని సీఎం చేస్తానంటే బిజెపి పార్టీని బీసీలు ఎలా నమ్ముతారని మహేందర్ గౌడ్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలపకుండా గత మూడు నెలలుగా తొక్కి పెడుతుందని, ఇప్పుడు బీసీలకు రాష్ట్ర పగ్గాలు ఇవ్వకుండా బిజెపి పచ్చి బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని ఆయన మండిపడ్డారు. బిజెపి అంటే ఇప్పుడు తెలంగాణలో బ్రాహ్మణ జనతా పార్టీగా రామచందర్ రావు నియామకంతో మారిపోయిందని, బిజెపిలో అగ్రకులాలకు ఉన్న విలువ బీసీలకు లేదని ఈ నియామకంతో తేలిపోయిందన్నారు. బిజెపి పార్టీలో అగ్రకుల హిందువులకు ఒక న్యాయం, బీసీ హిందువులకు ఇంకొక న్యాయ%శీ% చేస్తున్నారని, బీసీ హిందువులపై బిజెపి పార్టీలో వివక్షత చూపిస్తుందనాడనికి బీసీ హిందువులకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వకపోవడమే నిదర్శనమన్నారు. బిజెపిలో ఎంతోమంది బీసీలు పార్టీ అధ్యక్ష పదవికి అర్హులు ఉన్నప్పటికీ, వారికి బీసీ కులమే అనర్హతగా మారిందన్నారు. బీసీలను మోసం చేసిన బిజెపిని, ఈరోజు నుండి బీసీల ద్రోహుల పార్టీగా ప్రకటిస్తున్నామని ఆ పార్టీలో ఉన్న బీసీ నేతలు ఏమాత్రం ఆత్మగౌరవం ఉన్న వెంటనే బిజెపికి రాజీనామా చేసి బయటికి రావాలని ఆయన సూచించారు. బీసీలను అవమానించిన బిజెపికి బీసీల బలమేంటో త్వరలోనే రుచి చూపించి తగిన బుద్ధి చెబుతామని మహేందర్ గౌడ్ హెచ్చరించారు.

# డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లను సన్మానించిన ములుగు లయన్స్ క్లబ్

**ములుగు ప్రతినిధి జూలై 01** లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా ములుగు జిల్లా ఆసుపత్రిలోని వైద్యులను ఘనంగా సన్మానిం చడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మోహన్ లాల్,జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్,మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ డే సందర్భంగా జిల్లా ఆస్పత్రి వైద్యులందరినీ సన్మానించడం అభినందనీయమని అన్నారు. లయన్స్ క్లబ్ ములుగు సభ్యులుఈ ప్రాంతాలలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని కొనియాడారు. ములుగు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ దొంత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వృత్తి సాహసం తో కూడుకున్నదని డాక్టర్లు దైవంతో సమానమని అన్నారు. డాక్టర్స్ డే రోజున డాక్టర్లను సన్మానించడం మా ములుగు లయన్స్ క్లబ్ యొక్క అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ ఆర్ఎమ్ఓ, డాక్టర్ భూమిగారి మోహన్రావు, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ ఎం రాజా,డాక్టర్ కవిత, డాక్టర్ నిఖిల్,



డాక్టర్ భరత్ రెడ్డి, డాక్టర్ అనిల్,డాక్టర్ దీక్షిత్, డాక్టర్ సాధన, డాక్టర్ హరీష్, డాక్టర్ శ్రవణ్ కుమార్ లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ చుంచు రమేష్,కోశాధికారి లయన్ ఆడెపు రాజు, ఫాస్ట్



ప్రెసిడెంట్ మేరుగు రమేష్, లయన్ కొండి సాంబశివ, లయన్ సానికొమ్ము రవీందర్ రెడ్డి, లయన్ దొంతి రెడ్డి బలరాంరెడ్డి, లయన్ పింగిలి నాగరాజు, లయన్ రుద్రోజ్ వంశీ, లయన్ కాపిడి సంపత్ రావు, లయన్స్ సభ్యులు హాస్పిటల్ వైద్యులు సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లాను బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చి దిద్దుదాం

**బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ కలిసి పనిచేయాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు ప్రతినిధి జూలై 01** జిల్లాను బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చి దిద్దుటకు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్-11 లో భాగంగా జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1 తేదీ నుండి 31 వ తేదీ వరకు నెలరోజులు ఈ ఆపరేషన్ ముస్కాన్-11 నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల రోజులు పోలీసు శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ, చైల్డ్ హెల్ప్ లైన్, మహిళా సంక్షేమ శాఖ అధికారులు అందరూ సమన్వయంతో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న బాల కార్మికులను, గుర్తించి బాలలను రక్షించాలని, బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్మిక శాఖ అధికారులు జిల్లాలోని వివిధ రిస్క్ ఏరియాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో పనిచేస్తున్న బాలలను రెస్కి చేయాలని సూచించారు. విద్యాశాఖ ద్వారా గుర్తించబడిన బడి బయట ఉన్నటువంటి బాలలను గుర్తించి వారిని తక్షణమే పాఠశాలల్లో చేర్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు బాలల పరిరక్షణ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతిరోజు గుర్తించబడిన హాట్స్పాట్లను సందర్శించి బాలలను బాల కార్మికులను రిస్కి చేయాలని బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.
వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లాలో గర్భిణీ స్త్రీలందరూ హాస్పటల్లోనే ప్రసవం అయ్యేలాగా తగిన చర్యలు తీసుకోవాలని,



ప్రసవమైన ప్రతి శిశువును అందరు అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని జిల్లాలో ఎలాంటి బాలల అమ్మకానికి అక్రమ దత్తతకి తావు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి రవీందర్ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా జిల్లాలో రెండు సబ్ డివిజన్లో వారీగా రెస్క్యూ టీమ్లను ఏర్పాటు చేశామని, ఆ రేస్కి టీములలో పోలీసు చైల్డ్ వెల్ఫేర్ కార్మిక శాఖ ఇతర అధికారులు ప్రతిరోజు రెస్క్యూలో పాల్గొంటారని అన్నారు. 14 సం.ల లోపు పిల్లలు ఏ పనిలో ఉన్నా, అలాగే 15-18 సం.ల లోపు పిల్లలు ప్రమాదకరమైన పనిలో ఉన్నట్లయితే తప్పనిసరిగా వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి తులా రవి మాట్లాడుతూ రెస్కి చేసిన ప్రతి బాలబాలికలను తక్షణమే వారి అవసరాలను బట్టి బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచి బాలల సంక్షేమ సమితి ఆదేశాల మేరకు ఆయా బాలలను వసతి గృహాలకు తరలించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఇటుక



బట్టీలు, భవన నిర్మాణ రంగం, ఇతర వ్యవసాయ కార్యకలాపాల్లో బాలలు పనిచేయడానికి అవకాశాలున్న ప్రాంతాలను గుర్తించడం జరిగిందని అన్నారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్ మాట్లాడుతూ ములుగు జిల్లా లో గతంలో ప్రత్యేక ఆపరేషన్ లో భాగంగా సంరక్షించిన పిల్లల వివరాలను వివరించారు, రెస్క్యూటీలో పాల్గొనే అధికారులు వివిధ మండలా లలో ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రెసిపీ చేసిన బాలలను పునరావాస కేంద్రాలకు తరలించడం, బాలల తల్లిదండ్రులను గుర్తించి వారికి అప్పగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్ రావు, జిల్లా హార్టికల్చర్ అధికారి సంజీవరావు, సర్వ శిక్ష అభియాన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజు, అగ్రికల్చర్ ఆఫీసర్ సురేష్ కుమార్, ఎ హెచ్ టి యూ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, ములుగు ఏటూరునాగారం సబ్ డివిజనల్ టీం సబ్ ఇన్స్పెక్టర్లు కానిస్టేబుల్ లు, జిల్లా బాలల ప్రదర్శన విభాగం సిబ్బంది, సి హెచ్ ఎల్ కోఆర్డినేటరూ ఎ నరేష్, చైల్డ్ లైన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన సదస్సు

**ములుగు ప్రతినిధి జూలై 01:**
ఉద్యాన శాఖ కె.ఎన్ బయోసైన్స్ ఆయిల్ ఫామ్ కంపెనీ వారి అనుబంధంతో నార్లా పూర్ గ్రామము, తాడ్వాయి మండలంలో ఆయిల్ ఫామ్ పంట సాగు విధానం సబ్సిడీ వివరాల గురించి జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి సంజీవరావు గ్రామ రైతులకు క్లుప్తంగా వివరించి, ఒక మనిషి ప్రతిరోజు జీవించడానికి ఫామ్ ఆయిల్ తోడ్పడు తుందని రాష్ట్రంలో మనం వాడుకోవడానికి సరిపడా నూనె ఉత్పత్తి లేదు. భారతదేశంలో 97 లక్షల టన్నుల పామ్ ఆయిల్ ఉత్పత్తి కాగా 259 లక్షల టన్నుల వినియోగం ఉంటుంది.కావున 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయాల్సిన అవసరం ఉంది. కాబట్టి ఇతర దేశాల నుండి నూనె దిగుమతి చేసుకుంటు న్నాము. ఆ దిగుమతి తగ్గించి మన రైతులు ఆయిల్ ఫామ్ పంట లు పండించి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసి ఎక్కువ ఆదాయం పొందడానికి ఆయిల్ ఫామ్ పంట చాలా మంచిదని వివరించా రు.అదేవిధంగా రైతులు పండ్లు,కూరగాయలు, సాగుచేసి ఎక్కువ లాభాలు పొందాలని ప్రభుత్వం నుండి అందించే రాయితీలు సద్వినియోగం



చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ములుగు డివిజన్ ఉద్యాన అధికారి జె శ్రీకాంత్ ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అనిరుద్, ఏఈఓ రాజకుమార్మరియు రైతులు పాల్గొన్నారు.

# నక్సలైట్లను సైతం ఎదురించి సిద్ధాంతం కోసం నిలబడ్డ వ్యక్తి

**గెలుపు ఓటములను సమానంగా చూసే**
**అనుభవశాలి రామచందర్ రావు**
**విద్యార్థి దశ నుండే జాతీయ భావజాలంతో**
**పోరాట పటిమ గల నాయకుడు**
**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ**
**రామచందర్ రావుకు శుభాకాంక్షలు**
**సామాన్య కార్యకర్తను సైతం గుర్తించి అందలం**
**ఎక్కించే ఒకే ఒక్క పార్టీ బీజేపీ పార్టీ**
**పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు**
**గుర్తింపు ఒక బీజేపీతోనే సాధ్యం**
**బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు పెండ్లి మల్లారెడ్డి**

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూలై 01** :బీజేపీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ న్యాయవాది, ఎన్ రామచందర్ రావుకు హృదయ పూర్వకంగా అభినందనలు తెలియజేస్తూ..ఆయనకు బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు పెండ్లి మల్లారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఈ రోజు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎదిగిన ఎన్ రామచందర్ రావు బాల్యం నుంచే అణువణువునా దేశభక్తి కలిగి, నమ్మిన సిద్ధాంతం కోసం నక్సలైట్లకు ఎదురొడ్డి నిలబడి, ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసిన పోరాట పటిమ గల నాయకుడు



రామచందర్ రావు అని కొనియాడారు. విద్యార్థి నాయకుడిగా, కార్పొరేటర్ గా, రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా, బీజేపీ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ గా ఎంతో మంది బీజేపీ కార్యకర్తలను అధికార పార్టీలు అరెస్ట్ చేసినప్పుడు తానే ముందుండి, ప్రతి కార్యకర్తకు అండగా నిలబడ్డ ప్రముఖ న్యాయవాది రామచందర్ రావు అన్నారు. జీవితంలో గెలుపోటములు సమానంగా చూసే అనుభవశాలి అని, ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలపై రాజకీయంగా మరియు న్యాయపరంగా వారికి అండగా నిలబడ్డ నాయకుడు రామ చందర్ రావు అని, బీజేపీ అధిస్థానం జాతీయ పార్టీ పెద్దలు, ఆయన సేవలను గుర్తించి ఆయనకు ఈ బాధ్యత కట్టబెట్టడం సామాన్య కార్యకర్త సైతం గర్వించదగ్గ విషయమన్నారు. సామాన్య కార్యకర్త_ను కూడా గుర్తించి వారిని అందలం ఎక్కించే ఏకైక పార్టీ ఒక్క బీజేపీ పార్టీనే అని, కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తమదైన శైలిలో గుర్తింపు ను ఇస్తూ..వారికి తగిన బాధ్యతలు ఇస్తూ..ఎంతో మంది సామాన్య కార్యకర్తలను జాతీయ నాయకులుగా తీర్చిదిద్దిన పార్టీ బీజేపీ పార్టీ అని, బీజేపీ పార్టీనే అన్ని వర్గాల ప్రజలను కలుపుకు పోయే పార్టీ అని అన్నారు. పార్టీ పెద్దలు అన్ని ఆలోచించే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంద ని అది మన పార్టీ ఎదుగుదలకే అనే విషయాన్ని మరవద్దని కార్యకర్తలకు సూచిస్తున్నట్లు పెండ్లి మల్లారెడ్డి తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జోగు రామన్న గురించి మాట్లాడే అర్హత నీకు లేదు

**బేల, జూలై 1:** అదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత జోగు రామన్న గురించి మాట్లాడే అర్హత అడ్డిభోజ రెడ్డి నీకు లేదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి అన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో అదిలాబాద్ నియోజక వర్గ అభివృద్ధి కోసం దాదాపు 6 వేల కోట్ల రూపాయలు తెచ్చి అభివృద్ధి చేసిన విషయం నీకు తెలియదా అని ప్రశ్నించారు. మంగళవారం బేల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి మీరు నిన్న విలేకరుల సమావేశం లో గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ హయాంలో ఏం అభివృద్ధి జరుగా లేదు అన్నారు కదా.. అదిలాబాద్ నియోజక వర్గంలో దాదాపు రూ. 6 వేల కోట్లతో అభివృద్ధికి సంబంధించి వివరాలు కావాలంటే ఆధారలతో సహా చూపిస్తా అని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సవాల్ విసిరారు.




నీకు దమ్ముంటే రండి మీకు అదిలాబాద్ అభివృద్ధి గురించి వివారిస్తం అన్నారు.బీఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలపై గొప్పలు చెప్పిన నువ్వు ఇప్పుడు విమర్శిస్తే ప్రజలు నమ్ముతారా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నది మీ పార్టీ కాదా అని సూటిగా ప్రశ్నించారు. మీ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడే కదా ఇంక రుణ మాఫీ పూర్తి కాలేదని మీడియా ముందు చెప్పారు. దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంభీర్ ఠాక్రే, సతీష్ పవార్, మాస్క్ తేజిరావ్, దేవన్న, మంగేష్ ఠాక్రే, బత్తుల సుదర్శన్, పాల్గొన్నారు.

# కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యం

**కాచిగూడ, జూలై 1:** మతిస్థిమితం లేని మహిళ అదృశ్యమైన సంఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ తల్లోజు జోత్స్న, ఎస్ఐ డి.సుభాష్ వివరాల ప్రకారం.. గోల్నాక చర్చిలైన్‌లోని ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన గోపాలదాసు భార్య ప్రభావతి(55)గత కొంతకాలంగా ఈమెకు మతిస్థిమితం సరిగ్గా లేదు. ఆదివారం కూతురు డ్యూటీకి వెళ్లింది. అనంతరం ప్రభావతి ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదు.కుటుంబ సభ్యులు, కూతురు ఇరుగు, పొరుగు, ఇతర ప్రాంతాల్లో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం కూతురు ఝాన్సీరాణి కాచిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్




తెలిపారు. అదృశ్యమైన మహిళ వంటిపై నీలి రంగు చీర, పసుపు రంగు జాకెట్ ధరించి, ఎత్తు 5.5 ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మహిళ వివరాల కోసం 8712660542 లో సంప్రదించాలని కోరారు.

# ఖాళీ స్థలంలో కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

**కరీంనగర్ రూరల్, జూలై 01 :**
బొమ్మకల్ సబ్ స్టేషన్ నుండి మా గ్రామం అయిన దుర్శేడ్ డివిజన్ (ఇటీవల కరీంనగర్ కార్పొరేషన్లో విలీనం అయినది) గుంటూరుపల్లి, గోపాల్ పూర్ నల్లగుంటపల్లి, బొమ్మకల్ గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతుందని.. ఈ ఐదు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు ఏ ఒక్క గ్రామంలో ఉదయం, రాత్రి వేళలో అంతరాయం కలిగినా.. గంటల తరబడి మిగతా గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుండటంతో విద్యుత్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దుర్శేడ్‌లో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని మంగళవారం ఎన్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌కు మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో దుర్శేడ్ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ కోసం సుమారు 40 ఎకరాలు కోట్లాది రూపాయల విలువైన హైవే రోడ్డు పక్కన భూములను రైతులు అందించారని, ఇందులో 220 కేవీ, 132/11 కేవీ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, దుర్శేడ్‌లో ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్ నుండి మిగతా జిల్లాలకు విద్యుత్ సరఫరా అవుతున్నది.. కానీ మా గ్రామానికి వేరే చోట నుండి విద్యుత్ సరఫరా చేస్తున్నారని తెలిపారు.బొమ్మకల్



గ్రామం నుంచి దుర్శేడ్ వచ్చే విద్యుత్ సరఫరా గుంటూరుపల్లి స్టేజీ వద్ద రైల్వే ట్రాక్ లోపలి నుంచి విద్యుత్ కేబుల్ ఏర్పాటు చేయడంతో ఇక్కడ ఏ చిన్న అంతరాయం కలిగినా రైల్వే అధికారుల అనుమతి తీసుకొని వచ్చే వరకు దుర్శేడ్, గోపాల్ పూర్, నల్లగుంటపల్లి గ్రామాలకు విద్యుత్ సరాఫరాలో అంతరాయం కలుగుతుందని వివరించారు. అలాగే రైతుల వ్యవసాయ పొలాలకు మొగ్దుంపూర్ సబ్ స్టేషన్ నుంచి వచ్చే విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుండంతో రాత్రి వేళలో రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రైతులకు కూడా తీవ్ర ఇబ్బందులు..దుర్శేడ్ లో ఉన్న 220కేవి సబ్ స్టేషన్ నుంచి దుర్శేడ్, గోపాల్ పూర్, నల్లగుంటపల్లి గ్రామాలకు కరెంట్ సరఫరా అవుతుందని.. దుర్శేడ్ లోని 220 కేవి సబ్ స్టేషన్ పక్కన ఖాళీ స్థలంలో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తే, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు. అలాగే ప్రస్తుతం దుర్శేడ్, గోపాల్ పూర్ గ్రామాలు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం అయినందున విద్యుత్ సరఫరాలో మరిన్ని ఇబ్బందులు రానున్నాయని వివరించారు.దుర్శేడ్ 220 కేవీ సబ్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి ఆయా గ్రామాల రైతులు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరారు. అలాగే గత రెండు సంవత్సరాల క్రితం లైన్‌మెన్ సస్పెండ్ కాగా.. ఇప్పటి వరకు లైన్‌మెన్ నియమించబడలేదని, దీంతో వినియోగదారులు, రైతులు ఇబ్బందులకు గురవుతున్నందున నూతన లైన్‌మెన్ నియమించాలని సంపత్ రావు కోరారు.

# సోలార్ విద్యుత్ వినియోగంపై దృష్టి సారించండి

**కొత్తగూడెం అర్బన్, జులై 1 :**
సోలార్ విద్యుత్ వినియోగంపై దృష్టి సారించాలని ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ అన్నారు. మంగళవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాల యంలో ఇంజినీరింగ్ సెక్షన్‌లో రికార్డులను పరిశీలి ంచిన ఆయన పలు అంశా లను కూల ంకషంగా అడిగి



తెలుసుకున్నారు. వీధి దీపాలు, మంచినీరు సరఫరా చేసే బోర్లు ఎన్ని ఉన్నాయి, ఎన్నిరోజులకొకసారి ప్రజలకు నీటిని అందిస్తున్నారు, ఫిల్టర్ బెడ్ ఎక్కడ ఉంది, ఎన్ని ఓవర్ హెడ్ ట్యాంక్‌లు ఉన్నాయి, ఎన్ని రోజులకొకసారి ట్యాంక్‌లను శుభ్రం చేస్తారు, మంచినీటి పైప్ లైన్ వ్యవస్థ పనితీరు, ఎంతమంది ఇంజినీరింగ్ సెక్షన్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.వీధి దీపాలకు, బోర్లకు ఎంత కరెంట్ బిల్ చెల్లిస్తున్నారని అడుగగా డీఈ రవికుమార్ సుమారు రూ.7 నుండి రూ.10 లక్షలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. దీంతో సోలార్ విద్యుత్‌ను వినియోగిస్తే కరెంట్ బిల్ నుండి ఉపశమనం పొందవచ్చని తెలిపారు. తద్వారా మున్సిపల్ కార్పొరేషన్ విద్యుత్ సంస్థకు చెల్లించే బిల్లు నుండి ఆర్థిక భారం తగుతుందన్నారు. సోలార్ వినియోగిస్తే సుమారు రూ.5 లక్షలే అవుతాయని, రూ.5 లక్షలు ఆదా అవుతాయని సూచించారు. డ్రైనేజీ వ్యవస్థ పనితీరును అడిగి తెలుసుకుని, ఎస్‌టీపీ (సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) లపై ఆరా తీశారు. సుజాతనగర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నీటి సౌకర్యం లేదని ఉపాధ్యాయులు తన పర్యటనలో దృష్టికి తీసుకువచ్చారనిసమస్యనుపరిష్కరించాలని సూచించారు.

# మ్యారేజ్ సర్టిఫికేట్ పొందటం ఇక మరింత ఈజీ



**హైదరాబాద్ :** వివాహ ధ్రువీకరణ పత్రం అనేది ఒక చట్టబద్ధమైన, ముఖ్యమైన పత్రం. 2006లో సుప్రీంకోర్టు వివాహ నమోదును తప్పనిసరి చేసింది. భార్యాభర్తల మధ్య సంబంధానికి ఇది బలమైన రుజువు. వారసత్వం, ఆస్తి హక్కులు, పిల్లల సంరక్షణ వంటి విషయాలలో ఇది చాలా ముఖ్యమైనది. పెళ్లి తర్వాత ఆరోగ్య బీమా, సామాజిక భద్రతా ప్రయోజనాలు, పన్ను ప్రయోజనాలు, పెన్షన్ వంటి వాటిని పొందడానికి ఇది అవసరం. విదేశాలకు వెళ్లడానికి లేదా ఇతర దేశాలలో నివాసం కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు, ముఖ్యంగా స్పౌస్ వీసా కోసం వివాహ ధ్రువీ కరణ పత్రం తప్పనిసరి.ప్రస్తుతం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వివాహాన్ని రిజిస్ట్రర్ చేసి సర్టిఫికేట్ జారీ చేస్తున్నారు. అయితే అందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లటం, స్లాట్ బుక్ చేసుకోవటం వంటి వాటి వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇక నుంచి ఆ టెన్షన్ అక్కర్లలేదు. చాలా ఈజీగా మ్యారేజ్ సర్టిఫికేట్ పొందవచ్చు. డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో మీ-సేవ కేంద్రాల ద్వారా వివాహ రిజిస్ట్రేషన్‌తో పాటు భూముల మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. సోమవారం (జూన్ 30) నాడు ఈ కొత్త సేవల కోసం స్లాట్ బుకింగ్ వ్యవస్థను ప్రారంభించారు.మ్యారేజ్ సర్టిఫి కేట్ పొందడానికి రూ. 200 రుసుముతో మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవచ్చు. ఆ తర్వాత వధూవరుల వివాహ ఫోటోలు, ఆధార్ కార్డులు, వయస్సు ధ్రువీకరణ పత్రాలు, ముగ్గురు సాక్షుల ఆధార్ వివరాలు తప్పనిసరిగా సమర్పించాలి. ఈ పత్రాలన్నీ అప్‌లోడ్ చేసి వాటిని పరిశీలించిన తర్వాత అధికారులు వివాహ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేస్తారు.ఇకపై వివాహ ధృవీకరణ పత్రాన్ని (మ్యారేజ్ సర్టిఫికెట్) మీ-సేవ ద్వారా కూడా పొందవచ్చు. దరఖాస్తుదారులు వివాహ ఫోటోలు, చిరునామా రుజువు, వయస్సు ధ్రువీకరణ పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకుంటే సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు నుంచి మ్యారేజ్ సర్టిఫికెట్‌ను నేరుగా జారీ చేస్తారు. ఇది వివాహ నమోదు ప్రక్రియను సరళీకృతం చేయటంతో పాటుగా నూతన వధూవరులకు సమయాన్ని కూడా ఆదా చేస్తుంది.ఇదే కాకుండా ఏదైనా భూమికి సంబంధించిన తాజా మార్కెట్ విలువను పొందడానికి ఇకపై మీ-సేవ లేదా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తులో జిల్లా, గ్రామం వంటి వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తులను సంబంధిత సబ్- రిజిస్ట్రార్ కార్యాలయం 24 గంటల్లోనే పరిశీలించి మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్‌ను జారీ చేస్తుంది. ఈ సదుపాయం నిర్మాణ రంగం, స్థిరాస్తి వ్యాపారులకు, అలాగే భూమి కొనుగోలుదారులు, విక్రేతలకు ఎంతో ఉపయోగపడనుంది. ఇది పారదర్శకతను పెంచి, అనవసరమైన జాప్యాన్ని తగ్గిస్తుంది.సచివాలయంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఈ తాజా సేవలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర డిజిటల్ గవర్నెన్స్‌లో ఇదొక కీలక అడుగు. ఇప్పటికే మీ-సేవలో ఆర్‌టీఏ (రవాణా శాఖ), పాన్ (పాన్ కార్డులు), ఇసుక బుకింగ్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి, టీ-ఫైబర్ నెట్‌వర్క్‌ను విస్తరించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అదనపు మీ-సేవ కియోస్క్‌లను కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు.

# బాబ్లీ ప్రాజెక్టు గేట్ల ఎత్తివేత

**బాసర, జూలై 1 :** మహారాష్ట్రలో గోదావరి నదిపై నిర్మించిన వివాదాస్పద బాబ్లీ ప్రాజెక్టు గేట్లను మంగళవారం అధికారులు ఎత్తివేశారు. మొత్తం 14 గేట్లు ఉండగా అన్నింటిని పైకి ఎత్తి బ్యారేజీలో నిల్వ ఉన్న నీళ్లను దిగువ గోదావరిలోకి వదిలిపెట్టారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మహారాష్ట్ర ప్రభుత్వం ఏటా జూలై 1 నుంచి అక్టోబర్ 28 వరకు నదీ ప్రవాహానికి ఆటంకం లేకుండా ప్రాజెక్టు గేట్లను



తెరచి ఉంచాలని సుప్రీంకోర్టు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం కేంద్ర జల సంఘం అధికారులు గేట్లను ఎత్తి దిగువకు వరద నీటిని వదిలిపెట్టారు. ఈ ప్రక్రియ మహారాష్ట్ర, తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారుల సమక్షంలో జరుగుతుంది. బాబ్లీ బ్యారేజీ గేట్లు ఎత్తడం వల్ల ఒక టీఎంసీ వరదనీరు వచ్చే అవకాశం ఉన్నట్లుగా ఇరిగేషన్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇరిగేషన్ టి.శ్రీనివాసరావు గుప్తా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పర్ గోదావరి డివిజన్ సిడబ్ల్యుసి ఎం.ఎల్.ఫ్రాంక్లిన్, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో అంతంత మాత్రంగానే వానలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎగువన కురిసే వర్షాలకు బాబ్లీ నుంచి అయినా వరద శ్రీరామ సాగర్ లోకి చేరుతుందని రైతులు ఆశిస్తున్నారు. బాబ్లీ నుంచి నీటి విడుదలతో గోదావరిలో నీటిమట్టం పెరుగుతుందని, పరిసర ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్ అధికారులు సూచించారు.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యం

**విజయవాడ:** డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యమని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. కూటమి నేతలతో సమన్వయం చేస్తూనే.. ఏపీ బీజేపీని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మనం ఐదు శాతం సీట్లు తీసుకోవడం కాదని.. మనమే మరో పార్టీకి సీట్లు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. ఇవాళ(మంగళవారం) విజయవాడ బీజేపీ కార్యాలయంలో శ్రీనివాస వర్మ మీడియాతో మాట్లాడారు. ఏపీ బీజేపీ రథసారథిగా ఎంపికైన పీవీఎన్ మాధవ్‌కు శ్రీనివాస వర్మ శుభాకాంక్షలు తెలిపారు.పురంధేశ్వరి ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పార్టీ కోసం ఎంతో పని చేశారని శ్రీనివాస వర్మ కొనియాడారు. తాను ఎంపీగా, కేంద్రమంత్రిగా పురంధేశ్వరి సహకారంతో ఎదిగానని ఉద్ఘాటించారు. పీవీఎన్ మాధవ్ కూడా



నిత్యం పార్టీ కోసం పని చేస్తారని అన్నారు. మాధవ్ తండ్రి చలపతిరావు కూడా పార్టీ కోసం పరితపించే వారని గుర్తుచేసుకున్నారు.ఇప్పటి నాయకులకు చలపతిరావు సేవల గురించి తెలియదని చెప్పారు. 1980 నుంచి 1986 వరకు బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి వ్యక్తి చలపతిరావే అని గుర్తుచేసుకున్నారు. ఆ కుటుంబం నుంచి వచ్చిన మాధవ్ కూడా సొంతంగా ఎదిగారని కొనియాడారు. మాధవ్ ఏపీ బీజేపీని బలోపేతం చేస్తారనే నమ్మకం తమకు ఉందని ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేసేలా పీవీఎన్ మాధవ్ చూడాలని కోరారు. కింది స్థాయి కార్యకర్తలతో మాట్లాడి.. వారి సమస్యలు పరిష్కరించేలా మాధవ్ పని చేయాలని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సూచించారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : విఠల్ గౌడ్

**కోటగిరి :** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9 వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కోటగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు విఠల్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం కోటగిరి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 9 వ తేదీన దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా కోటగిరి తహసీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె నిర్వహిస్తున్నామని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాన్ని అవలంబిస్తుందని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కావచ్చిన ఇప్పటి వరకు కార్మిక సంక్షేమ బోర్డును నిర్వహించలేక



పోవడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందని 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పనిని చేయాలని కార్మికులకు ఆదేశాలు జారీ చేస్తుందన్నారు. లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేసి కార్మిక చట్టాలను పునర్దించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నల్ల గంగాధర్, గుడాల రాములు, కప్ప హనుమాన్లు, దత్తు, గుడాల శివరాజ్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విభాగాల్లో ఫెయిల్

**ముదిగొండ, జూలై 01 :** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విభాగాల్లో ఫెయిల్ అయిందని జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రం ముదిగొండతో పాటు న్యూలక్ష్మీపురం, గంధసిరి, పెద్దమండమ గ్రామాల్లో మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావులతో కలిసి పర్యటించారు. పలువురు బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. వెంకటాపురం గ్రామంలోని బీఆర్ఎస్ నాయకుడు కోటి అనంతరాములు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.10 సంవత్సరాలు కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు గ్రామ పంచాయతీలు ఎలా ఉన్నాయి, ఇప్పుడు ఎలా ఉన్నయో చూస్తే కాంగ్రెస్ పరిపాలన ఏ విధగా ఉందో అర్థం అవుతుందన్నారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ల కిస్తీలు సరిగ్గా కట్టక బ్యాంకులు ట్రాక్టర్లను జప్తు చేసే పరిస్థితి నెలకొందన్నారు. డీజిల్ పోసే పరిస్థితి కూడా లేకపోవడంతో తిరగక తుప్పుపట్టి పోతున్నట్లు తెలిపారు. కేసీఆర్ పరిపాలనలో 240 గురుకుల పాఠశాలలను వెయ్యికి పెంచి కార్పోరేట్ కి ధీటుగా విద్యను అందించారన్నారు. కానీ ప్రస్తుతం 25 శాతం సీట్లు మిగిలాయని తెలిపారు. ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా ఓట్ల కోసం వచ్చే వారిని హామీలపై నిలయదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని కోరారు.కమిషన్ల పేరుతో కాలయాపన : కొండబాలఇప్పుడు



ఎలా ఉన్నయో చూస్తే కాంగ్రెస్ పరిపాలన ఏ విధగా ఉందో అర్థం అవుతుందన్నారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ల కిస్తీలు సరిగ్గా కట్టక బ్యాంకులు ట్రాక్టర్లను అలివికాని హామీలు ఇచ్చి అవి అమలు చేయలేక కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు అన్నారు. పరిపాలనలో అన్ని విధాల ఫెయిలై ప్రతిపక్ష నాయకుల్ని ఇబ్బంది పెట్టడానికి కమిషన్లు వేశారన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు ఇవ్వాల్సిన సరుకులు ఏవీ సమయానికి అందడం లేదన్నారు.కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి మీరు నిన్న విలేకరుల సమావేశం లో గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ హయాంలో ఏం అభివృద్ధి జరుగా లేదు అన్నారు కదా.. అదిలాబాద్ నియోజక వర్గంలో దాదాపు రూ. 6 వేల కోట్లతో అభివృద్ధికి సంబంధించి వివరాలు కావాలంటే ఆధారలతో సహా చూపిస్తా అని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి వద్దే విద్యా శాఖ ఉన్నా ఎలాంటి సమీక్షలు జరగడం లేదన్నారు. విద్యా శాఖలో ప్రభుత్వానికి ఓ ఏజెంట్ ఉన్నాడని, అతని ద్వారానే అన్ని పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వర్షాకాల సీజన్ ప్రారంభమైనా విత్తనాలు, ఎరువులపై సమీక్ష జరపలేదన్నారు. పంట బీమాకి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం చెల్లించలేదనీ, రైతు బీమా కూడా సరిగ్గా అందడంలేదన్నారు. రాబోయే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే అవకాశం ఇప్పుడు ప్రజానీకానికి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపి సామినేని హరిప్రసాద్, నాయకులు పోట్ల ప్రసాద్, గడ్డం వెంకటేశ్వర్లు, ఒరుగుంటి నాగేశ్వరరావు, ధర్మ, కాజా, కోటి అనంతరాములు, కొమ్మూరి రమేశ్, పంది శ్రీను, కోడెబాబు, గురుమూర్తి, పోట్ల రవి పాలొగన్నారు.

# చినుకుపడితే బాట బురదమయం

**నెన్నెల :** తమ ఊరుకు దారి సక్కగ లేదని, మోకాలులోతు బురదలో నీటి మడుగుల నడుమ నడవాల్సి వస్తుందని నెన్నెల మండలం చిన్న వెంకటాపూర్ గ్రామపంచాయితీ పరిధిలోని కొంపల్లి గ్రామానికి చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకెన్నాళ్లు తమకు ఈ ఇబ్బందులు అంటూ గ్రామానికి చెందిన పలువురు



మహిళలు బురద బాటపై వరినాట్లు వేసి నిరసన తెలిపారు.కొంపల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదు. ఏమాత్రం వర్షం పడినా బాట బురదమయమై గ్రామస్తులకు రవాణా సౌకర్యం లేకుండా పోతున్నది. చుట్టూ చెరువు కట్టలు, పంటపొలాలు ఉన్నాయి. ఎటు వెళ్ళాలన్నా కిలోమీటరుకుపైగా బురదలో నడవాల్సి వస్తుంది. పిల్లలు పాఠశాలకు బురదలో, నీటి మడుగుల్లోనే వెళ్ళాలి. ఏటా ఒకటి రెండు రోజులు కాదు, దాదాపు అయిదు నెలలు ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

## విద్యార్థిని ఛాతిపై కూర్చుని, గొంతు కోసేశాడు



**నార్సింగ్‌పూర్:** మధ్యప్రదేశ్‌లోని నార్సింగ్‌పూర్ ఆస్ప త్రిలో దారుణమైన మర్డర్ జరిగింది. పట్ట పగలే ఓ అమ్మాయిని గొంతు కోసి చంపేశాడు. ఈ ఘటన జూన్ 27వ తేదీన ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగింది. మృతురాలు 19 ఏళ్ల సంధ్యా చౌదరీ. ఆమె 12వ తరగతి చదువు తున్నది. అభిషేక్ కోస్టి అనే వ్యక్తి ఆమెను హత్య చేశాడు. అమ్మాయి గొంతు కోస్తున్న వీడియో ఒకటి సోమవారం వైరల్ అయ్యింది. విద్యార్ని పై దాడి చేస్తున్న సమయంలో ఆస్పత్రి సిబ్బంది, పేషెంట్లు అక్కడే ఉన్నా..వారేమీ అడ్డుకో లేకపోయారు. ఆస్పత్రి ఫ్లోర్‌పైనే రక్త స్రావం జరిగి ఆమె ప్రాణాలు విడించిం ది.ఆస్పత్రికి చేరుకున్న సంధ్యను అభిషేక్ కొట్టాడు. ఆమెను నేలకు పడేశాడు. ఆమె ఛాతిపై కూర్చుని, తన వద్ద ఉన్న కత్తితో ఆమె గొంతు కోసేశాడు. ఎమర్జెన్సీ వార్డు సమీపంలో ఈ ఘటన జరిగింది. సమీపంలోనే డాక్టర్లు, గార్డులు ఉన్నా.. ఆ మర్డర్‌ను అడ్డుకోలే కపోయారు. పది నిమిషాల్లోనే ఇదం తా జరిగిపోయింది. నిందితుడు కూడా తన గొంతు కోసుకునే ప్రయత్నం చేశాడు. కానీ ఆ తర్వాత అతను అక్కడ నుంచి బైక్ తీసుకుని పరారీ అయ్యాడు.ఆస్పత్రిలో భద్రత లేకపోవడంతో.. ఆ మర్డర్ ఘటన అక్కడ ఉన్న వారి ని భయభ్రాంతులకు గురిచేసింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లు భయంతో త్వరత్వరగా డిశ్చార్జ్ అయ్యారు. ఆ రోజు మధ్యాహ్నం 2 గంటలకు సంధ్య ఆస్పత్రికి చేరుకున్నది. మెటర్నిటీ వార్డులో స్నేహితురాలి బంధువును కలిసేందుకు వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పింది. ఆస్పత్రి వద్ద మధ్యాహ్నం నుంచి చక్కర్లు కొడుతున్న అభిషేక్ కోస్టి.. సంధ్యను కలిశాడు. ఆ తర్వాత ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. అది ప్రమాదకరంగా మారింది.

# నాపై ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కక్ష కట్టారు





**చండూరు, జులై 01 :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న అన్నారు. చండూరు మండల కేంద్రంలో వెంకన్నకు చెందిన భవన సముదాయాన్ని మున్సిపల్ అధికారులు మంగళవారం కూల్చివేశారు. దీనిపై ఆయన మీడియా మాట్లాడారు. తాను బీసీ నాయకుడి కాబట్టే తన ఎదుగుదలను ఓర్వలేక ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కక్ష గట్టి తన భవనాన్ని కూల్చి వేసినట్లు తెలిపారు. తాను లేని సమయం చూసి మున్సిపల్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అక్రమంగా భవనాన్ని కూల్చివేసినట్లు చెప్పారు.ఎమ్మెల్యే సామాజిక వర్గ వ్యక్తి భవనంపై చర్యలేవి?రోడ్డును ఒక్కో వైపు 40 ఫీట్లకు అధికారులు నిర్ణయించగా తాను 43 ఫీట్ల దూరంలో భవనాన్ని నిర్మించానని, అయినప్పటికి అధికారులు కూల్చి వేయడం నిబంధనలకు విరుద్ధం అన్నారు. చండూరులో నిర్మిస్తున్న రోడ్డు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారని, బస్టాండ్ దగ్గర ఒక విధంగా, ఇక్కడ మరో విధంగా, అంగడిపేట రోడ్‌లో ఇంకో విధంగా వారి ఇష్టారీతిగా విస్తరణ పనులు చేస్తున్నట్లు చెప్పారు. అంతట ఒకేలాగా నిర్మించాలని డిమాండ్ చేశారు. కాగా తన పక్కనే ఎమ్మెల్యే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి గృహ నిర్మాణానికి అనుమతులు తెచ్చుకుని అక్రమంగా వ్యాపార సముదాయం నిర్మిస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు.కమీషన్ ఇస్తే రోడ్డు వెడల్పులో మార్పుఅధికార పార్టీ నాయకులకు ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా కమీషన్లు ఇస్తే అక్కడ తక్కువ వెడల్పులో రోడ్డు నిర్మిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. చండూరులో ఎక్కడా లేని విధంగా రాజకీయాలు జరుగుతున్నాయని, బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఇలాంటి కక్ష సాధింపులు చర్యలకు తాము దిగితే వాళ్ల నాయకులు ఇక్కడ తిరిగేవారు కాదన్నారు. ఇలాంటి సంస్కృతి వారు మొదలుపెట్టారని, భవిష్యత్‌లో దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తనకు జరిగిన అన్యాయన్ని ప్రజలు గమనిస్తున్నారని న్యాయం కోసం కోర్టును ఆశ్రయించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## రెండు నెలల క్రితం ప్రేమ వివాహం

### సిగాచీ ఫార్మా ప్రమాదంలో దంపతులు దుర్మరణం



**హైదరాబాద్ :** పాశమైలారంలోని సిగాచీ పరిశ్ర మలో రియాక్టర్ పేలుడు ఘటన పలు కుటుం బాల్లో విషాదం నింపింది. ఈ ప్రమాదంలో 45 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయాలతో వేర్వేరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారిలో కూడా 12 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మరో 27 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉంది.ఈ ప్రమాద మృతుల్లో రెండు నెలల క్రితమే ప్రేమ వివాహం చేసుకున్న దంపతులు కూడా ఉన్నారు. కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన నిఖిల్‌రెడ్డి, ముద్దనూరు మండలం పెనికలపాడు గ్రామానికి చెందిన నామాల శ్రీరమ్య రెండు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ ఆషాడ మాసం తర్వాత బంధుమిత్రులను ఆహ్వానించి పెద్దల సమక్షంలో ఘనంగా వేడుకలు జరుపుకుందని అనుకున్నారు.కానీ ఇంతలో విధి వక్రించింది. సంగారెడ్డి జిల్లాలోని సిగాచీ ఫార్మా కంపెనీలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న పేలుడు ఘటనలో ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారు. దాంతో వారి గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. రెండు కుటుంబాలు శోక సంద్రంలో మునిగిపోయాయి.

# టికెట్ చార్జీలు, తత్కాల్ బుకింగ్, రైల్వే చార్ట్
# నేటి నుంచి రైల్వేల్లో కీలక మార్పులు ఇవే.



ఈ ఆర్థిక సంవత్సరంలో మరో మాసం ముగిసింది. నేటి నుంచి జులై ప్రారంభం అయ్యింది. అయితే, జులై ఒకటి నుంచి పలు కీలక రూల్స్ మారిపోయాయి. ఇందులో పాన్‌కార్డ్ నుంచి బ్యాంకింగ్, రైల్వే టికెట్ బుకింగ్, గ్యాస్ సిలిండర్ ధర, క్రెడిట్ కార్డుల వరకు రూల్స్ ఉన్నాయి. అయితే, నేటి నుంచి రైల్వేలో కీలక మార్పులు అమల్లోకి వచ్చాయి. ఇందులో కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, ప్రయాణికుల సౌకర్యాన్ని మెరుగుపరచడం వంటివి ఉన్నాయి. నేటి నుంచి అమల్లోకి వచ్చిన కీలక మార్పులేంటో ఇప్పుడు చూద్దాం..పెరగనున్న రైలు టికెట్ చార్జీలు..నేటి నుంచి రైలు టికెట్ చార్జీలు పెరిగాయి. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఏసీ కోచ్‌లలో కిలోమీటరుకు రెండు పైసలు, నాన్ ఏసీ క్లాస్‌లో కిలోమీటరుకు ఒక పైసా చొప్పున ఛార్జీల పెంపు నేటి నుంచి అమల్లోకి వచ్చింది. నూతన ఛార్జీల పట్టికను సోమవారం రైల్వే శాఖ విడుదల చేసింది. 2020లో ఛార్జీల సవరణ తర్వాత దాదాపు ఐదేళ్లకు మళ్లీ ఛార్జీలు పెరిగాయి. నాన్ ఏసీ (స్లీపర్, సెకండ్ సీటింగ్) కేటగిరిల్లో టికెట్‌పై కిలోమీటర్‌కు ఒక పైసా, థర్డ్ ఏసీ నుంచి ఫస్ట్ ఏసీ వరకు అన్ని క్లాస్‌లలో కిలోమీటర్‌కు 2 పైసలు పెరిగింది. 500 కిలోమీటర్ల వరకు ప్రయాణానికి సెకండ్ క్లాస్ రైలు టికెట్ల ధరలు, ఎంఎస్‌టీలో ఎలాంటి మార్పులు ఉండవు. కానీ, 500 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంటే.. ఆ ప్రయాణికులు ప్రతి కిలోమీటర్‌కు అర పైసా చెల్లించాల్సి ఉంటుంది.తత్కాల్ టికెట్ల బుకింగ్ ఇక కఠినం..రైల్వేశాఖ జులై ఒకటి నుంచి తత్కాల్ టికెట్ల బుకింగ్‌ను కఠినతరం చేసింది. ఇకపై తత్కాల్ టికెట్లు ఐఆర్‌సీటీసీ అకౌంట్‌తో ఆధార్ లింక్ చేసిన ప్రయాణికులకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. నేటి నుంచి ఓటీపీ ఆధారిత అథంటికేషన్ తప్పనిసరి చేసింది. దాంతో ఆధార్ అకౌంట్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. తత్కాల్ బుకింగ్ ప్రారంభమైన మొదటి అరగంటలో రైల్వే ఏజెంట్లు బుకింగ్ చేసేందుకు అనుమతి ఉండదు. ఏజెంట్లు పెద్ద ఎత్తున టికెట్లను బుక్ చేస్తున్నారని విమర్శల నేపథ్యంలో ఐఆర్‌సీటీసీ ఈ నిర్ణయం తీసుకున్నది. దాంతో ప్రయాణికులకు ఊరట కలుగనున్నది.ఎనిమిది గంటల ముందే రైల్వే చార్ట్ సిద్ధం..టికెట్ల రిజర్వేషన్లలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకు భారతీయ రైల్వేలు కీలక నిర్ణయాలు తీసుకున్నది. రైళ్లు బయలుదేరడానికి ఎనిమిదిగంటల ముందే రిజర్వేషన్ చార్టులను సిద్ధం చేయాలని రైల్వే బోర్డు ప్రతిపాదించింది. అంటే మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరే రైలు రిజర్వేషన్ చార్టులు ముందు రోజు రాత్రి 9గంటలకు సిద్ధం చేయబోతున్నది. వెయిటింగ్ లిస్ట్ స్టేటస్ మరింత ముందుగానే తెలియడంతో దూర ప్రాంతాలు.. శివారు ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు ప్రయోజన కరంగా ఉంటుందని రైల్వే భావిస్తున్నది.వెయిట్‌లిస్ట్ నిర్ధారించబడకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునేందుకు మరింత సమయం ఉండనున్నది. కొత్త ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ ద్వారా ఇప్పుడు నిమిషానికి 1.5 లక్షలకు పైగా టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చని రైల్వే బోర్డు తెలిపింది. దాంతో పాటు, జులై ఒకటి నుంచి ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ నుంచి తత్కాల్ టికెట్ బుకింగ్‌కు సంబంధించి మార్పులు ఉంటాయి. ఇకపై అథెంటికేషన్ యూజర్స్ మాత్రమే తత్కాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునేందుకు అనుమతి ఉంటుంది. దాంతో పాటు జులై చివరి నుంచి తత్కాల్ టికెట్ బుకింగ్ కోసం వన్ టైమ్ పిన్ (%ూూ%) ఆధారిత వెరిఫికేషన్ జరుగనున్నది. ఈ ఆన్‌లైన్ అథంటికేషన్ ప్రక్రియలో యూజర్లు డిజి లాకర్ అకౌంట్ సహాయం తీసుకోవచ్చు. డిజిలాకర్, ఏదైనా ఇతర ప్రభుత్వ ఐడీలో సేవ్ చేయబడిన ఆధార్ కార్డ్ డేటాను ధృవీకరణ కోసం ఉపయోగించవచ్చని రైల్వేశాఖ పేర్కొంది.వెయిటింగ్ లిస్ట్ పరిమితి 60 శాతానికి పెంపుప్రయాణికుల వెయిటింగ్ లిస్ట్ పరిమితిని అన్ని ఏసీ తరగతులకు 25 నుంచి 60 శాతానికి, నాన్ ఏసీ తరగతుల్లో 30 శాతానికి పెంచుతూ రైల్వే శాఖ ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. సవరించిన సీఆర్ఐఎస్ (సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టం) ఉత్తర్వులు జూన్ 16 నుంచి అమల్లోకి రానున్నాయి. ఏప్రిల్ 17న జారీచేసిన సీఆర్ఐఎస్ ఉత్తర్వుల ప్రకారం, అన్ని తరగతుల్లో ప్రయాణికుల వెయిటింగ్ లిస్ట్ పరిమితిని 25 శాతానికి పరిమితం చేశారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్లను
## అప్పగించకుంటే మేమే ఇళ్లలోకి వెళ్తాం



**జహీరాబాద్, జూలై 1 :** రెండేళ్లుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న అధికారులు వాటిని అప్పగించడంలో నిర్లక్ష్య ంగా వ్యవహరిస్తున్నారని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళ వారం సీపీఎం ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీతో తహసీల్దార్ కార్యాల యానికి తరలివెళ్లారు. సంబంధిత అధికారులు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే ఇండ్లను అప్పగించాలని డిమాండ్ చేశారు.గత రెండేళ్లుగా ఇదిగో అదిగో అంటూ కాలం వెల్లదీస్తున్నారే తప్ప ఇండ్లను అప్పగించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎందుకు అప్పగించడం లేదని లబ్ధిదారులు అధికారులను నిలదీశారు. ఈ విష యంలో కొంతసేపు సంబంధిత అధికారులతో లబ్ధిదారులు వాగ్వివాదానికి దిగారు. తమకు ఇల్లు అప్పగించే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ భీష్మించుకుని కూర్చున్నారు.ఈ నెల 7వ తేదీలోగా లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పగిస్తామని సంబంధిత రెవెన్యూ అధికారులు హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు శాంతించారు. ఏడో తేదీలోగా ఇళ్లను అప్పగించకుంటే తామే ఇండ్లలోకి వెళ్తామని లబ్ధిదారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు మహిపాల్, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాలసీ సహా రూ.3లక్షల కోట్లకుపైగా
# విలువైన ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం



**ఢిల్లీ** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ సోమవారం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకున్నది. ఉపాధి కల్పన, ఆవిష్కరణ, మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేసింది. కేంద్ర కేబినెట్ రూ.3లక్షల కోట్లకుపైగా విలువైన చారిత్రాత్మక కార్యక్రమాలకు ఆమోదం తెలిపింది. సమావేశం అనంతరం కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణ్ మీడియాతో మాట్లాడుతూ, ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం, పరిశోధన అభివృద్ధి-ఆవిష్కరణ పథకం, జాతీయ క్రీడా విధానం-2025, తమిళనాడులో పరమకుడి-రామనాథపురం జాతీయ రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించడానికి ఆమోదం తెలిపినట్లు ప్రకటించారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తీసుకున్న ఈ నాలుగు ప్రధాన నిర్ణయాలు యువతకు సాధికారత కల్పించడం, ఆవిష్కరణకు దన్నుగా నిలువడం, క్రీడాకారులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు. తయారీ రంగంలో ఉపాధిని పెంచడం లక్ష్యంగా పెట్టుకున్న ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం మొత్తం రూ. 1.07 లక్షల కోట్ల వ్యయంతో అమలు చేరయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో రెండు భాగాలున్నాయని చెప్పారు. కొత్తగా ఉద్యోగ అవకాశాలను సృష్టించే యజమానులకు ప్రోత్సాహకాలు ఉంటాయని.. దీర్ఘకాలిక శ్రామికశక్తిని కొనసాగించే వ్యాపారులకు ప్రతిఫలం ఇవ్వడం ద్వారా స్థిరమైన ఉపాధికి మద్దతు ఇస్తుందన్నారు.గత కేంద్ర బడ్జెట్‌లో చేసిన ప్రకటనకు అనుగుణంగా ఉండే సమగ్ర ప్యాకేజీ అని తెలిపారు. ఈ పథకం భారత దేశ తయారీ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వృద్ధి ఇంజిన్‌గా ఉపయోగపడుతుందని కేంద్రమంత్రి చెప్పారు. రూ.లక్ష కేటాయింపుతో పరిశోధన అభివృది-ఆవిష్కరణ పథకం భారత్‌లో బలమైన ఆవిరష్కరణ పర్యావరణ వ్యవస్థను నిర్మించేందుకు ఉద్దేశించిందని చెప్పారు. ఇంటర్నేషనల్ రోడ్ మ్యాప్ ఆధారంగా రూపొందించామన్నారు. ఇజ్రాయెల్, అమెరికా, సింగపూర్, జర్మనీ వంటి దేశాల్లో విజయవంతమైన నామూనాలను అధ్యయనం చేసిన తర్వాత అనుసంధన్ రీసెర్చ్ ఫౌండేషన్ తీసుకువచ్చినట్లు తెలిపారు. పరిశోధన ఆలోచనలను స్పష్టమైన ఉత్పత్తులుగా మార్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.వ్యూహాత్మక-అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఆవిష్కరణలను వేగంగా ట్రాక్ చేయడానికి విద్యావేత్తలు, స్టార్టప్‌లు, పరిశ్రమల మధ్య సహకారాన్ని ఆర్‌డీఐ పథకం ప్రోత్సహిస్తుందని చెప్పారు.గత దశాబ్దంలో భారతదేశ క్రీడా రంగం అద్భుతమైన వృద్ధిని కనబరుస్తుందని.. ఈ క్రమంలో కేంద్ర కేబినెట్ జాతీయ క్రీడా విధానం 2025కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. అట్టడుగు స్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు ప్రతిభను పెంపొందించడం, కోచింగ్‌కు ప్రాప్యతను మెరుగుపరచడం, దేశ క్రీడా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం పాలసీ లక్ష్యమని పేర్కొన్నారు. క్రీడల్లో యువ అథ్లెట్లు ప్రపంచ వేదికపై పోటీపడి విజయం సాధించేందుకు క్రీడా పాలసీ అవకాశం కల్పిస్తుందన్నారు.దక్షిణ భారతదేశంలో మౌలిక సదుపాయాలకు పెద్ద ప్రోత్సాహకంగా, తమిళనాడులోని జాతీయ రహదారిలోని పరమకుడి-రామనాథపురం సెక్షన్‌ను నాలుగు లేన్లుగా మార్చడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 46.7 కిలోమీటర్ల రోడ్డును రూ.1,853 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఇప్పటికే పంబన్ వంతెన దగ్గర డబుల్ లైన్ రహదారి ఉందని.. ధనుష్కోడి వరకు సముద్ర తీరానికి సంబంధించిన డీపీఆర్ కూడా జరుగుతోందని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని.. ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుందని.. రామనాథపురం ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలకు మద్దతు ఇస్తుందన్నారు.

## విక్రమ్ చారి మృతి బాధాకరం



**దేవరకొండ రూరల్, జూలై 01 :** బీఆర్ఎస్ కార్యకర్త, దేవరకొండ మండలం గొట్టిముక్కల గ్రామానికి చెందిన ఇంద్రోజ్ విక్రమ్ చారి మృతి బాధాకరం అని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. వ్యవసాయ పొలం వద్ద విద్యుదాఘాతంతో మృతిచెందిన విక్రమ్ చారి మృతదేహాన్ని మంగళవారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. విద్యుత్ షాక్‌తో మృతి చెందిన విక్రమ్ చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు సోనగంటి గోవర్ధనాచారి, రామలింగం, మద్రు రామా రావు, రమావత్ కొండల్ నాయక్, బొడ్డుపల్లి కృష్ణ, సిమర్ల కృష్ణ యాదవ్, వీరమల్ల వెంకట య్య, సోనగంటి కొండల్ చారి, రమావత్ మాంత్య నాయక్ ఉన్నారు.

# ఎయిర్ ఇండియాపై దావాకు సిద్ధమైన బ్రిటన్ బాధిత కుటుంబాలు



అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఘటనపై యూకే మృతుల కుటుంబాలు కోర్టులో దావా వేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. పరిహారం విషయంలో ఎయిర్ ఇండియా సంస్థపై యూకే కోర్టులో దావా వేసేందుకు బాధిత కుటుంబాలు చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం యూకేకి చెందిన న్యాయసంస్థ కీస్టోన్ లాతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. పరిహారం పెంచాలని డిమాండ్ చేస్తూ దావా వేయనున్నట్లు తెలుస్తోంది. ఈ వార్తలపై కీస్టోన్ లా సంస్థ కూడా స్పందించింది. బాధితులు కొందరు తమను సంప్రదించారని, ఈ విషయంలో చర్చలు జరుగుతున్నాయని పేర్కొంది.కాగా, గత నెల 12వ తేదీన మధ్యాహ్నం సమయంలో బోయింగ్ సంస్థకు చెందిన ఎయిర్ ఇండియా విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరింది. విమానం అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో టేకాఫ్ అయిన నిమిషాల్లోనే ఓ బిల్డింగ్‌పై కుప్పకూలిపోయింది. ప్రమాద సమయంలో విమానంలో సిబ్బంది, ప్రయాణికులు మొత్తం 242 మంది ఉన్నారు. ఈ ప్రమాదంలో ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. మిగతా 241 మంది మరణించారు. మరణించిన ప్రయాణికుల్లో 181 మంది భారతీయులు కాగా, 52 మంది బ్రిటన్ వాసులు. ప్రమాదం అనంతరం ఎయిర్ ఇండియాని నిర్వహిస్తున్న టాటా గ్రూప్ సంస్థ బాధిత కుటుంబాలకు రూ.కోటి నష్టపరిహారం ప్రకటించింది. ఆ తర్వాత మరో రూ.25 లక్షల పరిహారం ఇస్తున్నట్టు పేర్కొంది. బాధిత కుటుంబాల తక్షణ ఆర్థిక అవసరాలు తీర్చేందుకు అదనపు పరిహారం ప్రకటించినట్టు వెల్లడించింది

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పాశమైలారానికి ఎవరు బాధ్యులు ?

కంపెనీ సైరన్ మోగే సమయానికి అంతా ఉత్సాహంగా తాము రోజూ పనిచేస్తున్న ఫ్యాక్టరీలో చేరారు. పొద్దున్నే సద్దికట్టుకుని వచ్చిన వారు కొందరు...ఇక్కడే టిఫిన్ చేద్దామనుకున్న వారు మరికొందరు.. రోజూలాగు డ్యూటీలో చేరారు. ఇదే తమకు ఆఖరి రోజని..తమ వారిని ఇక చూడలేమని వారు అనుకోలేదు. అలాగే కుటుంబీకులు కూడా రోజులాగానే వీడ్కోలు పలికినా...సాయంత్రానికి మళ్లీ వస్తారన్న నమ్మకంతో ఉన్నారు. కనీసం కడసారి చూపుకైనా నోచుకోలేని దుస్థితిలో ఇప్పుడు ఉన్నారు. 45 కుటుంబాలు ఛిద్రమయ్యాయి. దీనికి ఎవరు బాధ్యులు. రక్షణ చర్యలు తీసుకోకుండా యథాలాపంగా నడిపిన కంపెనీదా... లేకపోతే, నిర్లక్ష్యం వహించిన అధికారులదా అన్నది తేలాలి. ఏ ప్రమాదం జరిగినా కంటితుడుపు చర్యలు తప్ప కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. పాశమైలారం కావచ్చు, ఇండస్ట్రియల్ పార్కుల్లోనే భద్రత డొల్ల అని తేలింది. సరైన భద్రతా ప్రమాణాలు లేకుండానే ఇలాంటి వందల కంపెనీలు నడుస్తున్నాయి. పేరుకే కార్మికశాఖ ఉంది. కార్మికుల గురించి వారు పెద్ద స్పందించరు. హైదరాబాద్ క్రాస్ రోడ్డులో ఉన్న అంజయ్య భవన్‌కు వెళితే ఎన్నో దీనగాథలు కనిపిస్తాయి. కార్మికశాఖ మంత్రి కావచ్చు...అసలు మంత్రులకే తమ విధులేమిటో తెలియదు. కేవలం మంత్రి పదవులే లక్ష్యంగా పెట్టుకుని రాజ్యమేలుతున్నారు. కార్మిక శాఖను చూస్తున్న మంత్రికి ఎన్ని కర్మాగారాలు ఉన్నాయి..వాటిని సక్రంగా మెయింటెయిన్ చేస్తున్నారా లేదా తెలుసుకునే అవకాశం రాలేదు. ఎందుకంటే ఆయన పదవి చేపట్టి నెలకూడా దాటి ఉండకపోవచ్చు. అలాగని గతంలో పనిచేసిన కార్మిక మంత్రులు ఎవ్వరూ కూడా ఈ ఛాలయకు రాలేదు. పదవి ఇచ్చిన రాహుల్‌కు కృతజ్ఞతలు చెప్పుకోవడం, ఇతర రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడంతోనే ఆయనకు సరిపోయింది. నిజానికి ఏ మంత్రికీ తమ శాఖలో ఏముందో, ఏం జరుగుతందో తెలియదు. రాజకీయాలు తప్ప మరోటి వారికి తెలియదు. బిజెపి అధ్యక్షుడు ఎవరు..బిసియా,



బ్రాహ్మణుడా అన్న చర్చ చేయడంలోనే మంత్రుల కాలం గడిచింది. చనిపోయినవారిలో ఇప్పుడు ఎందరు బిసిలు, ఎస్సీలు పోయారు, ఎంతమంది అగ్రకులాల వారు తప్పించుకున్నారో ఈ మంత్రులను అడిగి తెలుసుకోవాలి. ప్రాణానికి కులమతం లేదని తెలుసు కోవాలి. అందుకే ప్రమాదానికి గల కారణాలు వెతకాలి. కఠిన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి మరో దుర్ఘటన జరక్కుండా మంత్రి వివేక్ కార్మిక శాఖను అప్రమత్తం చేయాలి. సిగాచి లాంటి సంస్థలను జల్లెడ పట్టాలి. నిబంధనలకు అనుగుణంగా పరిశ్రమలు నడుస్తున్నాయా లేదా అన్నది పరిశీలించాతి. ఎందుకంటే సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఘటనలో మృతుల సంఖ్య 45కు చేరింది. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. భవనం, శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వెలికితీసిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రుల్లో 11 మంది పరిస్థితి పరిస్థితి విషమంగా ఉంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. ఇలా ఎందుకు జరిగిందన్నది ప్రాథమిక విచారణ జరగాలి. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారంటే తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వారాయి. సమాచారం అందుకున్న కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో అక్కడి పరిస్థితి భీతావహంగా మారింది. ఇక ఇక్కడ కార్మికులే కాదు..అందులో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులు కూడా ఉన్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం పాలయ్యారు. గోవన్ ప్లాంట్‌లోకి అడుగుపెట్టిన సమయంలోనే పేలుడు సంభవించింది. ప్రమాదంలో కడపజిల్లాకు చెందిన ఓ ప్రేమజంట పెళ్లి చేసుకున్న మధురజ్ఞాపకం మరువకుండానే అనంతలోకాలు పోయారు. మొన్నటికి మొన్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమాన ప్రమాద ఘటనకు సంబంధించిన విషాదం మరువక ముందే ఈ ఘటన జరగడం విచారకరం. పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఓ కమిటీ వేస్తామని కార్మిక మంత్రి వివేక్ తెలిపారు. అధిక పనిగంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేస్తుందన్నారు. ఫిర్యాదు చేయడం కాదు...అలా జరుగుతుందా లేదా అన్న విషయం ఆరా తీయాల్సింది కార్మికశాఖనే. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే పౌడర్ తయారు చేస్తున్నారు. గత 40 ఏళ్లుగా ఈ సంస్థ పని చేస్తోందని తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో పలు రసాయన పరిశ్రమల భద్రతపై అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కడైన ప్రమాదం జరిగినప్పుడే యాజమాన్యాలు పలు జాగ్రత్తలు తీసుకుంటాయి. తర్వాత భద్రతా పరమైన అంశాల జోలికి వెళ్లడం లేదు. ముఖ్యంగా రసాయన పరిశ్రమలను చాలా జాగ్రత్తగా నిర్వహించాల్సి ఉంటుంది. రసాయనాల మధ్య ఒత్తిడి పెరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. అందుకే కంపెనీకి సంబంధించిన ఇంజినీర్లతో యంత్రాలను తనిఖీ చేయించాలి. జిల్లా అధికారులూ పరిశ్రమలను నిరంతరంగా తనిఖీ చేయాలి. కాలుష్య నియంత్రణ మండలి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి, అగ్నిమాపక శాఖ అధికారులు తనిఖీలకు వెళ్తుంటారు. వీరు తనిఖీలు చేసి ఏడాది నుంచి రెండేళ్ల కాలపరిమితికి అనుమతులు ఇస్తుంటారు. క్షుణ్నంగా పరిశీలన చేయకపోవడంతో ఇలాంటి ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం పరిశ్రమల నిర్వహణ ఉండాలి. ఇవి కాగితాల్లోనే కనిపిస్తాయి. ప్రతి పరిశ్రమలలో అగ్నిప్రమాదాల నివారణకు ఫైర్ వాహనాలు, సిబ్బంది ఉండాలి. అంతేకాదు అగ్నిమాపక సిబ్బందిని వారే నియమించుకోవాలి. ఈ కార్మికులు మూడు షిఫ్టుల్లో పనిచేయాలి. కానీ ఒక్కరిని కూడా నియమించు కోలేదు. నైపుణ్యం కలిగిన కార్మికులను తీసుకోవట్లేదు. తక్కువ వేతనాలు ఇస్తూ ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలనే పనిలోకి తీసుకుంటున్నారు. చిన్నచిన్న ప్రమాదాల బారినపడి కార్మికులు మృతిచెందిన విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇవన్నీ ఇకనుంచి బంద్ కావాలి. క్షేత్రస్థాయిలో ఒక్కో పరిశ్రమను అడుగడుగునా తనిఖ్ఖి చేయాలి. నిపుణుల బృందంద పరిశీలించాలి. అప్పుడే ప్రమాదాలను కొంతయినా నివారించగలుగుతామని గుర్తించాలి.

## సిగాచి పరిశ్రమలో 45కు చేరిన మృతుల సంఖ్య

- క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమం
- కొనసాగుతున్న సహాయక చర్యలు


**పటాన్‌చెరు,జూలై1:** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి ఫార్మాస్యూటికల్ కంపెనీలో జరిగిన భారీ పేలుడు ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతున్నది. రియాక్టర్ పేలుడుతో ఇప్పటివరకు 45 మంది మరణించారు. వివిధ దవాఖానల్లో మరో 31 మంది చికిత్స పొందుతున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే మరణించినవారిలో ఎక్కువ మంది తమిళనాడు, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందినవారే ఉన్నారు. ఇప్పటివరకు ఏడు మృతదేహాలను గుర్తించగా, మరో 20 గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయి. సోమవారం జగన్మోహన్, రామ్‌సింగ్ రాజ్‌బర్, శశిభూషణ్ కుమార్ మృతిచెందినట్లు గుర్తించగా, తాజాగా మరో ఆరుగురి పేర్లను అధికారులు ప్రకటించారు. లగ్నజిత్ దౌరి, బీ.హేమ సుందర్, రుక్సానా కతూన్, జీ.నికిల్ రెడ్డి, నాగేశ్వర్ రావు, పొలిషెట్టి ప్రసన్నగా గుర్తించారు. డీఎన్ఏ పరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించే అవకాశం ఉన్నది. అయితే మృతుల సంఖ్య 55కు పెరిగే అవకాశం ఉంది. బాయిలర్ పేలడంతో మూడంతస్తుల



అడ్మినిస్ట్రేన్ భవనం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఆ శిథిలాల కింద 20 మంది కార్మికులు చిక్కుకున్నారు. వారి కోసం ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, రెవెన్యూ, హైడ్రా, ౖ÷ర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ధ్వంసమైన ఎ÷-లాంట్‌ను పక్కకు తొలగించారు. కాగా, ప్రమాదంపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం ఉదయం అధికారిక ప్రకటన చేశారు. మొత్తం 47 మంది గల్లంతయ్యారని, ఇప్పటి వరకు 26 మృతదేహాలు మాత్రమే లభ్యమయ్యాయని తెలిపారు. 20 మృతదేహాలు గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయని చెప్పారు. 27 మంది కార్మికుల ఆచూకీ తెలియాలేదన్నారు. తీవ్ర గాయాలతో 35 మందికి దవాఖానల్లో చికిత్స అందుతున్నదని, అందులో 11 మంది పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. 57 మంది సురక్షితంగా ఇంటికి వెళ్లారని తెలిపారు.

## సమస్యలకు సమాధానం లేదు

- తప్పించుకునేందుకే విదేవీ యానం
- మోడీ విదేశీ పర్యటనపై జైరామ్ రమేశ్ విమర్శలు



**న్యూఢిల్లీ,జూలై1:** తరచుగా విదేశాలకు ప్రయాణించే సూపం్ ప్రీమియమ్ ప్రధాని ఐదు దేశాల 'విహార ంయాత్ర'కు బయలుదేరారని కాంగ్రెస్ పార్టీ ప్రధాని మోడీని ఎద్దేవా చేసింది. మణిపూర్ ఉద్రిక్తతలు, భారత్ మరియు పాకిస్తాన్‌ల మధ్య కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వాదనలు సహా నాలుగు అంశాలపై సమాధానం చెప్పకుండా ప్రధాని మోడీ తప్పించుకుంటున్నారని మండిపడింది. ప్రధాని మోడీ నిర్ణయం వల్లే ఆపరేషన్ సిందూర్‌లో మొదటి రెండు రోజుల్లో భారత్ తిరోగమనం ఎదుర్కొందని రక్షణ అధికారులు వెల్లడించిన ఆరోపణల నుండి ప్రధాని పారిపోతున్నారని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జ్ కమ్యూనికేషన్స్ జైరాం రమేష్ ఆరోపించారు. ఆపద,కష్టసమయంలోనూ కొందరు వ్యక్తులు ధైర్యంగా ముందుకు సాగుతారు. కానీ తప్పించుకునేందుకు 'తరచుగా విదేశాలకు ప్రయాణించే' మన ప్రధాని 8 రోజుల విహార యాత్రకు బయలుదేరారు' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దేశాన్ని ఆందోళనకు గురిచేస్తున్న నాలుగు సమస్యల నుండి ఆయన పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ పట్టాలు తప్పినప్పటి నుం డి, అక్కడి ప్రజలు సాధారణ జీవన పరిస్థితుల నుండి దూరమైనా ప్రధాని మోడీ ఒక్కసారి కూడా మణిపూర్ సందర్శించలేదని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ప్రధాని మోడీ నిర్ణయాల కారణంగా భారత్ కొంత మేర నష్టాన్ని ఎదుర్కొందని రక్షణ అధికారులు వెల్లడించిన వార్తలపై సమాధానం చెప్పకుండా తప్పించుకునేందుకు ప్రధానిమోడీ పారిపోతున్నారని జైరాం రమేష్ మండిపడ్డారు. బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ సమ్మిట్ పాల్గొనడంతో పాటు ఎనిమిదిరోజుల పర్యటనలో ప్రధాని మోడీ గనా, ట్రినిడాడ్, టొబాగో, నమీబియాలను సందర్శించనున్నారని విదేశాంగ

## గాజాపై కొనసాగిన ఇజ్రాయిల్ దాడులు

- తాజాగా 95మంది పాలస్తీనియన్ల మృతి
- దాడుల్లో మహిళలు, స్కూలు పిల్లల మృతి

**గాజా,జూలై1:** గాజాపై ఇజ్రాయెల్ దళాలు మరోమారు బాంబుల వర్షం కురిపించాయి. మంగళవారం గాజాలోని కేఫ్, పాఠశాల, శరణార్థి శిబిరాలపై వైమానిక దాడులు జరిగాయి. ఈ దాడుల్లో 95మంది పాలస్తీనియన్లు చనిపోయారు. ఈ దాడుల్లో పౌర మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పాఠశాలలు, కేఫ్‌లు, ఆహార పంపిణీ కేంద్రాలు లక్ష్యంగా దాడులు జరిగాయి. 95 మంది పాలస్తీనియన్లు చనిపోగా, వీరిలో చాలా మంది సాధారణ పౌరులు ఉన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఉన్నారు. ఉత్తర గాజాలోని అల్-బఖా కెఫెటేరియాపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 39 మంది మృతిచెందారు. డజన్ల కొద్దీ మంది గాయపడ్డారు. మృతుల్లో ఓ జర్నలిస్ట్ ఇస్మాయిల్, మహిళలు, పిల్లలు ఉన్నారు. ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఈ దాడి చేశాయి. ఈ బాంబు దాడిలో కేఫ్ నేలమట్టమైంది. భూమిలో పెద్ద గొయ్యి ఏర్పడింది. సోమవారం కూడా ఇజ్రాయెల్ దళాలు గాజా నగరంలోని జీటౌన్ పరిసరాల్లో దాడులు చేశారు. శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్? వైమానిక దాడి చేయగా 13 మందిని చనిపోయారు. ఇజ్రాయెల్ సైన్యం గాజా నగరంలోని యాఫా పాఠశాలపై కూడా బాంబు దాడి చేసింది. ఇది వందలాది మంది పాలస్తీనియన్లకు ఆశ్రయం కల్పిస్తోంది. ధ్య గాజాలోని ఓ ఆస్పత్రిపై కూడా ఇజ్రాయెల్? దళాలు విరుచుకుపడ్డాయి. వేలాది కుటుంబాలు ఆశ్రయం పొందిన దేయిర్ ఎల్‌బలాలోని అల్ అక్సా ఆస్పత్రి ప్రాంగణంపై ఇజ్రాయెల్ దళాలు దాడి చేశాయి. హమాస్ మిలిటెంట్లను లక్ష్యంగా దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. పౌరులు ఉన్న ప్రాంతాల నుండి హమాస్ పనిచేస్తోందని అందువల్ల ప్రజల మరణాలకు హమాస్ కారణమని ఇజ్రాయెల్ ఆరోపిస్తుంది. దాడులు చేసే ముందు పౌరులను



# సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



**శామీర్‌పేట్, జూలై 1:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. అలియాబాద్ మున్సిపల్ యాడారంకు చెందిన వీరస్వామి గౌడ్‌కు మంజూరైన రూ.45వేల సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే మల్లారెడ్డి లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, తూంకుంట మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, తూంకుంట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రాజు యాదవ్, నాయకులు గోనె హరిమోహన్ రెడ్డి, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల్ యూత్ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, హనుమాన్ దాస్, తురాయి వెంకటేష్,యూసఫ్ బాబా పాల్గొన్నారు

# కార్యకర్తల బలంతో వచ్చే ఎన్నికల్లో అధికారం చేపడతాం

**హైదరాబాద్ :** బీజేపీపై విమర్శలు చేస్తున్న వారికి జవాబు చెప్పాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ-బీఆర్ఎస్ కుమ్మక్కయ్యారని కాంగ్రెస్ అంటుంటే, కాంగ్రెస్-బీఆర్ఎస్ కుమ్మక్కు అయిందని బీఆర్ఎస్ ప్రతిరోజు విమర్శలు చేస్తున్నారు. కానీ తమకు ఎవరితోనూ కుమ్మక్కు అయ్యే అవసరం లేదన్నారు. తాము కుమ్మక్కు అయ్యేది తెలంగాణ ప్రజలతో మాత్రమేనన్నారు.తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది, ఏబీవీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు ఎంపికయ్యారు. బీజేపీ సంస్థాగత ఎన్నికల అధికారి, కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే ఆయన ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. మన్నెగూడ లో జరిగిన సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. వేదిక వద్ద ర్యాలీగా వచ్చిన నూతన అధ్యక్షుడికి ఘన స్వాగతం లభించింది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌తో పాటు బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రామచందర్ రావుకు శుభాకాంక్షలు తెలుపుతూ, పార్టీ విజయాలను మరింత పటిష్ఠం చేస్తారన్న ఆశాభావం వ్యక్తమైంది.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ%ొ% రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ, కేసీఆర్ ఎవరి దయాదాక్షిణ్యాలతో తాము గెలవలేదన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ముందుకు వెళ్తామన్నారు. బీజేపీపై అర్థం



పర్థం లేకుండా రన్నింగ్ కామెంట్స్ చేస్తున్న సన్నాసులకు సమాధానం చెప్పాల్సిన అవసరం మాకు లేదని, సమాధానం చెప్పుకునే అవసరం ఎవరికైనా ఉంది అంటే అది నా తెలంగాణ ప్రజలకు మాత్రమేనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకార్యకర్తలకు అండగా నిలిచి వారిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 14కోట్ల మంది సభ్యులు కలిగిన బీజేపీ పార్టీలో సభ్యత్వం కలిగి ఉండటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఎవరు అధ్యక్షులుగా ఉన్నా మనమంతా ఐక్యమత్యంతో అంకితభావంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ అధ్యక్షుడు అయినంత మాత్రాన మాకేమి కిరీటాలు రావని బాధ్యతలన్ని అధ్యక్షుడిపైనే వదిలేసేది లేదన్నారు. ఇంత కాలం సమిష్టిగా పని చేశామని ఇకపై కూడా సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణలో కాషాయజెండా ఎగురవేస్తాం ఈ రాష్ట్రాన్ని గడిచిన పదేళ్లు బీఆర్ఎస్ పరిపాలిస్తే గత 18 నెలలుగా కాంగ్రెస్ పరిపాలిస్తోంది. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కేసీఆర్ కుటుంబం, రాహుల్ గాంధీ కుటుంబం, రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని దోచుకున్నవారేనన్నారు. తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. అందుకే తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. తెలంగాణలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో పోలింగ్ బూత్ కు వచ్చిన 100 మందిలో 37మంది నరేంద్ర మోడీని, బీజేపీని ఆశీర్వదించారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలు బీజేపీ అభ్యర్థులు విజయఖేతనం ఎగరవేశారన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే బీజేపీలోని మనమంతా ఐక్యమతంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి వరకు మనమంతా సమిష్టిగా ముందుకు వెళ్లామని ఇకపై రామచందర్ రావు నాయకత్వంలోనూ కలిసిమెలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

**సుల్తానాబాద్ రూరల్ జూలై 1:** సంక్షేమం దిశగా ప్రభుత్వం పని చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రామా రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానా బాద్ మండలంలోని నరసయ్య పల్లి గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే విజయరమణారావు పర్యటించారు. పెద్దమ్మతల్లి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి, సిసి రోడ్లులకు భూమి పూజ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు మం జూరు పత్రాలు అందజేసి, ముగ్గురు పోశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాల ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళా సంఘం భవనానికి రూ.10 లక్షల వరకు, పెద్దమ్మతల్లి ఆలయ ఆవరణలోని ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5 లక్షలను మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



అంతట అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, తాసిల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, నాయకులు జూపల్లి తిరుమలరావు, సాయి మహేందర్, పన్నాల రాములు, దామోదర్ రావు, సతీష్ , జానీ, సత్యనారాయణ రావు, బల్మూరి వెంకటరమణారావు, గ్రామస్తులు తదితరులున్నారు.

# ఉద్యమకారుల ఆశయ సాధనకు కృషి

**కొత్తగూడెం అర్బన్,:** మారోజు వీరన్న, ఠానూనాయక్‌ల ఆశయాలు, లక్ష్యాల సాధన కోసం పని చేస్తామని లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు గుగు రాజేష్ నాయక్ స్పష్టం చేశారు. ఎల్‌హెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కొత్తగూడెం పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత జెండాను ఆవిష్కరించి రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్‌నాయక్ మాట్లాడారు. కొండల్లో, కోనల్లో, అడవుల్లో కొట్టుమిట్టాడుతున్న లంబాడీ జాతిని రాజ్యాధికారం వైపు నడిపించడానికి 1997లో ఎల్‌హెచ్‌పీఎస్ ఆవిర్భవించిందని, ఆనాటి నుండి నేటి వరకు లంబాడీ హక్కుల కోసం అలుపెరుగకుండా పోరాటాలు, ఉద్యమాలు చేస్తూనే ఉన్నట్లు తెలిపారు. మా తండాలో మా రాజ్యం నినాదంతో మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం తండాలను పంచాయతీలుగా గుర్తించారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేసి జాతిని జాగృతం చేస్తామని



ప్రకటించారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో లంబాడా జనాభాను బహిర్గతం చేయాలని, గిరిజనులు సాగు చేసుకుంటున్న అన్నీ రకాల భూములకు పట్టాలివ్వాలని, తెలంగాణ మంత్రి వర్గంలో లంబాడీలకు స్థానం కల్పించాలని, గోర్ బోలి భాషను అధికారికంగా గుర్తించి, కేంద్రప్రభుత్వం 8వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంతుల్యా నాయక్, భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి కన్వీనర్ మల్లెల రామనాథం, ఆదివాసీ పొలిటికల్ జాక్ కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, ఆదివాసీ, గిరిజన, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు ఇర్పా ప్రకాశ్, రమేశ్, జుం కీలాల్, బోడాలాలు, ఉపేందర్ నాయక్, చిట్టిబా బు గోబ్రియానాయక్, నెహ్రూ నాయక్, కృష్ణ, రాము, ఎల్‌హె చ్‌పీఎస్ జిల్లా నాయ కులు లాలు నాయక్, మశల్ నాయక్, వీరన్న, నగేశ్,నీలావర్ధన్,రంగా,శ్రీను, జానకీరామ్, సాయి పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలి :

**సుల్తానాబాద్ రూరల్, జూలై 1 :** విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలో మంచరామి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మంగళవారం డీఈవో సందర్శించారు. పాఠశాల మరమ్మతు పనులను, కలర్స్ వేయడం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో మరమ్మతు పనులు చేసిన వారిని అభినందించారు.మరోవైపు పిల్లల సంఖ్య పెరగడంతో డీఈఓ ఆనందం వ్యక్తం చేశారు. ఎంఈఓ ఆరెపల్లి రాజయ్యతో కలిసి డీఈఓ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే సుల్తానాబాద్ బుక్ స్టాల్ శ్రీనివాస్



విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ , పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపం చాయతీ కార్యదర్శి రాజేష్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ గట్టయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

**హైదరాబాద్:** బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవాన్ని ఇవాళ(మంగళవారం) వైభవంగా నిర్వహించనున్నారు. అమ్మవారి కల్యాణానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పట్టువస్త్రాలు సమర్పించారు. 11:55 నిమిషాలకు ఎల్లమ్మ కల్యాణం వైభవంగా జరుగనుంది. ప్రతి ఏడాది ఆషాఢమాసంలో వచ్చే మొదటి మంగళవారం ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కల్యాణం కోసం ఆలయాన్ని నిర్వాహకులు సుందరంగా ముస్తాబు చేశారు.ఇవాళ ఉదయం 5 గంటల నుంచే భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్‌లు, వీఐపీ ఎంట్రీ కోసం క్యూ లైన్ ఏర్పాటు చేశారు. అమ్మవారి కల్యాణాన్ని చూడటానికి భక్తులు, శివసత్తులు భారీగా తరలి వచ్చారు. అమ్మవారి దర్శనానికి ఐదుగంటలకు పైగా సమయం పడుతోంది. ఈ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, పలువురు నేతలు పాల్గొన్నారు. మూడు



రోజుల పాటు కల్యాణ వేడుకలు జరుగనున్నాయి. మొదటి రోజు పెళ్లికూతురు, ఎదుర్కోళ్ల కార్యక్రమం, రెండో రోజు కల్యాణం, మూడో రోజు రథోత్సవం జరుగనుంది. అమ్మవారి కల్యాణం సందర్భంగా పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సనత్‌నగర్, ఎస్సార్‌నగర్, అమీర్‌పేట్, నాలుగు మార్గాల్లోని రోడ్లను మూసివేశారు.అమ్మవారి ఆశీస్సులు అందరి మీద ఉండాలి: ఎమ్మెల్యే దానం నాగేందర్ బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం సందర్భంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఎల్లమ్మ ఆశీస్సులు అందరి మీద ఉండాలని కోరుకున్నారు. తల్లి కల్యాణం సమయంలో అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు ప్రతి ఏడాది వస్తుంటానని తెలిపారు. గత సంవత్సరం జరిగిన తప్పిదాలు మళ్లీ పునరావృతం కాకుండా తమ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. అన్ని శాఖల సమన్వయంతో అధికారులు ఏర్పాట్లు చేశారని తెలిపారు. జీహెచ్ఎంసీ, పోలీస్, మెడికల్ ఇలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని దానం నాగేందర్ పేర్కొన్నారు.

# గుర్తించలేని స్థితిలో పాశామైలారం మృతులు.

**హైదరాబాద్ :** పాశమైలారంలోని సిగాచి ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలిన ఘటనలో మరణిoచిన వారి సంఖ్య 45కు పెరిగింది. వారిలో కొందరి మృతదేహాలు గుర్తించలేని స్థితిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. దాంతో డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతదేహాలను గుర్తించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, శిథిలాల కింద మరో 27 మంది ఉన్నట్లు అంచనా వేస్తున్నామని తెలిపారు.కాగా ప్రమాద స్థలాన్ని మంగళవారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. అక్కడ కొనసాగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భ



ంగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వివేక్, మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు కూడా సీఎం వెంట ఉన్నారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని సీఎం చెప్పారు. మృతులకు ఫార్మా కంపెనీ రూ.1 కోటి పరిహారం ఇవ్వాలని అన్నారు.

# మేడిగడ్డ బరాజ్‌కు పెరుగుతున్న వరద

## లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

**మహదేవపూర్, జూలై 1:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ (లక్ష్మీ) బరాజ్ వరద ప్రవాహం పెరుగుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా మహారాష్ట్రలోని ప్రాణహిత నది, తెలంగాణలోని గోదావరి నదుల ప్రవాహం గత వారం రోజులుగా క్రమంగా పెరుగుతూ వస్తోంది.రెండు నదుల ద్వారా సోమవారం బరాజ్ ఇన్లో 8,400 క్యూసెక్కుల వరద ప్రవాహం రాగా, మంగళవారం బరాజ్ ఇన్ ఫ్లో 10,600 క్యూసెక్కులకు పెరిగింది. దీంతో బరాజ్ లోని మొత్తం ఎనిమిది బ్లాక్ లలో ఉన్న 85 గేట్లను ఎత్తి అంతే మొత్తంలో వరద ప్రవాహాన్ని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. బరాజ్ లో ప్రస్తుత వరద ప్రవాహం సముద్ర మట్టానికి 89.40 మీటర్ల ఎత్తులో ఉన్నదని అధికారులు



వెల్లడించారు. వర్షాల కారణంగా బరాజ్ కు వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నదని అధికారులు తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.మేడిగడ్డ బరాజ్‌లో క్రమం క్రమంగా వరద తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గోదావరి పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. గోదావరి పరివాహక గ్రామాలైన అంబటిపల్లి, పెద్దంపేట, లెంకలగడ్డ తో పలు గ్రామాల ప్రజలకు అధికారులు పలు సూచనలు చేశారు. మెడిగడ్డ బరాజ్ లో గేట్లు అన్ని ఎత్తివేయడం జరిగిందని, గోదావరి లో జాలర్లు చేపలు పట్టేవారు, ఇతరులు ఎవరు నది వద్దకు వెళ్లకూడని, వరద ముంపు ప్రాంతాల వైపు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.

# రోడ్డు కబ్జాపై హెచ్ఆర్‌సీని ఆశ్రయించిన బహదూర్‌పేటవాసులు

**ఆలేరు టౌన్, జులై 01 :** ఆలేరు మండలం బహదూర్‌పేట గ్రామ వాసులు పలువురు మంగళవారం తెలంగాణ మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. బహదూర్‌పేట గ్రామం నుండి చిన్న కందుకూరుకు వెళ్లే లింక్ రోడ్డును బర్మ మల్లయ్య, బర్మ కిష్టయ్య అనే వ్యక్తులు కబ్జా చేయడంతో తమ ఇండ్లు, పొలాలకు వెళ్లే దారి లేదని, కావునా కబ్జాదారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినప్పటికీ ఆలేరు సీఐ పట్టించుకోవడం లేదని, వ్యక్తులు కబ్జా చేయడంతో తమ ఇండ్లు, ఆక్రమణదారులకే సహకరిస్తున్నట్లుగా వారు ఆరోపించారు. కబ్జా చెర నుంచి రోడ్డును విడిపించి, ఆలేరు సీఐపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాల్సిందిగా బాధితుల తరపున రాయపురం భాస్కర్ కమిషన్‌కు ఫిర్యాదు చేశాడు.రోడ్డును కబ్జా చేసిన విషయమై గ్రామానికి చెందిన ఎరుకల (ఎస్టీ )కుటుంబాలు, గ్రామ రైతులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఎదుట తమ గోడును వెల్లబోసుకున్నారు. వెళ్లే లింక్ రోడ్డునుఇండ్లు, పొలాలకు వెళ్లే దారి లేనందున తమకు ప్రభుత్వ నిధుల ద్వారా హెలికాప్టర్ కొనుగోలు చేసి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఆ అధికారుల ఫోటోలు ట్యాంక్‌బండ్‌పై ప్రదర్శించాలి: హైకోర్టు కీలక వ్యాఖ్యలు

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు తీసుకుంటున్న చర్యల పట్ల తెలంగాణ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఓ పిటిషన్ విచారణ సందర్భంగా అధికారుల నిర్లక్ష్యంపై మండిపడింది. అటువంటి అధికారుల ఫోటోలు ట్యాంక్‌బండ్‌పై ప్రదర్శించాలని కీలక వ్యాఖ్యలు చేసింది. రాజేంద్రనగర్‌లోని తమ ప్రైవేటు భూమిలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని.., ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని నగరానికి చెందిన సయ్యద్ రహీమున్నీసా సహా మరో ఏడుగురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను మంగళవారం హైకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది.విచారణలో భాగంగా పిటిషన్ వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ విజయసాయి రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోటం ఏందని అధికారులను ప్రశ్నించారు. అటువంటి అధికారుల ఫోటోలను ప్రజలందరూ చూసే విధంగా ట్యాంక్ బండ్‌పై ప్రదర్శించాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'అక్రమ నిర్మాణాలు తొలగించాలని ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశామని స్టాండింగ్ కౌన్సిల్ పేర్కొంది. జీహెచ్ఎంసీ అధికారులు మాత్రం టాస్క్ ఫోర్స్ అధికారులకు ఉత్తర్వులు పంపించామని అంటున్నారు. టాస్క్ ఫోర్స్ అధికారులేమో పోలీసుల నుండి భద్రత లేదని, తమకు సహకారం అందడం లేదని చెబుతున్నారు. ఇది



శాంతిభద్రతల సమస్య అని పోలీసులు చెబుతున్నారు. ఇలా అందరూ చేతులు దులుపుకుంటే ఎలా?' అంటూ హైకోర్టు ధర్మాసనం అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.పాశమైలారం ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఎం రేవంత్.. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారంవివిధ శాఖల మధ్య సమన్వయ లోపం, బాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టేయడం పట్ల కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వచ్చే వాయిదాలోగా పిటిషనర్ ఇచ్చిన వినతి పత్రంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ ఘటన అక్రమ నిర్మాణాల నియంత్రణలో ప్రభుత్వ యంత్రాంగం ఎదుర్కొంటున్న సవాళ్లను, అధికారుల నిర్లక్ష్యాన్ని మరోసారి స్పష్టం చేసింది. హైకోర్టు వ్యాఖ్యలు అక్రమ నిర్మాణాల విషయంలో అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంచుతాయని ప్రజలు ఆశిస్తున్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు



**మద్దూరు, (జూలై 01):** నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు కోస్గి బస్టాండ్ లో దొంగతనాలు నిర్మూలించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా మంగళవారం ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది అని కోస్గి కానిస్టేబుల్ అంబయ్య గౌడ్ తెలిపారు.కోస్గి బస్టాండ్ లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు, ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని మరియు తమ విలువైన బంగారు వస్తువులను బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని అలాగే అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# ధార్తి అబాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన క్యాంపులు

### ఐటీడీఏ పీవో బి రాహుల్



**భద్రాచలం:**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దార్తి అబాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన క్యాంపులు ఐటీడీఏ ఏజెన్సీ ఏరియా పరిధిలో 01 మండలంలో గ్రామాలలో క్యాంపులు నిర్వహించి సంబంధిత అధికారుల ద్వారా గ్రామసభలలో గిరిజనులు వివిధ పథకాలకు నమోదు సంబంధించిన కార్డుల రిపోర్టు అధికారుల ద్వారా తెప్పించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఏజెన్సీ ఏరియా పరిధిలోని గుండాల మండలం లోనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ సదస్సు నిర్వహించడం జరిగిందని, ఈ సదస్సుకు 270 మంది గిరిజనులు పీఎం కిషన్, ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, జన్ధన్, కులం సర్టిఫికెట్లు, ఎన్ఆర్ఈజీఎస్ కార్డుల కోసం 347 దరఖాస్తులు నమోదు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల మండలం ఎంపీడీవో ఎంపీవో, తాసిల్దారు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, పంచాయతీ సెక్రటరీలు మీసేవ సెంటర్ ప్రతినిధుల ద్వారా రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేయించడం జరిగిందని ఆయన అన్నారు.

# తలకొండ పల్లి మండలం కేంద్రం లో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందిన పాడి ఆవు



**జులై 1 తలకొండ పల్లి :**రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండల కేంద్రం నుండి వెల్ జాల్ వెళ్లే రోడ్డు లో ఉన్న రెండో కల్వర్టు సమీపంలో ఉన్న ఆవుల షెడ్ దగ్గర రోడ్డు పక్కన కట్టేసిన ఆవు మంగళవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో రోడ్డుపైకి రావడంతో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆవు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది సుమారు ఆవు విలువ ?1,20,000 ఉంటుంది. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితులు ఉన్న రైతులకు ఇలాంటి ఘటన చోటు చేసుకోవడంతో వాళ్ళ ఆర్థిక స్తోమత మరింత దిగజారుతుందని ఆవును చూసిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనకు సంబంధించిన వ్యక్తిపై అధికారులు తగిన చర్యలు తీసుకుని. రైతుకు తగిన న్యాయం చేయాలని రైతు కోరారు

# చల్లని వాతావరణంలో శరీరం వేడిగా ఉండాలంటే ఈ ఆహారాలను తినండి..!

చలికాలంలోనే కాదు వర్షాకాలంలో కూడా వాతావరణం చల్లగా ఉంటుంది. మేఘావృతమై ఉన్నా లేదా వర్షాలు పడుతున్నా కూడా వాతావరణం చల్లగా ఉండి మనస్సుకు ఆహ్లాదం కలుగుతుంది. అయితే ఎక్కువ సేపు వాతావరణం చల్లగా ఉంటే మనం తట్టుకోలేము. పైగా చల్లని వాతావరణం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. అందువల్ల ఈ సీజన్‌లో మనం తినే ఆహారం మన శరీర వేడిని పెంచేది అయి ఉండాలి. అలాగే రోగ నిరోధక శక్తిని సైతం పెంచేదిగా ఉండాలి. అలాంటి ఆహారాలు మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చల్లని వాతావరణంలో శరీరాన్ని వెచ్చగా ఉంచుకునేందుకు మనం కొన్ని రకాల ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. వీటిని తీసుకుంటే పలు ఇతర ప్రయోజనాలను కూడా పొందవచ్చు. శరీరానికి పోషకాలు, శక్తి లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇక ఈ సీజన్‌లో తీసుకోవాల్సిన ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.మిల్లెట్స్..వర్షాకాలంలో మిల్లెట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి శరీరంలో వెచ్చదనాన్ని పెంచుతాయి. రాగులు, జొన్నలు, సజ్జలు, అరికెలు, సామలు, కొర్రలు, ఊదలు తదితర చిరు ధాన్యాలను ఏదో ఒక విధంగా తింటే శరీరంలో వేడి పెరుగుతుంది. పైగా ఈ ధాన్యాలను తినడం వల్ల ఫైబర్, మెగ్నిషియం, ఐరన్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవన్నీ మనకు ఎంతగానో మేలు చేస్తాయి. ఈ చిరు ధాన్యాలను మనం రోటీ, కిచిడీ, సూప్‌ల రూపంలో తీసుకోవచ్చు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగంగా వేడి వేడి ఓట్ మీల్‌ను తింటే ఎంతగానో ప్రయోజనం లభిస్తుంది. ఇది ఫైబర్, జింక్ వంటి పోషకాలను సైతం అందించి ఇమ్యూనిటీ పెరిగేలా చేస్తుంది. బ్రౌన్ రైస్‌ను కూడా తినవచ్చు. ఇందులో ఉండే సంక్లిష్టమైన పిండి పదార్థాలు, ఫైబర్ శరీరానికి వెచ్చదనం అందిస్తాయి. కినోవా, బార్లీ, బక్‌వీట్ వంటి తృణ ధాన్యాలను కూడా ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది.గింజలు, విత్తనాలు..చిలగడదుంపలు, ఆలుగడ్డలు, క్యారెట్లు, ముల్లంగి, బీట్‌రూట్ వంటి కూరగాయలను తింటున్నా కూడా ఫలితం ఉంటుంది. వీటిల్లో సంక్లిష్టమైన పిండి పదార్థాలు, ఫైబర్, బీటా కెరోటిన్ ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఎ కూడా లభిస్తాయి. దీంతో పోషకాహార లోపం పోతుంది. శరీరానికి శక్తి లభిస్తుంది. శరీరం వెచ్చగా కూడా ఉంటుంది. అలాగే ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. నెయ్యి ఈ జాబితాకు చెందుతుంది. శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. రోజూ ఆహారంలో ఒక టీస్పూన్ నెయ్యిని తింటుంటే ఫలితం ఉంటుంది. అలాగే బాదంపప్పు, వాల్ నట్స్, జీడిపప్పు, పిస్తా, నువ్వులు, పల్లీలు, పొద్దు తిరుగుడు విత్తనాలను తింటుండాలి. ఇవన్నీ ఎన్నో పోషకాలను అందించడంతోపాటు శరీరాన్ని వెచ్చగా ఉంచేందుకు సహాయం చేస్తాయి.ప్రోటీన్లు..ప్రోటీన్లు అధికగా ఉండే ఆహారాలను తింటుండాలి. కోడిగుడ్లు, చేపలు, చికెన్, మటన్, పప్పు దినుసులు, చీజ్ వంటి ఆహారాలను తింటే పోషకాలు లభిస్తాయి. ప్రోటీన్లు లభించి శరీరానికి శక్తి అందుతుంది. శరీరం వెచ్చగా ఉంటుంది. అయితే ఈ ఆహారాలను స్వల్ప మోతాదులో తినాలి. లేదంటే వేడి చేసే ప్రమాదం ఉంటుంది. ఇవే కాకుండా భోజనం చేసే ముందు అల్లం రసం సేవిస్తుండాలి. దాల్చిన చెక్క కూడా మేలు చేస్తుంది. పసుపు, మిరియాలు, లవంగాలు, యాలకులు, కారం, వెల్లుల్లి, మెంతులు, జీలకర్ర, వాము వంటి ఆహారాలను ఈ సీజన్‌లో తింటుండాలి. ఇవన్నీ మన శరీర రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. పైగా శరీరం వెచ్చగా కూడా ఉంటుంది. ఇవన్నీ మనకు రోగాలు రాకుండా రక్షిస్తాయి.

# మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి

### సమస్యలను పరిష్కరించాలి ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె

**మణుగూరు:**మణుగూరు: మున్సిపాలిటీ పరిధిలో సైడ్ డ్రైనేజ్ కబ్జా,ప్రహరీ గోడల నిర్మాణాలతో సమస్యలు ఏర్పడుతున్నాయని, మరోవైపు వర్షాకాలంతో ముంపు సమస్యలు పొంచి ఉన్నాయని తక్షణమే అధికారుల చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలంటూ సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాలజీ నగర్ లో తక్కువ స్థలంలో ఆకాశాన్నంటే రీతిలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని, తద్వారా ట్రాఫిక్, తాగునీటి, డ్రైనేజీ సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు.వెంటనే సదరు నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలంటూ కోరారు. కాలనీలో కొందరు ఇంటి యజమానులు సైడ్ డ్రైనేజ్ పై అక్రమంగా ప్రహరీ గోడలు నిర్మించడం డ్రైనేజీలో నీరు పోక కాలనీలో ముంపు సమస్యలు ఏర్పడుతున్నాయని, పేర్కొన్నారు. గతంలో 2022 వరదల సమయంలో డ్రైనేజీ కబ్జాల వల్ల మా ఇళ్లు మునిగిపోవడాన్ని గుర్తించిన అప్పటి ఎమ్మెల్యే గారు సైడ్ వాల్ కూల్చివేయించారని,2024 ఆగస్టు 31న వర్షం కురిసినప్పుడు 256 ఇళ్లు మళ్ళీ మునిగిపోయాయన్నారు. ప్రభుత్వం ప్రతి కుటుంబానికి రూ.16,500 నష్టపరిహారం అందించిందన్నారు. మళ్ళీ కొంతమంది కొత్త ఇంటి యజమానులు డ్రైనేజ్ పై భాగాన్ని కబ్జా చేసి ప్రహరీ గోడలు నిర్మిస్తున్నారని, ఫలితంగా డ్రైనేజీ లో చెత్త తొలగించడానికి మార్గం లేకుండా పోయిందన్నారు. అలాగే, వీరిలో చాలామంది ఇంట్లో వాడిన మురికి నీళ్లను రోడ్డుపైకి వదులుతున్నారని,దీని వల్ల రోడ్లు బురదగా మారి పాదచారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందన్నారు.ఈ సమస్యపై గతంలో తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ గా ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాలను, అడ్డుకోవాలని, ప్రజలను ముంపు నుండి



కాపాడాలని ఆయన అన్నారు

# వెంకటాపురం మండల కేంద్రంగా అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేయాలని డిమాండ్: జాడి ఈశ్వర్ నేతకాని

### వెంకటాపురం మండలాన్ని రంగాలలో అభివృద్ధి చేయాలి

**వెంకటాపురం:**త్వరలో ఏర్పాటు చేయబోయే నూతన అసెంబ్లీ నియోజకవర్గాల ఏర్పాటులో భాగంగా నూగూరు వెంకటాపురం మండల కేంద్రం ను అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం గా ఏర్పాటు చేయాలని తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇట్టి నియోజకవర్గ ఏర్పాటు కొరకు వెంకటాపురం లో ఉన్న ప్రధాన అధికార, ప్రతిపక్ష పార్టీలు తీర్మానం చేసి, నూగూరు వెంకటాపురం మండల కేంద్రంగా అసెంబ్లీ నియోజక వర్గం ఏర్పాటు చేయాలని ఏక ముక్తా కంఠంతో రాష్ట్ర, కేంద్ర



ప్రభుత్వాలకు తమ గళం వినిపించాలని ఈ సందర్భంగా ఆయా పార్టీలను కోరారు. వెంకటాపురం మండలం ఇటు భద్రాచలం, అటు ములుగు నియోజక వర్గాలకు మధ్యలో ఉండి, అభివృద్ధికి నోచుకోవడం లేదని, అరకొర నిధులతో వెంకటాపురం మండలం అభివృద్ధికి అందని దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాపురం మండల కేంద్రం లో సెంట్రల్ లైట్ రోడ్ ఏర్పాటు చేయాలని, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని, అంబేద్కర్, కొమరం భీమ్ కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని, దళిత గిరిజన యువత ఉపాధి కొరకు ఏదైనా భారీ పరిశ్రమ ఏర్పాటు చేయాలని, గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, వెంకటాపురం మండలంలోని ప్రతి గ్రామంలో పూర్తి స్థాయి సీసీ రోడ్లు వేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్సరే, స్కానింగ్, పూర్తి స్థాయి బ్లడ్ టెస్ట్ లు చేసేలా ఏర్పాటు చేయాలని, వెంకటాపురం మండలం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు.

# నారాయణపేట జిల్లా సమగ్ర అభివృద్ధికై పోరు

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సంతోష్. సిపిఐ మద్దూరు మండల కార్యదర్శిగా వెంకటయ్య ఎన్నిక.

**మద్దూరు, (జూలై 01) :** కొత్తగా ఏర్పడిన నారాయణపేట జిల్లా సమగ్ర అభివృద్ధికై పోరుకు సిద్ధమవు తామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.సంతోష్ అన్నారు. మద్దూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో జరుగుతున్న భారత కమ్యూనిష్టు పార్టీ సిపిఐ మద్దూరు మండల ఆరో మహాసభలు పలు రకాల తీర్మానాలతో ముగిసాయి.ముగింపు సభలో యస్.సంతోష్ మాట్లాడుతూబీ-నారాయణపేట జిల్లా రాష్ట్రానికి చివరి బార్డర్ లో అభివృద్ధికి నోచుకోకుండా విద్యా వైద్యం ఉపాధి రంగాలలో వెనుక పడటమే కాకుండా సాంఘిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రంగాల్లో కూడా తీవ్రమైన నిర్లక్ష్యం జరిగిందని అన్నారు. జిల్లా పరిధిలో పుష్కలమైన సహజ వనరులు సారవంతమైన భూములు ఉన్న గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఫలాలు అందని ద్రాక్షల మారాయని అన్నారు. జయమ్మ చెరువు ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని, పారిశ్రామిక కారిడారిగా ప్రకటించి యువతకు ఉపాధి కల్పించాలని, గ్రామాలకు రోడ్డు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు.

సిపిఐ మద్దూరు మండల మహాసభలో సిపిఐ ఉమ్మడి జిల్లా నేత పి సురేష్ సమక్షంలో సిపిఐ మద్దూరు మండల నూతన కార్యదర్శిగా వెంకటేష్(నంధిపాడు), సహాయ కార్యదర్శులుగా హాన్మంతు (అప్పిరెడ్డి పల్లి),వెంకటయ్య(లక్కయ పల్లి) సమితి సభ్యులుగా అంజలప్ప, గణేష్, నర్సింలు, ఆశప్ప, శ్రీశైలం,




కాశప్ప, చెన్నయ్య, అమృతమ్మ లతో పాటు మరో ఇద్దరిని కో ఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పట్టు బడ్డ రెవెన్యూ తిమింగలం

### తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

**జూలై 1 , తలకొండ పల్లి :** తలకొండ పల్లి మండల కేంద్రంలో లోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏసీబీ దాడులు జరిగాయి. ఈ దాడుల్లో తహసిల్దార్ నాగార్జున పదివేల లంచం తీసుకుంటూ ఏసీబికి పట్టుబడ్డాడు. ఏసీబీ రంగారెడ్డి జిల్లా రేంజ్ ఆనంద్ కుమార్ వివరాల ప్రకారం తలకొండ పల్లి మండలం అంతారం గ్రామానికి చెందిన ఇనుముల సాయమ్మ అనే మహిళ రైతు తనకున్న 22 గంటల భూమిని తన కుమారులకు రిజిస్ట్రేషన్ చేసేందుకు జూన్ నెల 9న ఫ్లాట్ బుక్ చేసుకుంది. అనంతరం జూన్ 10 న తలకొండ పల్లి తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసిల్దార్ నాగార్జునను కలిసి



కుమారులకు డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చేయమని కోరినట్లు తెలిపారు. గత వారం రోజులుగా ప్రతిరోజు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ దగ్గర పని చేస్తున్న వీఆర్ఏ యాదగిరిని కలువగా ఒక్కొక్క డాక్యుమెంట్ కు రూ.2000 చొప్పున రూ.12000 రూపాయలు డిమాండ్ చేసినట్లు తెలిపారు. దీంతో అన్ని డబ్బులు ఇచ్చుకోమని ఏసిపి అధికారులను సంప్రదించగా. దీంతో జులై 1న డాక్యుమెంటరీ రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన మహిళా రైతు కుమారుడి నుంచి పదివేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు . ఈ సందర్భంగా ఎసిపి డిఎస్పి ఆనంద్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ రైతుల నుంచి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం పదివేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుబడినట్లు ఆయన తెలిపారు. తాసిల్దార్ నాగార్జున కు చెందిన సొంత ఇల్లు తదితర స్థలాలపై ఏసీబీ ఆధ్వర్యంలో విచారణ జరుగుతుందని ఆయన తెలిపారు.

# క్యాప్సికంను అంత తేలిగ్గా తీసుకోకండి.. ఇవి అందించే లాభాలు అన్నీ ఇన్నీ కావు..!

క్యాప్సికం.. చాలా మంది దీన్ని మసాలా వంటల తయారీలో ఉపయోగిస్తారు. బిర్యానీ వంటివి వండినా కూడా క్యాప్సికం వేస్తారు. పేరుకు మిర్చి జాతికి చెందినదే అయినప్పటికీ క్యాప్సికం కారంగా ఉండదు. అందువల్ల దీన్ని కూరల్లో వేస్తే చాలా మంది ఇష్టంగా తింటుంటారు. ఇక క్యాప్సికంతో చాలా మంది అనేక రకాల వంటలను చేస్తుంటారు. ఇది ఎంతో రుచిగా ఉండడమే కాదు, పోషకాలను కూడా అందిస్తుంది. క్యాప్సికమ్‌లో అనేక రకాలు ఉన్నాయి. ఎరుపు, పసుపు, ఆకుపచ్చ రంగు రకానికి చెందిన క్యాప్సికం మనకు ఎక్కువగా లభిస్తుంది. అయితే ఎరుపు, పసుపు రంగు రకాలకు చెందిన క్యాప్సికం ధర చాలా ఎక్కువగా ఉంటుంది. కనుక చాలా మంది ఆకుపచ్చ రంగు క్యాప్సికంనే వంటల్లో ఉపయోగిస్తారు. దీన్ని నేరుగా తినవచ్చు. లేదా వంటల్లో వేసి కూడా తినవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి.రోగ నిరోధక శక్తికి..క్యాప్సికంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. విటమిన్ సి వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. దీంతో దగ్గు, జలుబు, ఫ్లూ వంటి సీజనల్ వ్యాధులు తగ్గిపోతాయి. కొల్లాజెన్ ఉత్పత్తికి కూడా విటమిన్ సి సహాయం చేస్తుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. సాగే గుణాన్ని పొందుతుంది. కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. అలాగే శిరోజాలు సైతం ఆరోగ్యంగా ఉంటాయి. గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి. క్యాప్సికంలో ఉండే విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్లు, కెరోటినాయిడ్స్ శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, అంతర్గత వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల గుండె జబ్బులు, పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. రోగాలు రాకుండా సురక్షితంగా ఉంటారు.కంటి ఆరోగ్యానికి..ఆకుపచ్చ రంగు క్యాప్సికంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగుల్లో మలం కదలికలను సరిచేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గిపోతుంది. జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఆకుపచ్చ క్యాప్సికంలో కెరోటినాయిడ్స్, లుటీన్, జియాజాంతిన్ అనే సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఆక్సీకరణ ఒత్తిడికి గురికాకుండా కంటి రెటీనాను రక్షిస్తాయి. దీంతో కంటి చూపు మెరుగు పడుతుంది. లైట్ల నుంచి వచ్చే నీలి రంగు కిరణాల బారి నుంచి కళ్లకు రక్షణ లభిస్తుంది. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.
అధికంగా బరువు ఉంటే..క్యాప్సికంలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కొవ్వు ఉండదు. నీరు, ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక క్యాప్సికంను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు రోజువారి ఆహారంలో



క్యాప్సికంను తింటుంటే ఫలితం ఉంటుంది. ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు సైతం ఉంటాయి. అలాగే ఫైటో కెమికల్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఈ క్యాప్సికంను తింటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. వాపులు, నొప్పుల నుంచి బయట పడవచ్చు. ఇలా క్యాప్సికంను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. దీన్ని ఉడకబెట్టి లేదా నేరుగా సలాడ్ రూపంలోనూ తినవచ్చు.

## మైనార్టీ సోదరుల కోసం నిర్మించ తలపెట్టిన సాధికాన పనులను పరిశీలించిన మంత్రి బి సి జనార్దన్ రెడ్డి



**బనగానపల్లె :** బనగానపల్లె పట్టణంలోని ముస్లిం మైనార్టీ సోదరుల కోసం నిర్మించతలపెట్టిన షాదీఖానా భవన నిర్మాణ పనులను పరిశీలించాను. సాధ్యమైనంత త్వరగా షాదీఖానా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను సూచించాను. అనంతరం జుర్రేరు వాగు సుందరీకరణ పనులను పరిశీలించాను. బనగానపల్లె పట్టణంలోని డ్రైనేజీ వాటర్ జుర్రేరు వాగులో కలవకుండా తగిన ప్రణాళికలు రచించాలని అధికారులకు పలు సూచనలు, సలహాలు చేయడం జరిగింది

## ప్రతి కార్డుదారునికి నిత్యవసర సరుకులు అందాలి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



**ఉరవకొండ ప్రతినిధి: 01:** వెలిగొండ లో మంగళవారం రోజున ఎఫ్ పి షాప్ నందు అనంతపూర్ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఎఫఎస్ ఎఫ్ బి షాప్ దగ్గరికి రావడం జరిగిందిరైస్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వెలుగొండ డీలర్ వై.చెన్నకేశవ మాజీ మార్కెట్ యార్డ్ డి పురుషోత్తం మాజీ సర్పంచ్ మేకల తిప్పన్న మేకల సిద్ధప్ప వై. కుమార్ స్వామి అడ్వకేట్వై వై.చిన్న రాయుడు వై.భార్గవ్ రాముడు వై.ధనుంజయ జి.లాల్ స్వామి జి.పవన్ వెలిగొండ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి





**అడ్డతీగల 02:** అల్లూరి సీతారామరాజు జిల్లా లో అడ్డతీగల మండలం కోన లావా గ్రామంలో. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేర కుఉదయం.06:00. గంటలకు స్వయంగా ఇంటింటి కెళ్ళి ఎన్నికలవేళ. గౌరవ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల ప్రకారం పెన్షన్ లబ్ధిదారులకు అందించిన. ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న. గ్రామ సచివాలయం స్టాఫ్. మహిళా పోలీస్.ప్రసన్న. డిజిటల్ అసిస్టెంట్. నర్స్ భావాని. వెటర్నరీ డాక్టర్. భవాని. పంచాయతీ సెక్రెటరీ. సతీష్. టిడిపి నాయకులు బూర్ల హరిబాబు. గ్రామ సర్పంచ్. భూముల అర్జమ్మ. పిచా చట్టం చైర్మన్. ఒడుగుల వీరబాబు. తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## బతికున్నట్లే పెన్షన్ లబ్ధిదారిని చంపేసిన సచివాలయ సిబ్బంది

**అధికారుల నిర్లక్ష్యమా వితంతువుల పాపమా**



**కుందుర్పి జూలై 1 :** మండల కేంద్రమైన కుందుర్పి కి చెందిన కే సరోజమ్మ చాలా సంవత్సరాలుగా వృద్ధాప్య పింఛన్(పెన్షన్ ఐడి నెంబర్ 11200085293) తీసుకుంటుంది.జూన్ నెల ఒకటో తేదీన ఆమె అనంతపురం హాస్పిటల్ కి వెళ్లడంతో పెన్షన్ అందించాల్సిన సచివాలయ ఉద్యోగులు ఆమెను చనిపోయినట్టుగా డెత్ డిక్లర్ చేశారు. జూలై నెల పెన్షన్ కోసం ఎదురుచూసిన సరోజమ్మ తనకు పింఛన్ ఇవ్వాలని ఆధార్ కార్డు తీసుకుని వెళ్ళగా గత నెలలో నీవు చనిపోయినట్లు అధికారులు డిసైడ్ చేశారని మీకు పెన్షన్ రాదని సంబంధిత అధికారులు తెలియచెప్పారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక నెల పెన్షనతీసుకోకపోయినా రెండు మూడు నెలలు ఒకేసారి పెన్షన్ తీసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిచినపటికి సచివాలయ ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగా బతికున్న వ్యక్తిని రికార్డు లో చంపేసి పెన్షన్ రాకుండా చేశారు.మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసిన సరోజమ్మ తనకు డెత్ సర్టిఫికెట్ అయినా ఇవ్వాలని లేదా జూన్ జూలై పెన్షన్ ఇస్తూ ఆగస్టు నుండి తన పెన్షన్ కంటిన్యూ చేయాలని ఆవేదన వ్యక్తం చేశారులబ్ధిదారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సచివాలయ సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకొని బతికున్న పింఛన్ దారులను చంపి వేయకుండా చూడాలని అనేకమంది ప్రజలు కోరుతున్నారు.

## రామాలయం నిర్మాణానికి విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి





**అడ్డతీగల ప్రతినిధి :02:** అల్లూరు జిల్లా. అడ్డతీగల మండలంలో గుండోలు గ్రామపంచాయతీలో గల సరంపేట గ్రామంలో రామాలయం నిర్మాణానికి రోడ్డుపై సందలు వసూలు చేస్తుంటే ఇంతలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం వెళ్లి వస్తుంటే రోడ్డుపై రామాలయ నిర్మాణానికి చందాలు అడిగే మార్గంలో ఆమె చూసి రామాలయ నిర్మాణానికి. 5.000/ రూపాయలు సారంపేట రామాలయం నిర్మాణం కొరకు విరాళంగా ఇచ్చారు. ఆ గ్రామ ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.

## మధ్యాహ్నం భోజనా కార్యక్రమాన్ని పరిశీలించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**నంద్యాల :** బనగానపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించాను. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారుచేసే కిచెన్ రూమ్, బియ్యం నిల్వ ఉన్న గదిని పరిశీలించి, భోజనం నాణ్యతా ప్రమాణాలు, ఆహార పదార్థాల రుచిని ప్రత్యక్షంగా పరిశీలించాను. ప్రతి రోజూ విద్యార్థులకు మెనూ ప్రకారం తప్పనిసరిగా నాణ్యమైన భోజనం పెట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది.అలాగే ఈ నెల 5 వ తేదీన బనగానపల్లెలో పెద్ద ఎత్తున చేపట్టబోయే మొక్కలు నాటే కార్యక్రమం (ప్లాంటేషన్)ను దిగ్విజయం చేస్తూ స్కూల్ ఆవరణలో కూడా



మొక్కలు నాటి,వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని విద్యార్థులు, ఉపాధ్యాయులకు సూచించాను. ఈ సందర్భంగా స్కూల్ లో పిల్లల టాయిలెట్ల సమస్యలను ఉపాధ్యాయులు నాదృష్టికి తీసుకువచ్చారు.కొత్తగా టాయ్‌లెట్ల నిర్మాణం కోసం రూ.20 లక్షల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చాను. అదే విధంగా పాఠశాల ఆవరణలో మద్యం తాగి ఆకతాయిలు చేస్తున్న ఆగడాలను ఉపేక్షించకుండా,కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశాను.రాష్ట్రంలో నిరుపేద బాల, బాలికలకు నాణ్యమైన విద్యాబోధన, మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది

## యోగాంధ్ర పోటీలలో విజేతలైన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**కర్నూలు :** జిల్లాస్థాయి యోగాంధ్ర పోటీలలో విజేతలైన 19 విద్యార్థులను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మంగళవారం కర్నూలులోని తన క్యాంప్ కార్యాలయంలో ఘనం గా సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు దైనందిన జీవితంలో యోగా సాధన అంతర్భాగం చేసుకోవాలని సూచించారు.ప్రతిరోజు విద్యార్థులు యోగ సాధన చేయడం కోసం ప్రత్యేకంగా సెంటర్ ను ఏర్పాటు చేస్తానని అన్నారు.ఆ దిశగా సంబంధిత అధికారులకు సైతం ఆదేశాలు ఇచ్చారు నెల రోజుల పాటు జరిగిన యోగాంధ్ర కార్యక్రమాలలో చిన్నారులు ఇచ్చిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయని అన్నారు.జిల్లా స్థాయిలో వివిధ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ఎంపికై విజయవాడలో జరిగిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.కర్నూలు నగరానికి చెందిన జాతీయ స్థాయి యోగా భూషణ్ అవార్డు గ్రహీతలైన యోగా గురువులు అవినాష్ శెట్టి,డాక్టర్ ఎస్ ముంతాజ్ బేగంలను జిల్లా కలెక్టర్ సెట్కూర్ సీఈఓ డాక్టర్. వేణుగోపాల్ ,జెడ్పి సీఈవో నాసర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్ర మంలో యోగ సంఘం రాష్ట్ర కార్యదర్శి అవినాష్ శెట్టి,డాక్టర్ ప్రసాద్,



మునిస్వామి,జిల్లా యోగసంఘం సభ్యులు గణేష్,లు పాల్గొన్నారు

## సుపరి పాలనలో తొలి ఏడాది కరపత్రాలు విడుదల చేసిన ఎమ్మెల్యే అమిలినేని

**అనంతపురం 01:**గ్రామాల్లో ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ప్రతి గ్రామంలో పర్యటించి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అబి . వృద్ధిని ప్రజలకు వివరించాలని అందుకోసం జులై 2 నుంచి పల్లె బాట కార్యక్రమం నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, టీడీపీ సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ కన్వీనర్లు క్లస్టర్ యూనిట్ ఇంచార్జ్‌లతో కలిసి ప్రజావేదికలో విడుదల చేశారు. నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామ కమిటీ సభ్యులు సాధికార మిత్రలు యూనిట్



క్లస్టర్ ఇంచార్జ్ లు సమన్వయం చేసుకుని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను తెలియజే



యాలని అలాగే గ్రామ స్థాయిలో నెలకొన్న సమస్యలను కూడా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం పనిచేయాలని సూచించారు

## గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా గమనించండి 200 ఉన్న పింఛన్ ని 4వేల వరకు చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబే

**అనంతపురం 01:**పింఛన్ దారుని ఇంట్లో టీ చేసి అందరికీ అందించిన ఎమ్మెల్యే సునీత ప్రతి ఇంటికి వెళ్లి మనం చేసిన అభివృద్ధిని వివరించాలని పార్టీ శ్రేణులకు సూచనగత ప్రభుత్వానికి.ఈ ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన తేడాను ప్రజలు గమనించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు.రాప్తాడు మండలం బుక్కచర్ల గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేస్తూ. ప్రతి నెల సచివాలయ సిబ్బంది ఇంటికి వస్తున్నారా లేదా అని ఆరా తీశారు.15వేల పింఛన్ అందుకున్న నల్లప్ప ఇంటికి వెళ్లి ఆయన్న పరామర్శించి.పింఛన్ అందజేశారు. ఆ తర్వాత అతని ఇంట్లోనే ఎమ్మెల్యే సునీత స్వయంగా టీ చేసి.అందరికీ అందజేశారు. అనంతరం స్థానిక పాఠశాలలో విద్యార్థులకు రాధాకృష్ణ పాఠశాల కిట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు కొన్ని సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.చెరువులో విద్యుత్ లైన్ ఉందని చెప్పగా.అది మార్చడానికి అనుమతులు,అంచనాలు సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు.నెల రోజు ల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రెండు వందలు ఉన్న పింఛన్ ను నాలుగు వేలు చేసిన ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు గతంలో పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి 5వేలు మాత్రమే ఇచ్చే వారని.దానిని 15వేలు చేశారన్నారు.ఒక్క రాప్తాడు నియోజక వర్గంలోనే 46వేల 628మందికి ప్రతి నెల 21కోట్ల రూపాయలు పింఛన్లు అందిస్తున్నట్టు చెప్పారు.అలాగే తల్లికి వందనం కింద 40కోట్ల రూపాయలు విద్యార్థుల తల్లుల అకౌంట్లలో జమ చేశారన్నారు. పిల్లలకు 5కోట్లరూపాయల విలువ చేసే విద్యా కానుక కిట్లు అందజేశామన్నారు.ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న ఈ ప్రభుత్వానికి,గతప్రభుత్వానికి తేడా గమనించాల న్నారు.ఈనెలలో అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తారని వచ్చే నెలలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కూడా అమలవుతుందన్నారు. మనం చేస్తున్న ఈ మంచి ప్రతి కార్యకర్త, బూత్ ఇన్ ఛార్జి ఇంటింటికీ వెళ్లి వివరించాల న్నారు. సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో మనం ఏం చేశాం.రానున్న రోజుల్లో ఏం చేయబోతున్నాము,ఇంకా ఎవరికైనా పథకాలు అందలేదా వంటి అన్ని అంశాలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. మరోవైపు టీడీపీ హయాంలో వచ్చిన జాకీ పరిశ్రమను తోపు సోదరులు కమీషన్ల కోసం బెదిరించి వెళ్లగొట్టారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు జాకీ స్థానంలో రేమండ్ ను తీసుకొచ్చామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.







## పి డి ఎస్ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కనేకల్ లో విద్యారంగ సమస్యల పై ఎమ్మార్వో ఆఫీస్ నందు ధర్నా, ఎమ్మార్వో బ్రహ్మయ్య కి వినతి పత్రం

**అనంతపురం 01:**కణేకల్ మండలంలో డిగ్రీ కళాశాలను ఎస్సీ,హాస్టల్ ను ఏర్పాటు చేయాలి జిల్లా ప్రధాన కార్యదర్శి G.వీరేంద్ర ప్రసాద్ ఎమ్మార్వో ఆఫీస్ నందు పిడిఎస్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్, పిడిఎస్యు ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా కనేకల్ నందు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పి డి ఎస్ యు విద్యార్థి సంఘం పోరాటాలు చేస్తా ఉంది ప్రభుత్వాలు మారినా డిగ్రీ కళాశాల మాత్రం ఏర్పాటు చేయకపోవడం విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అర్థం చేసుకోవాలి కనేకల్లు మండల వ్యాప్తంగా 1000 కి మందికి పైగా విద్యార్థులు ప్రతి సంవత్సరం డిగ్రీ చదవాలంటే 30 కిలోమీటర్ల అవతలికి వెళ్లాల్సిన పరిస్థితి అనేకమంది విద్యార్థిని విద్యార్థులు పై చదువులు చదవలేక అర్ధాంతరంగా మానేసి పనులకు వెళ్తున్నారు, దీనిపై గతంలో ఎమ్మెల్యేలకి వినతి పత్రాలు ఇచ్చిన లాభం లేకుండా పోయింది వేలాది మంది విద్యార్థులు చదువుకు దూర







మైనారు ఈ దుస్థితిని అర్థం చేసుకొని కనేకల్లు మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పిడిఎస్ డిమాండ్ చేస్తా ఉంది అలాగే కనేకల్లు మండల హెడ్ గా ఉండడం వల్ల దూర ప్రాంతం నుంచి ఎస్సీ విద్యార్థులు విద్యాసంస్థలలో చేరిన ఉండడానికి హాస్టల్ సదుపాయం లేక మధ్యలో చదువును మానేస్తున్నారు ఈ పరిస్థితిపై కూడా ఆరా తీసి ఎస్సీ హాస్టల్ ని వెంటనే ప్రారంభించాలి అలాగే కనేకల్ జూనియర్ కళాశాలలో కాంపౌండ్ వాల్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడతా ఉన్నారు దీనిపై ఆరా తీసి వెంటనే జూనియర్ కళాశాల కాంపౌండ్ వాల్ నిర్మించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకపోతే కనేకల్లు ప్రాంతంలో విద్యార్థుల్ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బండారు శంకర్ కనేకల్ మండల అధ్యక్షుడు మహేంద్ర జిల్లా నాయకులు తేజ మరియు కనేకల్ కమిటీ సభ్యులు అధ్యక్షులు బాబా పకృద్దీన్ కార్యదర్శి మహీంద్రా శర్మస్ వన్నూరు స్వామి ఏకాంత్ సురేష్ వినయ్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్ ఆదేశాలతో గూగూడులో డ్రోన్లతో నిఘా. ఎలాంటి ఘటనలకు తావు లేకుండా చర్యలు



**అనంతపురం ప్రతినిధి: 01:**

నార్పల మండలం గూగూడులో భక్తులకు అసౌకర్యం మరియు ఇబ్బందులు కల్గకుండా ఉండేలా జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు డ్రోన్లు ఎగురవేసి కుళ్లాయిస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాల పరిసరాలలో భక్తుల తాకిడిని పర్యవేక్షించారుట్రాఫిక్ మేనేజ్మెంట్, నేరాల నియంత్రణల కోసం డ్రోన్ ల ద్వారా ప్రత్యేక నిఘా వేశారు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాన్వి దేవేంద్రప్ప



**ఆదోని :** పెద్దహరివాణం గ్రామం నందు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ఉదయం 06:00 గం"లకు స్వయంగా ఇంటింటికీ వెళ్లి ఎన్నికల వేళ గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ లబ్ధిదారులకు అందించిన రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మాన్వి దేవేంద్రప్ప ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్కూల్ బస్సులు తనిఖీ చేపట్టిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్




**ఆదోని :** కర్నూలు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఆదోని డి.ఎస్.పి మేడం మరియు ఆదోని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దీప్తి మేడం అందరం కలిసి భాష్యం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ యొక్క బస్సులను తనిఖీ చేయడమైనది అంతట స్కూల్ బస్సులను, వాటికి సంబంధించిన రికార్డ్స్ లను తనిఖీ చేసి, బస్సు డ్రైవర్లకు మరియు స్కూలు యాజమాన్యం వాళ్లకు కొన్ని ముఖ్యమైన సూచనలు తెలియజేయడమైనది బస్సులకు సంబంధించిన రికార్డ్స్ అన్నీ కూడా అప్డేట్ లో ఉండాలని, అదేవిధంగా డ్రైవర్లు యూనిఫామ్ కలిగి ఉండి పిల్లల పట్ల మర్యాదగా ఉంటూ, డోర్ స్టెప్స్ దగ్గర పిల్లలు నిలబడకుండా మరియు కిటికీ లోంచి తలలు బయటికి పెట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడమైనది పిల్లలను పికప్, డ్రాపింగ్ అప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్కూల్ యాజమాన్యానికి,డ్రైవర్ల కి తగు సూచనలు చేయడమైనది

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**కర్నూలు జిల్లా** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో పెన్షన్ లను పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాణ్యం ఎమ్మెల్యే చరిత లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ మొత్తాన్ని అందజేసిన జిల్లా కలెక్టర్ పాణ్యం ఎమ్మెల్యే

# ప్రభుత్వాసుపత్రిలో ఏ సమస్య ఉన్నా ఈ నెంబర్లకు కాల్ చేయండి ఎమ్మెల్యే దగ్గుపాటి




**అనంతపురం ప్రతినిధి: 01** :ప్రజాసేవ సంబంధిత సమాచార బ్రోచర్ల ఆవిష్కరణలో ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ 24x7 రోగులకు ఈ నెంబర్లు అందుబాటు లో ఉంటాయన్న ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ప్రజా సేవ సంబంధిత సమాచార వైద్యాధికారి ఫోన్ నెంబర్ల బ్రోచర్ల ఆవిష్కరణఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బ్రోచర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్, సమాచార వైద్యాధికారులు వైద్య సేవ సంబంధ సమాచార అధికారి ఫోన్ నంబర్ 8977769871 మీకు ఏ సమస్య ఉన్నా సమాచారం కావాలన్న ఈ నెంబర్ ను సంప్రందించండని ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఈ విధానం ప్రవేశపెట్టామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు

# ఆలూరు లో జరిగే మహాసభ విజయవంతం చేయండి



**ఆలూరు :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జులై 11వ తేదీ జరిగే ఆలూరు నియోజకవర్గం మహాసభ జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది .. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు విరుపాక్షి మద్దిలేటి శెట్టి గారు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్ర మండల కార్యదర్శులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు

# పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టీజీ భరత్



**కర్నూలు :** కర్నూలు నగరంలోని 16వ వార్డు పరిధిలోని స్వామి రెడ్డి నగర్‌లో (కేసి కెనాల్ వద్ద వినాయక ఘాట్) లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రివర్యులు శ్రీ టీజీ భరత్, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

# గ్రహాంతరవాసులు ఉన్నారా ?

## (02 జూలై "ప్రపంచ గుర్తించబడని ఎగిరే వస్తువుల (యూఎఫ్ఓ) దినం" సందర్భంగా)

అనేక సైన్స్ సంబంధ కాల్పనిక కథలు, సినిమాలు, నవలలు, టీవీ సీరియల్స్‌ను చూస్తున్న మనం ఎన్నడూ గుర్తించని వస్తువులను అంతరిక్షంలోంచి రావడం లేదా ఎగిరిపోవడం చూస్తున్నాం, ఉత్సుకతతో తిలకించి ఆశ్చర్య పోతున్నాం. అంతరిక్షంలో మానవ సంబంధం లేని గ్రహాంతరవాసులకు చెందిన ఫ్లయింగ్ సాసర్స్ లేదా డిస్కులను చూశామని చెప్పే వ్యక్తులను గూర్చి వింటున్నాం. ఇలాంటి మానవుడు ఇప్పటి వరకు 'గుర్తించని ఎగిరే వస్తువు'లను "అన్ఐడెంటిఫైడ్ ఫ్లయింగ్ ఆబ్జెక్ట్స్ లేదా యూఎఫ్ఓ" అని పిలుస్తూ, పలు పరిశోధనలు చేస్తున్నాం. 02 జూలై 1947 రోజున న్యూమెక్సికో సమీపాన "రూజ్వెల్ యూఎఫ్ఓ ఫ్లైయింగ్ డిస్క్ క్రాష్" కావడం జరిగిందని, ఇది గ్రహాంతరవాసులకు చెంది ఉండవచ్చని ప్రచారం చేస్తూ ప్రతి ఏట 02 జూలై రోజున " యూఎఫ్ఓ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది.

**ప్రపంచ యూఎఫ్ఓ దినం కార్యక్రమాలు:**

2020 ఏప్రిల్‌లో అమెరికన్ రక్షణ శాఖ విడుదల చేసిన మానవ నిర్మితం కాని,భూమి ప్రమేయం లేని,అంతరిక్షంలో ఎగిరే వస్తువులను గురించి కొన్ని ఆసక్తికర విషయాలను బయట పెట్టడం జరిగింది. ప్రపంచ యూఎఫ్ఓ దినం వేదికగా గ్రహాంతరవాసులు లేదా వస్తువుల పట్ల అవగాహన కల్పించడం, వీటికి సంబంధించిన సినిమాలు లేదా టీవీ సీరియల్స్ చూడడం, సైన్స్ ఫిక్షన్ సినిమాలు/డాక్యుమెంటరీలను చూపడం,వాటి గురించి చర్చించడం,పరిశోధనలు కొనసాగించడం లాంటివి ఏర్పాటు చేయవచు. ఇప్పటికీ యూఎఫ్ఓల పట్ల కచ్చితమైన రుజువులు లేనప్పటికీ, అవి ఉన్నాయనే భావనలు మాత్రం ప్రచారంలో ఉన్నాయి. ఏలియన్, ఈటీ, మెన్ ఇన్ బ్లాక్, ది థింగ్ లాంటి సినిమాలను చూస్తే యూఎఫ్ఓల పట్ల కొంత అవగాహన కలుగవచ్చు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఐసోటీమ్ సేవలు అభినందనీయం

## ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్




**కరీంనగర్, జూలై 1:**-అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదని ఆపదలో ఉన్న రోగులకు మానవతా దృక్పథంతో రక్త దానం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవా సంస్థ అయిన ఐసో టీం సేవలు అభినందనీయమని, రక్తదానం కోసం దాతలు ముందుకు రావాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. మంగళవారం నగరంలోని కమాన్ చౌరస్తాలో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసోటీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త నమూనా నిర్ధారణ క్యాంపుకు గులాం అహ్మద్ హుస్సేన్ హాజరయ్యారు. గడచిన 20 సంవత్సరాలుగా ప్రజల రక్త నమూనాలను నిర్ధారించి, రక్త పరీక్ష క్యాంపులు నిర్వహిస్తున్న ఐసో టీం వ్యవస్థాపకుడు ఘనుశ్యామ్ ఓజా తో పాటు అతడి టీం సభ్యుల అభినందించారు. గడచిన కొద్ది సంవత్సరాలలో ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందించి వారి ప్రాణాలకు అండగా నిలుస్తున్న ఐసోటీమ్ సేవలు రాబోయే రోజుల్లో మరింత విస్తరించాలని కోరారు. ఈ సందర్భంగా సుమారు 500 మందికి రక్త నమూనా పరీక్షలు నిర్ధారణ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసోటీమ్ సభ్యులు ముబశ్శిర్, రేవంత్, యూసుఫ్, ఇంతియాజ్, యునూస్, పలువురు డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ ప్రతి రైతుకు కౌలు రైతుకు 20 వేలు అందించాలి : వెంకటరాముడు యాదవ్





**అనంతపురం 01:**సీపీఐ మండలకార్యదర్శి వెంకట రాముడు యాదవ్. అద్వర్యములో పెద్దవడుగూరు సీపీఐ కార్యాలయములో విలేకరులతో సీపీఐ మండలకార్యదర్శి వెంకటరాముడుయాదవ్,సీపీఐ నాయకులు నారాయణ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ పెట్టుబడులు ప్రారంభమైనందున రైతులకు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ క్రింద ప్రభుత్వము రైతులకు మరియు కౌలు రైతులకు 90% సబ్సిడీతో కల్తీలేని విత్తనాలు ఇవ్వాలి కౌలుసాగుచేసే రైతులందరికీకౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలి, మరియు రైతులకు, కౌలు రైతులకు బ్యాంకులు పంట రుణాలు సాగుఖర్చులు అధికమవుతున్నందున స్కేలు అప్ ఫైనాన్స్ ఏకరాకు 50,000 ప్రకారం ఋణము ఇవ్వాలి, బంగారుపంటఋణాలనువడ్డీమాత్రమేకట్టించుకోనిమాత్రమేబ్యాంకర్లు రెన్యూవల్ చేయాలి,కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ అన్నదాత సుఖీభవ పథకం 20 వేల రూపాయలు తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలి,కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకమును వర్తింపచేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం సి2ం50% ప్రకారం పెంచాలని రైతులందరికీ పంటల భీమా ప్రీమియము ప్రభుత్వమే భరించాలని చేనేతకార్మికులకు నేతన్న నేస్తముసం వత్సారానికి 36వేలు నేతకార్మికులు అందించాలని ,అన్నధాతలను చేనేతకార్మికులను ఆత్మహత్యలు నుండ కాపాడాల ని సీపీఐతరపున డిమాండ్ చేస్తున్నాము. ఈకార్యక్రమములో వడుగూరు సిపిఐ టౌన్ కార్యదర్శి ఎం రంగనాయకులు హుస్సేన్ పిరా పి సుధాకర్ రెడ్డి సుధాకర్ గౌడ్ రఘురామయ్య మునేంద్ర రామంజినేయులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గోనడమైనది.

# అక్రమంగా ఇసుకను తరలిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**అనంతపురం 01:**శింగనమల నియోజకవర్గంలోని పెన్నా నది పరివాహక ప్రాంతంలో అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా పెన్నా నుంచి తాడపత్రి వాసులు అక్రమంగా ఇసుకను యంత్రాలు ద్వారా తవ్వుతున్నారని నిదనవాడ గ్రామ రైతులు ఎమ్మెల్యే శ్రావని శ్రీ కి తెలియజేశారు. వెంటనే ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పందించి రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఇసుకను తరలిస్తున్న వాహనాలను వ్యక్తులను అరెస్టు చేయాలని ఆదేశించారు ఇప్పటికే పెన్నా పరివాహక ప్రాంతంలో ఉన్న తరిమెల, నిదనవాడ, రాచేపల్లి గ్రామాల రైతులు ఇసుక తవ్వకాలను అడ్డుకున్నారు. పోలీసులకు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన వెంటనే అక్కడికి చేరుకొని వాహనాలను సీజ్ చేశారు. పెన్నా నది నుంచి ఎవరైనా ఇసుకను తరలిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించామన్నారు. పెన్నా నది పరివాహక ప్రాంతంలో వేలాదిమంది రైతులు బోర్లు వేసుకొని పంటలను సాగు చేస్తున్నారు. అక్రమంగా ఇసుకను తగిలిస్తే ఆ రైతులు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడతారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రైతుల పక్షాననిలిచి అక్రమంగా ఇసుకను తరలించే వారిని కూటమి నాయకులు కార్యకర్తలు ఎక్కడికక్కడ అడ్డుకోవాలన్నారు.

# అడిషనల్ కార్మికుడు వెంకటేష్ కు ఆర్థిక సహాయం చేయండి సి ఐ టి యూ



**అనంతపురం 01:**అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి కు అడిషనల్ కార్మికుడు వెంకటేష్ గురించి తెలియజేస్తూ కమిషనర్ బాలస్వామి కితెలియజేడం ఏమనగా అనంతపురం నగర పాలక సంస్థ 6 వ సర్కిల్ నందు విధులు నిర్వహిస్తున్న అడిషనల్ కార్మికుడు వెంకటేష్ విధులు నిర్వహించుకొని 12 గంటల సమయం నందు ఇంటికి వెళ్లే క్రమంలో టు వీలర్ మీదుగా వెళుతుండగా దారి మధ్యలో కళ్ళు తిరిగి కింద పడిపోవడంతో చెయ్యి విరిగిపోవడం జరిగినది శరీరమంతా మూగ గాయాలు కావడం జరిగింది గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడుకావున పెద్దలు కమిషనర్ డిప్యూటీ కమిషనర్ పావని ఎం హెచ్ఓ కు మీరందరూ పెద్దలు. వెంకటేష్ అనే కార్మికుడు కేవలం 12 వేల రూపాయలతో వారి కుటుంబాన్ని పోషించడం జరుగుతున్నది వెంకటేష్ కి ఇద్దరు పిల్లలు కలరు కావున. వెంకటేష్ కి ఆరోగ్యం బాగ అయ్యేంతవరకు.అతని భార్య పిల్లలు రోడ్డున పడకుండా అతనికి పని మినహాయింపు ఇచ్చి ఆ కార్మికుల కుటుంబాన్ని జీతం రూపాన ఆదుకోవాలని తెలియజేస్తూ అలాగే , అడిషనల్ కార్మికులకు 15 వేల రూపాయలతో పాటు ఈపీఎఫ్ ఈఎస్ఐ కట్టే విధంగా ఏర్పాటు చేస్తే, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలకు కార్మికులు గురైనప్పుడు కనీసం ఈఎస్ఐ కార్డు ద్వారా వారి కుటుంబం రోడ్డున పడకుండా వైద్యం అందించడానికి ఉపయోగపడుతుందని కమిషనర్ కి తెలియజేస్తున్నాము

# రైతు సోదరులకు ముఖ్య గమనిక

**ఎమ్మిగనూరు :** కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి నందు ప్రత్తి లో గులాబి రంగు పురుగు ఉనికిని గుర్తించడానికి , ఆకర్షించడానికి లింగాకర్షణ బుట్టలు. తెల్ల దోమ , పచ్చ దోమ పేనుబంక వంటి రసం పీల్చే పురుగుల నివారణకు పసుపు రంగు మరియు నీలం రంగు జిగురు అట్టలు అందుబాటులో కాలవు. పసుపు రంగు జిగురు అట్టకు – తెల్ల దోమ , పెను బంక ఆకర్షితమై అత్తుకొని చనిపోతాయి నీలం రంగు జిగురు అట్టక – తామర పురుగు (పేను) ఆకర్షితమై అత్తుకొని చనిపోతాయి .ఎకరా పొలానికి: 10 పసుపు రంగు , 10 నీలం రంగు అట్టలు మొక్క కన్నా ఒక అడుగు ఎత్తు అమర్చుకోవాలి .కావున రైతు సోదరులు కావలసిన వారు కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి వారిని సంప్రదించగలరు.వీటి ధర ఒక లింగాకర్షణ బుట్ట (ట్యాబ్లెట్ తో కలిపి) – 40/–పెద్ద జిగురు అట్ట – 20/– ఇట్లుడా . కే .రాఘవేంద్ర చౌదరి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్,కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి.7799022061,7702366115, 9959559201



# ఆ ఒక్కడ్ని ఔట్ చేస్తే చాలు



ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్ సమరానికి సిద్ధమవుతోంది టీమిండియా. సిరీస్‌లో బోణీ కొట్టాలని చూస్తున్న గిల్ సేన.. ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాల్సిన పరిస్థితుల్లో ఉంది. ఒకవేళ ఇక్కడ ఓడితే సిరీస్ కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే ఎలాగైనా ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగే రెండో టెస్ట్‌లో గెలిచి తీరాలనే పంతంతో కనిపిస్తోంది భారత్. అయితే రెండు విషయాలు జట్టును కలవరపరుస్తున్నాయి. అందులో ఒకటి బౌలింగ్ వైఫల్యం, మరొకటి ఇంగ్లండ్ బ్యాటింగ్ యూనిట్. జస్‌ప్రీత్ బుమ్రా తప్పితే మిగతా బౌలర్లు పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారు. అటు ప్రత్యర్థి జట్టులోని ఓ బ్యాటర్ మనకు శనిలా దాపురించాడు. ఈ విషయంపై వెటరన్ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ స్పందించాడు. అతడేం అన్నాడంటే..జీగా దొరికిపోతాడు. .ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్‌ను ఔట్ చేయడం మీద భారత జట్టు ఫోకస్ చేయాలన్నాడు పఠాన్. అతడ్ని ఔట్ చేస్తే సగం పని పూర్తయినట్లేనని చెప్పాడు. 'ఇంగ్లండ్ జట్టులో మోస్ట్ డేంజరస్ బ్యాటర్ బెన్ డకెట్ ఉన్నాడు. అతడు లీడ్స్ టెస్ట్‌లో అద్భుతమైన సెంచరీ బాదాడు. భారత జట్టుపై అతడు ఇప్పటికే 500కి పైగా పరుగులు కొట్టాడు. అతడు టీమిండియాకు తలనొప్పిగా మారాడు. బుమ్రా-జడేజా బౌలింగ్‌లోనూ తడబాటు, భయం లేకుండా బ్యాటింగ్ చేశాడు. భారత జట్టు అతడ్ని ఔట్ చేయడం మీద దృష్టి పెట్టాలి. అతడి కోసం ప్రత్యేకమైన వ్యూహాలు సిద్ధం చేసుకోవాలి. అతడికి ఫుల్ లెంగ్త్‌లో బంతులు వేస్తూ ఊరించాలి. హిట్టింగ్ చేయించి ఔట్ చేయాలి. ఎల్‌బీడబ్ల్యూ రూపంలోనూ అతడ్ని పెవిలియన్‌కు పంపించొచ్చు. ఒకే లెంగ్త్‌లో బంతులేస్తే ఈజీగా దొరికిపోతాడు' అని ఇర్ఫాన్ పఠాన్ సూచించాడు.

# పంచ్ పడితే పతకమే.. జాతీయ పోటీల్లో బాక్సర్ మీర్జా అలీ బేగ్ దూకుడు



చార్మినార్: రింగ్ లోకి దిగి పంచ్ విసిరితే ప్రత్యర్థికి చుక్కలే.. చదువుల్లోనే కాదు.. ఆటల్లోను ముందు వరుసలో ఉంటామని నిరూపి స్తున్నారు పాత బస్తీ విద్యార్థులు. మెరుగైన ప్రదర్శన ద్వారా క్రీడా లోకంలో గుర్తింపు సాధిస్తూ తోటి విద్యార్థుల్లో చైతన్యం నింపుతున్నారు. ఆటపై ఇష్టం.. నిరంతరం సాధన..ఓరిమితో కృషి చేసేవారి విజయ పరంపరకు ఆర్థిక పరిస్థితులు అడ్డురావని నిరూపిస్తున్నారు. ఒకవైపు ఆటల్లో దూసుకు పోతు.. మరోవైపు చదువులోను విశేషంగా రాణిస్తు అందరి చేతా ఔరా.. అనిపించేలా చేస్తున్నాడు మీర్జా ఆలీ బేగ్.చిన్నతనం నుంచే మీర్జా అలీ బేగ్‌కు బాక్సింగ్ అంటే ఇష్టం. కొడుకు ఆసక్తి గుర్తించిన తండ్రి.. జాతీయ క్రీడాకారుడ్కెన సయ్యద్ హాబీబ్ ముస్తాఫాను సంప్రదించాడు. మీర్జా అలీ బేగ్‌కు మెలకువలను నేర్పి అతన్ని ప్రోత్సహించాడు కోచ్. అవకాశాన్ని అందిపుచ్చుకున్న మీర్జా ఆలీబేగ్ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీలో పాల్గొని పతకాలు గెలుచుకున్నాడు. కోచ్ హాబీబ్ నమ్మకాన్ని నిలకబెట్టాడు. బరిలో దిగిన ప్రతి బౌట్‌లోనూ పతకాలు ఒడిసి పట్టాడు. వరల్డ్ చాంపియన్, మేటి బాక్సర్ నికత్ జరిన్ తరహా బాక్సింగ్‌లో దూసుకుపోతు తెలంగాణ రాష్ట్ర పేరును జాతీయ స్థాయిలో మెరిపిస్తున్నాడు పంచ్‌పడితే %ా!!బాక్సింగ్ ప్రారంభించిన కొద్ది కాలంలోనే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గనే అవకాశం దక్కించుకున్నాడు మీర్జా ఆలీ బేగ్. తండ్రి నుంచి స్పూర్తి పొందిన ఇతడు ఎప్పటికప్పుడు తన ప్రతిభను మెరుగులు దిద్దుకుంటూ మరింతగా రాణించడానికి పాఠశాల అనంతరం మిగిలిన సమయాన్ని సాధన కోసం కేటాయిస్తూ రాటుదేలుతున్నాడు. పాతబస్తీ బండ్లగూడ వద్దనున్న టటసింగ్ సన్ హై స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న మిర్జా ఆలీ బేగ్, 5వ తరగతి చదువుతున్నప్పటి నుంచే బాక్సింగ్‌లో సాధన ప్రారంభించాడు.తండ్రి మీర్జా జావేద్ బేగ్, చెల్లి, ఇద్దరూ క్రీడల్లో ప్రతిభావంతులే. క్రీడకారులకు దక్కుతున్న గౌరవాన్ని దగ్గర నుంచి గమనించిన మీర్జా ఆలీ బేగ్ ఎలాగైన తనూ ఈ ఆటలో సత్తాచాటాలని నిర్ణయించుకున్నాడు. ఆ దిశగా అడుగులు వేసి రెండేళ్లలో రాష్ట్ర స్థాయి పోటీల్లో తన సత్తా చాటాడు. మొదటి సంవత్సరమే బంగారు, కాంస్య పతాకం సాధించి తన పట్టుదలను నిరూపించాడు. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తన ప్రతిభ చాటుతూ పలువురి ప్రంశలు అందుకుంటు న్నాడు.2025 జూన్ 19 నుంచి 25వరకు హార్యానా రాష్ట్రంలోని రోహాతక్‌లో జరిగిన జాతియ స్థాయి పోటీలో తెలంగాణ రాష్ట్రం తరుపున ప్రాతినిథ్యం వహిస్తు అండర్ 52, 54, కేజీ బరిలోకి దిగి కాంస్య పతకం అందుకున్నాడు. రాష్ట్ర స్థాయిలో జరిగిన అనేక పోటీలో పాల్గొని బంగారు పతకాలు సాధించాడు.ఆటలో విజయం సాధించదానికి మెరుగైన ప్రదర్శన చేయడానికి నిర్దిష్ట విధానం ఏమీ ఉండదు. పట్టుదల, అంకితభావంతో ప్రయత్నిస్తే ఏ క్రీడల్లోనైనా విజయాలను సాధించవచ్చు, క్రీడల్లో గెలుపోటములు జీవితంలో కూడా ఎన్నో పాఠాలు నేర్పుతాయని కోచ్ హాబీబ్ అన్నారు.

# బంతిని నాగుపాములా తిప్పాడు



బంతిని స్పిన్ తిప్పడం అంత ఈజీ కాదు. భారత్, శ్రీలంక, పాకిస్థాన్ లాంటి ఉపఖండ పిచ్‌లపై బంతిని టర్న్ చేయడం సులువే. ఇక్కడి వికెట్లు స్లోగా ఉంటాయి కాబట్టి స్పిన్‌కు అనుకూలిస్తాయి. కానీ సౌతాఫ్రికా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా లాంటి విదేశీ పిచ్‌లపై బంతిని తిప్పడం కష్టమే. కానీ కొందరు బౌలర్లు మాత్రం అలాంటి చోట్ల కూడా బంతిని గింగిరాలు తిప్పుతూ అందర్నీ షాక్‌కు గురి చేస్తుంటారు. జింబాబ్వే స్పిన్నర్ విన్సెంట్ మసెకెసా అలాంటి పని చేసే అందర్నీ ఆకట్టుకున్నాడు. సౌతాఫ్రికాతో జరుగుతున్న టెస్ట్‌లో ఓ నమ్మశక్యం కాని బంతితో ఆశ్చర్యపరిచాడీ స్పిన్నర్.వాటే డెలివరీ..సౌతాఫ్రికా బ్యాటర్ లుహాన్ ప్రిటోరియస్‌ను నమ్మశక్యం కాని రీతిలో ఔట్ చేశాడు మసెకెసా. ప్రొటీస్ ఇన్నింగ్స్ 34వ ఓవర్ వేసేందుకు వచ్చిన జింబాబ్వే స్పిన్నర్.. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బంతిని వేశాడు. వికెట్లకు దూరంగా పడటంతో షాట్ ఆడదామని అనుకున్నాడు ప్రిటోరియస్. అయితే పిచ్‌పై పడిన వెంటనే టర్న్ అయిన బంతి నాగుపాములా మెలికలు తిరుగుతూ వెళ్లి స్టంప్స్‌ను చెల్లాచెదురు చేసింది. దీంతో సఫారీ బ్యాటర్ బిత్తరపోయాడు. ఇదేం బాల్ రా బాబు అంటూ షాక్ అయ్యాడు. ఈ డిస్మిసల్ చూసిన నెటిజన్స్.. వాటే బాల్ అంటూ జింబాబ్వే స్పిన్నర్‌ను మెచ్చుకుంటున్నారు. ఆసీస్ దిగ్గజం షేన్ వార్న్‌ను గుర్తుచేశాడని ప్రశంసిస్తున్నారు. ఓటమి తప్పదా? ప్రిటోరియస్‌ను వెనక్కి పంపిన విన్సెంట్ మసెకెసా మరో వికెట్ కూడా తీశాడు. అతడితో పాటు వెల్లింగ్టన్ మసకద్జా రాణించడంతో సౌతాఫ్రికా భారీ స్కోరు చేయకుండా అడ్డుకుంది జింబాబ్వే. ప్రొటీస్ రెండో ఇన్నింగ్స్‌లో 369 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత ఛేదన మొదలుపెట్టిన జింబాబ్వే.. ప్రస్తుతం 6 వికెట్లకు 150 పరుగులతో ఉంది. ఆ టీమ్ విజయానికి ఇంకో 387 పరుగులు కావాలి. చేతిలో 4 వికెట్లే ఉన్నాయి. కాబట్టి జింబాబ్వే ఓటమి దాదాపుగా ఖరారు అనే చెప్పాలి.

# ఐసీసీ టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్‌లో మూడవ స్థానంలో స్మృతి మందానల



దుబాయ్: భారత మహిళా క్రికెటర్ స్మృతి మందాన.. ఐసీసీ టీ20 ర్యాంకుల్లో టాప్ మూడవ బ్యాటర్‌గా నిలిచింది. వన్డేల్లో ఇప్పటికే వరల్డ్ నెంబర్ వన్ స్థానంలో ఉన్న ఆమె.. ఇంగ్లండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్ ఫస్ట్ మ్యాచ్‌లో సెంచరీ సాధించడంతో స్మృతి మందాన తన పాయింట్ల పట్టికను మెరుగుపరుచుకున్నది. ఫస్ట్ టీ20లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు గాయం కావడంతో ఆ బాధ్యతలను స్మృతి మందాన పోషించింది. మందాన తన ఇన్నింగ్స్‌లో 15 ఫోర్లు, మూడు సిక్సర్లు కొట్టింది. కేవలం 62 బంతుల్లోనే ఆమె 112 రన్స్ చేసింది. నాటింగ్‌హామ్‌లో జరిగిన ఆ మ్యాచ్‌లో ఇండియా 97 రన్స్ తేడాతో విజయం సాధించింది.లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ స్మృతి మందాన తన కెరీర్‌లో అత్యుత్తమంగా 771 రేటింగ్ పాయింట్లు సాధించింది. దీంతో ఆమె మూడవ ర్యాంక్‌లో నిలిచింది. వెస్టిండీస్‌కు చెందిన హేలే మాథ్యూస్ 774, ఆస్ట్రేలియా బ్యాటర్ బేత్ మూనీ 794 పాయింట్లతో రెండో, మొదటి స్థానల్లో నిలిచారు. భారతీయ మహిళా క్రికెటర్లలో షఫాలీ వర్మ, హర్లీన్ డియోల్.. రాణించారు. షఫాలీ వర్మ 13వ ర్యాంక్‌లో నిలిచింది. బౌలర్లలో పాకిస్తాన్ స్పిన్నర్ సాదియా ఇక్బాల్.. టీ20ల్లో టాప్‌లో నిలిచింది. 44 రేటింగ్ పాయింట్లతో ఆమె అగ్ర స్థానంలో ఉన్నట్లు ఐసీసీ తన ప్రకటనలో పేర్కొన్నది.

# ప్లేయింగ్ 11లోకి తెలుగోడు



ఇంగ్లండ్ పర్యటనలో బోణీ కొట్టాలని తహతహలాడుతోంది టీమిండియా. లీడ్స్ టెస్ట్‌లో అనూహ్య ఓటమితో నిరాశకు గురైన గిల్ సేన.. ఆతిథ్య జట్టును చావుదెబ్బ తీయాలని చూస్తోంది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగే రెండో టెస్ట్‌ను అందుకోసం వినియోగించుకోవాలని భావిస్తోంది. భారీ విజయం సాధించి సిరీస్‌ను 1-1తో సమం చేయాలనే పట్టుదలతో కనిపిస్తోంది మెన్ ఇన్ బ్లూ. ఇందులో భాగంగానే ప్లేయింగ్ ఎలెవన్‌లో కీలక మార్పులు చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డిని తుది జట్టులోకి తీసుకోవడం ఖాయమని వినిపిస్తోంది. టీమ్‌లో ఇంకేం మార్పులు చేస్తున్నారో ఇప్పుడు చూద్దాం.. ఇద్దరు ఇన్.. ఇద్దరు ఔట్!పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ తొలి టెస్ట్‌లో అటు బౌలింగ్‌లో ఇటు బ్యాటింగ్‌లో విఫలమయ్యాడు. దీంతో అతడి స్థానంలో స్పెషలిస్ట్ బ్యాటర్‌గా నితీష్‌ను దించేందుకు గంభీర్-గిల్ ప్లాన్ చేస్తున్నారట. తెలుగోడితో అవసరమైనప్పుడు కొన్ని ఓవర్లు కూడా బౌలింగ్ చేయించాలని భావిస్తున్నారట. నితీష్ రెడ్డితో పాటు స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌నూ తుది జట్టులోకి తీసుకోవాలని డిసైడ్ అయ్యారని సమాచారం. పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతిని ఇచ్చి, అతడి స్థానంలో సుందర్‌ను రీప్లేస్ చేస్తారని క్రికెట్ వర్గాల్లో వినిపిస్తోంది. లీడ్స్ టెస్ట్‌లో మిడిలార్డర్ ఫెయిలైనందున నితీష్-సుందర్‌తో ఆ విభాగాన్ని బలోపేతం చేస్తున్నారని తెలుస్తోంది. వీళ్లు బంతితోనూ మ్యాజిక్ చేయగలగడం బిగ్ ప్లస్‌గా టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోందట. ఈ రెండు మార్పులు తప్పితే ప్లేయింగ్ ఎలెవన్‌లో ఇంకేమీ చేంజెస్ చేయడం లేదని వినిపిస్తోంది.


# పారిశ్రామిక ప్రగతి.. ఫ్చ్



**న్యూఢిల్లీ,** : దేశంలో పారిశ్రామికోత్పత్తి పడకేసింది. ప్రధాన రంగాల్లో వృద్ధిరేటు మునుపటితో పోల్చితే దారుణంగా పడిపోయింది. కీలకమైన తయారీ, గనులు, విద్యుత్తు రంగాల్లో ఉత్పాదకత భారీగా క్షీణించడం గమనార్హం. ఈ ఏడాది మే నెలలో తయారీ రంగ ఉత్పాదక రేటు 2.6 శాతానికి పరిమితమైంది. గనుల రంగంలోనైతే మైనస్ 0.1 శాతంగా నమోదవగా.. విద్యుదుత్పత్తి 5.8 శాతంగా ఉన్నది. నిరుడు మే నెలలో ఇవి వరుసగా 5.1 శాతం, 6.6 శాతం, 13.7 శాతంగా ఉండటం విశేషం. ఈ క్రమంలోనే ఈసారి మే నెలలో దేశీయ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) 9 నెలల కనిష్ఠాన్ని తాకుతూ 1.2 శాతం వద్దే ఆగిపోయింది. ఈ మేరకు సోమవారం విడుదలైన కేంద్ర ప్రభుత్వ అధికారిక గణాంకాల్లో తేలింది. గత ఏడాది ఆగస్టు తర్వాత ఈ స్థాయిలో గణాంకాలు నమోదు కావడం ఇదే తొలిసారి. ఇక 2024 మే నెలలో ఐఐపీ 6.3 శాతంగా ఉన్నది.

2.7% కాదు 2.6 శాతమేఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రకటించిన ఐఐపీ గణాంకాలను జాతీయ గణాం కాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) సవరించింది. అంతకుముందు నెలకుగాను మే నెలలో విడుదలైన దేశీయ పారిశ్రామికోత్పత్తి సూచీ వృద్ధిరేటును 2.7 శాతంగా పేర్కొన్నారు. అయితే దాన్నిప్పుడు 2.6 శాతానికి తగ్గించారు. ఇదిలావుంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి రెండు నెలల్లో (ఏప్రిల్-మే)నూ ఐఐపీ వృద్ధిరేటు 1.8 శాతానికి దిగజారింది. గత ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్-మే నెలల్లో ఇది 5.7 శాతంగా నమోదైంది మరి.మార్కెట్‌లో నిస్తేజంవైపు పారిశ్రామికోత్పత్తి క్షీణత.. మరోవైపు మార్కెట్‌లో నెలకొన్న నిస్తేజం మందగిస్తున్న వ్యాపారాలు.. దేశ ఆర్థిక వ్యవస్థను ఇప్పుడు ప్రమాదంలో పడేస్తున్నాయి. నిజానికి ఈసారి వర్షాలు ముందుగానే మొదలైనా.. ఆ తర్వాత ముఖం చాటేశాయి. అయితే మే నెలలో కురిసిన వర్షాలు గనుల రంగాన్ని దెబ్బతీశాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అదితీ నాయర్ ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ.. 'గనుల రంగంలోని కార్యకలాపాలను ముందస్తు వర్షాలు అడ్డుకున్నాయి. దీంతో ఉత్పత్తి తగ్గిపోయింది. ఈ ప్రభావం విద్యుదుత్పత్తిపైనా పడింది' అన్నారు. ఫలితంగా క్యాపిటల్ గూడ్స్ రంగంలో గణనీయమైన వృద్ధి కనిపించినా.. ఓవరాల్‌గా ఐఐపీని ఆదుకోలేకపోయిందన్నారు.

# మీమ్స్‌పై స్పందించిన కావ్య మారన్.



ఈ పేరు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కో-ఓనర్. ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్ ఉంటే చాలు.. స్టేడియంలో ఆమె కచ్చితంగా ఉండాల్సిందే. సన్‌రైజర్స్ మ్యాచ్ సందర్భంగా ఆమె చేసే సందడి అంతా ఇంతాకాదు. బౌండరీలు, సిక్సులు, వికెట్లు తీసిన సమయాల్లో ఫుల్ ఎంజాయ్ చేస్తూ.. ఆరెంజ్ ఆర్మీ ప్లేయర్స్‌ను ఉత్సాహపరుస్తుంటారు. చప్పట్లు కొడుతూ.. స్టాండ్స్‌లో గంతులేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంటారు. ఆటలో ఆరెంజ్ ఆర్మీ ఓటమి, గెలుపు సందర్భంగా ఆమె ఎక్స్‌ప్రెషన్స్ ప్రతిసారీ హైలెట్‌గా నిలుస్తుంటాయి. ఈ ఎక్స్‌ప్రెషన్స్‌పై నెట్టింట మీమ్స్ కూడా సందడి చేస్తుంటాయి. ఈ మీమ్స్‌పై కావ్య మారన్ తాజాగా స్పందించారు.ఆట పట్ల తనకున్న మక్కువ వల్లే తాను ఎక్కువగా కెమెరామెన్ దృష్టిలో పడుతుంటానని తెలిపారు. 'క్రికెట్ అంటే నాకు చాలా ఇష్టం. అందుకే మా జట్టు ఆడే ప్రతి మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షిస్తా. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఎక్కడ ఆడినా నేను వెళ్తాను. హైదరాబాద్‌లోనే కాకుండా అహ్మదాబాద్, చెన్నై లాంటి ప్రాంతాలకు కూడా వెళ్తుంటాను. టీమ్‌కు మద్దతు తెలుపుతాను. సన్‌రైజర్స్ హైదరాబాద్‌ఆ సమయంలో నేను స్టాండ్స్‌లో ఎక్కడో చాలా దూరంలో కూర్చొని ఉంటా. అయినా కెమెరామెన్ నన్ను వదలడు. ఎలాగోలా కనిపెట్టి కెమెరాలో బంధిస్తాడు. అలా నా ఎక్స్‌ప్రెషన్స్ నెట్టింట మీమ్స్‌గా మారుతున్నాయి' అంటూ కావ్య మారన్

# ఏఎం గ్రీన్ చేతికి ఓరిక్స్ కార్ప్ వాటా




**హైదరాబాద్:** గ్రీన్‌కో ఎనర్జీ హోల్డింగ్స్ కంపెనీలో జపాన్‌కు చెందిన ఆర్థిక సర్వీసుల కంపెనీ ఓరిక్స్ కార్పొరేషన్‌కు గల 17.5శాతం వాటాను ఏఎం గ్రీన్ బీవీ కొనుగోలు చేయనుంది. ఈ డీల్ విలువ 128 కోట్ల డాలర్లు (రూ.11,000 కోట్లు). గ్రీన్‌కో వ్యవస్థాపకులు అనిల్ చలమలశెట్టి, మహేశ్ కొల్లి ఇద్దరి యాజమాన్యంలోని సంస్థ ఏఎం గ్రీన్‌కు ఈ లావాదేవీ అనంతరం గ్రీన్‌కోలో 25శాతం వాటాలుంటాయి. గ్రీన్‌కోలో తనకు గల 20శాతం వాటాలో 17.5శాతంవాటాను ఏఎం గ్రీన్ పవర్ బీవీకి బదిలీ చేయడంతో పాటు దాని మాతృసంస్థ ఏఎం గ్రీన్ (లగ్జెంబర్గ్), సరళ్ (ఏఎంజీ లక్స్) జారీ చేసే కన్వర్టిబుల్ నోట్లలో 73.1 కోట్ల డాలర్లు (రూ.6,286.6 కోట్లు) ఓరిక్స్ కార్పొరేషన్ ఇన్వెస్ట్ చేస్తుంది. గ్రీన్‌కో దేశంలో పునరుత్పాదక ఇంధన కంపెనీలను కలిగి ఉండడంతో పాటు 10 గిగావాట్ల స్థాపి త విద్యుత్ సామర్థ్యం కూడా కలిగి ఉంది. 2021 నుంచిగ్రీన్‌కోవ్యాపార ఓరిక్స్ మద్దతు ఇస్తోంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## టాలీవుడ్‌ని నిరాశపరిచిన మొదటి ఆరు నెలలు..

# రానున్న సినిమాలైన ప్రాణం పోస్తాయా

ఈ ఏడాది మొదటి అర్ధభాగంలో తెలుగు చిత్రసీమ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. జనవరి నుంచి జూన్ వరకు విడుదలైన కొన్ని సినిమాలు మాత్రమే ఓ మోస్తరుగా వసూళ్లు సాధించగా, చాలా చిత్రాలు బాక్సాఫీస్ వద్ద తేలిపోయాయి. డిస్ట్రిబ్యూటర్లతో ఎగ్జిబిటర్ల మధ్య తలెత్తిన వివాదాలు కూడా ఇండస్ట్రీపై ప్రభావం చూపాయి. చిన్న సినిమాలు కొన్ని ఆకట్టుకున్నా పెద్ద సినిమాల కొరత వల్ల ప్రేక్షకుల్లో ఆసక్తి తగ్గింది. ఫెస్టివల్ సీజన్‌లోనూ బిగ్ బడ్జెట్ సినిమాల లేమి స్పష్టంగా కనిపించింది. జనవరిలో వచ్చిన డాకు మహారాజ్ ఓ మోస్తరు విజయం సాధించింది. ఫిబ్రవరిలో వచ్చిన తండేల్ హిట్ టాక్ అందుకుంది అంతే. మార్చిలో కోర్ట్, మ్యాడ్ స్క్వేర్ కొంత మేరకు ఆకట్టుకున్నా మిగతా సినిమాలన్నీ బోల్తా కొట్టాయి. ఏప్రిల్ నెలలో అయితే ఒక్క హిట్ కూడా లేదు.మేలో చూస్తే.. హిట్ 3: ది థర్డ్ కేస్, సింగిల్ సినిమాలు ఓ మోస్తరు విజయాలు సాధించాయి. ఇక జూన్ లో కుబేర, కన్నప్ప వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద కొంత ఊపునిచ్చాయి. అయితే మొత్తం మీద చూసే పెద్ద స్టార్ సినిమాలు లేకపోవడమే మొదటి అర్ధభాగం బలహీనతగా మారింది. ప్రేక్షకులు ఎదురు చూస్తున్న పాన్ ఇండియా స్థాయిలో చిత్రాలు విడుదల కాలేదు. ఇకపై అసలైన బాక్సాఫీస్ యుద్ధం జరిగేలా కనిపిస్తుంది.




జూలై నుంచి డెసెంబర్ వరకు టాలీ వుడ్ మళ్లీ ఊపందుకునే అవకాశాలు న్నాయి. ఇప్పటికే భారీ సినిమాలు సెకండ్ హాఫ్‌లో రిలీజ్‌కు సిద్ధమవుతున్నాయి. ట్రేడ్ వర్గాలు, థియేటర్ ఎగ్జిబిటర్లు ఈ విడతపై భారీ ఆశలు పెట్టుకున్నారు.హరిహర వీరమల్లు జూలై 24న గ్రాండ్ రిలీజ్ కానుండగా, తమ్ముడు (నితిన్ వేణు (శ్రీరామ్) చిత్రం జూలై 4న విడుదల రానుంది. ఆ తర్వాత అఖండ 2, మిరాయ్, విశ్వంభర, రాజా సాబ్ వంటి భారీ ప్రాజెక్టులు సెట్స్ పై ఉన్నాయి. విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రం ఆగస్ట్‌లో వచ్చే అవకాశం ఉంది. ఈ చిత్రాల్లో కొన్ని చారిత్రక నేపథ్యం ఉన్నవి, మరికొన్ని మాస్ యాక్షన్ ఎంటర్టైనర్లు. ఇప్పటికే టీజర్లు, ఫస్ట్ లుక్స్, పోస్టర్లు విడుదలై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొల్పాయి. అయితే ఇండస్ట్రీ ఉత్సాహంగా ఉండాలి అంటే ఒకటి, రెండు విజయాలు సరిపోవు, వరుస విజయాలు అవసరం. ఈసారి టాలీవుడ్‌కి కావలసిన స్టార్ పవర్, బడ్జెట్ రేంజ్, కంటెంట్ డైవర్సిటీ అన్నీ రెండో భాగంలో ఉన్నాయి.మరి పెద్ద సినిమాలు బాక్సాఫీస్‌ను కుదిపేస్తాయా? టాలీవుడ్ దూకుడు తిరిగి వస్తుందా? అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# వార్ 2 సెట్స్‌లో డ్యాన్స్‌తో

## దుమ్ము లేపబోతున్న స్టార్ హీరోలు

ఇండియన్ సినిమాను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు యష్ రాజ్ ఫిలిమ్స్, బాలీవుడ్ డైరెక్టర్ అయాన్ ముఖర్జీ సిద్ధమవుతున్నారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ , గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ల కలయికలో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవెయిటెడ్ పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ "వార్ 2" ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పరచుకుంది. ఇప్పుడు తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. వార్ 2లో యాక్షన్ ఒక్కటే కాదు%ా% ఎనర్జీ పరంగా దుమ్ములేపే డాన్స్ నెంబరు కూడా ఉండబోతోంది. ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో అత్యుత్తమ డ్యాన్సర్లు అని పేరొందిన ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ఇద్దరు కలిసి ఒకే స్క్రీన్‌పై స్టెప్పులేస్తే, అది రొటీన్ సాంగ్ మాదిరిగా కాకుండా డైనమిక్ మ్యూజికల్ ట్రీట్‌గా ఉంటుందని అంటున్నారు. ఇటీవల యష్ రాజ్ స్టూడియోస్‌లో ఈ సాంగ్ కోసం ఇద్దరు హీరోలు రిహార్సల్స్ చేయగా,ఈ రోజు నుంచే షూటింగ్ ప్రారంభమైంది. ఈ డాన్స్ నంబర్‌కి టాప్ కొరియోగ్రాఫర్ నేతృత్వం వహిస్తున్నట్లు తెలుస్తోంది. షూటింగ్ పలు రోజులు కొనసాగనుండగా, ఇందులో హైవోల్టేజ్ ఎనర్జీ, ఇంటెన్స్ స్టెప్స్ ఉండనునాన్నయన్న టాక్ ఫిలింనగరంలో హీట్ పెంచుతోంది. వార్ 2ను కేవలం యాక్షన్ థ్రిల్లర్‌గా కాకుండా, అన్ని విభాగాల్లోనూ స్టాండర్డ్స్‌ని




పెంచే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్టీఆర్ %-% హృతిక్ మధ్య ఫైట్స్ అన్నీ ఏకంగా హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కుతుండగా, ఇప్పుడు డ్యాన్స్ ఎలిమెంట్ ఈ సినిమాను మరో లెవెల్‌కి తీసుకెళ్లనుంది.ఇద్దరికి సింగిల్ టేక్ డ్యాన్సర్లు అనే పేరుంది. ఎన్టీఆర్ తన బ్లాస్టింగ్ డ్యాన్స్ మూవ్‌లతో తెలుగులో తిరుగులేని డ్యాన్సర్‌గా గుర్తింపు పొందగా, హృతిక్ రోషన్ బాలీవుడ్‌లో ఇటీవల యష్ రాజ్ స్టూడియోస్‌లో ఈ సాంగ్ తన స్టైలిష్ స్టెప్స్‌తో ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు. అలాంటి స్టార్లను ఒకే పాటలో చూడడం అంటే, అభిమానులకే కాదు , ప్రేక్షకులందరికీ అది జీవితాంతం మరిచిపోలేని విజువల్ ఎక్స్‌పీరియన్స్ అవుతుంది. డ్యాన్స్ సీక్వెన్స్‌తో పాటు పవర్‌ప్యాక్డ్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్న ఈ చిత్రం భారీ అంచనాలతో తెరకెక్కుతోంది. ఎన్టీఆర్ "దేవర", హృతిక్ "ఫైటర్" తర్వాత వీరిద్దరు కలిసి వార్ 2 చిత్రం చేస్తున్నారు. ఆగస్ట్‌లో విడుదల కానున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# ఈ వయస్సులోను ఇంత అందమా

తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ముద్దుగుమ్మ జెనీలియా డిసౌజా. ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోల సరసన ఆమె నటించిన చిత్రాలు అభిమానుల హృదయాల్లో నిలిచిపోయాయి. 1987, ఆగస్టు 5న జన్మించిన జెనీలియా, 'తుజే మేరీ కసమ్' సినిమాతో బాలీవుడ్‌కు పరిచయమయ్యారు. ఇందులో హీరోగా రితేష్ దేశ్ ముఖ్ నటించారు. మొదటి సినిమా సమయంలోనే వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఆ ప్రేమ చాలా కాలం కొనసాగి, 2012లో ఇరు కుటుంబాల సమక్షంలో వారు పెళ్లి చేసుకున్నారు.తెలుగులో 'బాయ్స్' సినిమాతో అరంగేట్రం చేసిన జెనీలియా, 'బొమ్మరిల్లు', 'సాంబ', 'ఆరెంజ్', 'నా అల్లుడు' వంటి హిట్ చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. ఆమె చేసిన పాత్రలు ఎంతో సహజంగా ఉండటంతో అభిమానులు జెనీలియాని తెలుగింటి అమ్మాయిగా భావించారు. ఇక జెనీలియా భర్త రితేష్ దేశ్ ముఖ్ రాజకీయ కుటుంబానికి చెందిన వ్యక్తి. ఆయన తండ్రి విలాస్ రావ్ దేశ్ ముఖ్ మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి. మొదట్లో వారి ప్రేమకుఉండటంతో అభిమానులు జెనీలియాని కుటుంబం ఒప్పుకోలేదు. కానీ జెనీలియా



మంచితనానికి ఫిదా అయిన విలాస్ రావ్ వారి ప్రేమని అంగీకరించి పెళ్లి చేశాడు. ఇప్పుడు ఈ జంటకు ఇద్దరు కుమారులు ఉన్నారు.పెళ్లి తర్వాత కొన్నేళ్లు సినిమాలకు దూరంగా ఉన్న జెనీలియా, ఇటీవలి కాలంలో బాలీవుడ్ సినిమాలతో మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చారు. ప్రస్తుతం హిందీలో వరుసగా ప్రాజెక్ట్స్ చేస్తూ అలరిస్తూ ఉంది. ఇక తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అందం, ఆకర్షణలో ఆమె ఇప్పటికీ అప్సరసే అన్నంతగా మెరిసిపోతుంది.ఈ ఏజ్‌లో కూడా జెనీలియా ఇంత గ్లామర్ ఎలా మెయింటైన్ చేస్తుంది అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం జెనీలియా పిక్స్ సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి.

# దిల్ రాజు సోదరుడు సంచలన వ్యాఖ్యలు

దిల్ రాజు సోదరుడు, ప్రముఖ డిస్ట్రిబ్యూటర్, నిర్మాత శిరీష్ తాజాగా చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీలో కలకలం రేపుతున్నాయి. గేమ్ ఛేంజర్ ఫలితం మీద, రామ్ చరణ్ కనీసం ఫోన్ కూడా చేయలేదన్న విషయంలో శిరీష్ మట్లాడిన మాటలు వివాదానికి తెరలేపాయి. నిర్మాత నాగవంశీపై ప్రశంసలు కురిపిస్తూనే మైత్రి మూవీ మేకర్స్‌పై ఆరోపణలు చేశారు శిరీష్. మరోవైపు రామ్ చరణ్ సినిమాలపై చేసిన వ్యాఖ్యలతో ఇండస్ట్రీలో కొత్త చర్చ మొదలవడంతో పాటు, సోషల్ మీడియాలో ఫ్యాన్స్ వార్‌కు కూడా దారి తీస్తున్నాయి. శిరీష్ మాట్లాడుతూ.. "ఇండస్ట్రీలో డిస్ట్రిబ్యూటర్లను నిజంగా ఆలోచించే నిర్మాత ఎవరైనా ఉన్నారంటే అది నాగవంశీ. ఆయన చేసిన సినిమాల వల్ల ఎవరైనా నష్టపోతే వెంటనే వాటిని పూడ్చే ప్రయత్నం చేస్తారు.నా విషయంలో కూడా ఎంతోమంది డిస్ట్రిబ్యూటర్లకు ఆయన సాయం చేశారు. అందుకే ఆయన ఎలాంటి రేటు చెప్పినా మేం వెంటనే తీసుకుంటాం," అంటూ పేర్కొన్నారు. కానీ మైత్రిలో అలా ఉండదు. ప్రతీ సారి ఎక్కువ రేట్లు చెబుతుంటారని, వారు చెప్పిన రేట్లకే కొనాల్సి ఉంటుందని, అక్కడ మాత్రం డిస్ట్రిబ్యూటర్లు ఎంత నష్టపోయినా మైత్రి వాళ్లు పట్టించుకోరు అని శిరీష్ చెప్పుకొచ్చారు. మైత్రి నుంచి తీసుకున్న సవ్యసాచి వల్ల మేం రూ.3 కోట్ల నష్టం చూసాం. గ్యాంగ్ లీడర్, అంటే సుందరానికి వల్ల ఒక్కొక్క మూవీకి రూ.2 కోట్ల నష్టపోయాం. కొన్ని సర్దుబాటు చేస్తామని



చెప్పారు కానీ ఇప్పటికీ చేయలేదు అని ఆరోపించారు.శిరీష్ చెప్పిన దాని ప్రకారం, ఉప్పెన సమయంలో మైత్రితో విభేదాలు చేసిన సినిమాల వల్ల ఎవరైనా నష్టపోతే వెంటనే వచ్చాయని, ఆ సినిమా వాళ్లే స్వయంగా డిస్ట్రిబ్యూట్ చేసుకున్నారని చెప్పారు. పుష్ప సినిమాలో కూడా రేటింగ్ విషయంలో తేడాలు వచ్చాయని తెలిపారు. ఆచార్య సినిమాకు కొరటాల శివ చెప్పిన ధర అధికంగా ఉండటంతో, చివరికి వారు ఆ డీల్ నుంచి తప్పుకున్నట్టు తెలిపారు. ఆ సినిమా వరంగల్ శ్రీన్‌కు వెళ్లి భారీ నష్టాలను తెచ్చిందని వివరించారు."డబ్బింగ్ రూపంలో వచ్చిన పెద్దన్న (అన్నాత్తే)కి రూ.12 కోట్లు నష్టపోయాం. బీస్ట్, వేట్టయాన్ వంటి సినిమాలు కూడా నష్టాల్లో పడ్డాయి. ఒక్క జైలర్ మాత్రమే లాభాలు తీసుకువచ్చింది అని పేర్కొన్నారు. ప్రస్తుతం సునీల్ నారంగ్‌తో జరిగిన కూలీ సినిమా డీల్‌ను ప్రస్తావిస్తూ, మొదట ఇది రూ.30 కోట్లకు లాక్ అయిందని, ఇప్పుడు క్రేజ్ పెరగడంతో రూ.45 కోట్ల వరకు చేరినట్టు వెల్లడించారు.శిరీష్ వ్యాఖ్యలు ప్రస్తుతం టాలీవుడ్ వ్యాపార వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.

# రాజమండ్రిలో హీరో రామ్‌కి చేదు అనుభవం




ఈ మధ్యకాలంలో సెలబ్రెటీలకు పర్సనల్ లైఫ్ అనేది లేకుండా పోతోంది. ఫ్యాన్స్ మరీ వైలంట్‌గా మారడంతో వాళ్లు బయట తిరగాలంటేనే జంకుతున్నారు. ఇటీవల చెన్నై ఎయిర్‌పోర్టులో సీనియర్ సింగర్ చిత్రతో సెల్ఫీల కోసం ఎగబడిన అభిమానులు ఆమెను తోసేయడంతో స్వల్పంగా గాయపడ్డారు. తాజాగా హీరో రామ్ అలాంటి ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. పి.మహేశ్‌బాబు డైరెక్షన్లో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంతో రామ్ హీరోగా 'ఆంధ్రా కింగ్ తాలూకా' అనే సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. ఇందులో కన్నడ స్టార్ ఉపేంద్రకు అభిమానిగా రామ్ నటించనున్నాడట. ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టైటిల్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.తాజాగా ఈ చిత్ర షూటింగ్ ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో జరుగుతోంది. యూనిట్ అంతా షెరటాన్ హెూటల్‌లో బస చేస్తున్నారు. రామ్ ఒక్కడికి వీఐపీ రూమ్ ఇవ్వగా.. మిగిలిన వారంతా నార్మల్ రూమ్స్‌లో బస చేశారు. రామ్ ఉంటున్న రూమ్‌కి వెళ్లాలంటే కచ్చితంగా లిఫ్ట్ యాక్సెస్ కావాలి. అయితే సోమవారం రాత్రి 10 గంటల సమయంలో హెూటల్‌కి వచ్చిన ఇద్దరు వ్యక్తులు రిసెప్షన్‌లో ఉన్న సిబ్బందిని కలిసి తాము చిత్ర యూనిట్ సభ్యులమని, లిఫ్ట్ యాక్సిస్ కావాలని అడిగారు. కనీసం వారి నుంచి వివరాలు తెలుసుకోని హెూటల్ సిబ్బంది వెనకా ముందూ ఆలోచించకుండా లిఫ్ట్ యాక్సెస్ ఇచ్చేశారు. దీంతో వారు లిఫ్ట్ ఎక్కి నేరుగా రామ్ రూమ్‌కి వెళ్లి తలుపులు బాదడం మొదలుపెట్టారు.ఆంధ్రా కింగ్ తాలుకా గ్లింప్స్.. రామ్ లుక్స్ అదుర్స్మరుసటి రోజు ఉదయమే షూటింగ్ ఉండటంతో రామ్ అప్పటికే నిద్రపోయారు. అయితే ఆ శబ్దాలు విన్న ఆయన తెలివిగా ఆలోచించారు. తలుపులు తీయకుండా వెంటనే యూనిట్ సభ్యులకు ఫోన్ చేయగా.. వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో రాజమహేంద్రవరం పోలీసులు క్షణాల్లో అక్కడికి చేరుకుని ఆ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఆ ఇద్దరు మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించారు. ఈ వార్త బయటకు రావడంతో రామ్ ఫ్యాన్స్ షాక్‌కి గురయ్యారు. ఒకవేళ రామ్ యూనిట్‌కి ఫోన్ చేయకుండా తలుపులు తీస్తే ఏం జరిగేదో అని ఊహించుకుని టెన్షన్ పడ్డారు. ఇలాంటి చేష్టల వల్ల కొందరు రాజమహేంద్రవరం పరువు తీస్తున్నారని నగరవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.' ఆంధ్రా కింగ్ తాలూకా ' చిత్రాన్ని దసరా కానుకగా ఈ ఏడాది సెప్టెంబర్ 25న రిలీజ్ చేసేందుకు నిర్మాతలు ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆ డేట్‌కి అఖండ 2, ఓజీ చిత్రాలు లాక్ చేసుకోగా.. ఇప్పుడు రామ్ వచ్చి ఆ ఇద్దరి టాప్ హీరోల మధ్య నలిగిపోతాడేమోనని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# సిగరెట్ తాగుతూ అడ్డంగా దొరికిన రష్మిక

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రస్తుతం టాలీవుడ్ లోనే కాదు చిత్ర పరిశ్రమ మొత్తానికే టాప్ హీరోయిన్ గా కొనసాగుతుంది. అమ్మడు పట్టిందల్లా బంగారంగా మారుతుంది. గత కొన్నేళ్లుగా ఆమె నటించిన ప్రతి పాన్ ఇండియా సినిమా భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా వంద కోట్ల క్లబ్ లో కూడా చేరుతున్నాయి. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న రష్మికకు వివాదాలు కొత్తకాదు. అమ్మడు అందరిముందు ఒక స్టేట్మెంట్ ఇవ్వడం.. ఆమెనే ఆ స్టేట్మెంట్ ను బ్రేక్ చేయడం.. దాన్ని ట్రోలర్స్ ట్రోల్ చేయడం జరుగుతూనే ఉంది.గతంలో రష్మిక.. పాత్రకు ప్రాధాన్యత లేకుండా హీరోల వెంటపడి.. సాంగ్స్ కు మాత్రమే పరిమితమయ్యే పాత్రలు చేయనని ఖరాఖండీగా చెప్పేసింది. కానీ, ఆ తరువాత సరిలేరు నీకెవ్వరూ సినిమాలో మహేష్ బాబు సరసన అలాంటి పాత్రలోనే నటించి ట్రోల్ కు గురైంది. అంత పెద్ద స్టేట్మెంట్ ఇచ్చి ఈ సినిమాలో నువ్వు చేసింది ఏంటి అంటూ నెటిజన్స్ ట్రోల్ చేశారు. ఇక ఆ ఒక్క సినిమాలో తప్ప రష్మిక మిగిలిన సినిమాల్లో మంచి పాత్రలనే ఎంచుకుంటూ వచ్చింది. దీంతో అక్కడితో ఆ విషయాన్నీ నెటిజన్స్ వదిలేశారు.ఇక తాజాగా మరోసారి రష్మిక మరో కొత్త స్టేట్మెంట్ పాస్ చేసింది. సిగరెట్ తాగే సన్నివేశాలు ఉన్న సినిమాలను చేయనని, అలా చేయాల్సి వస్తే సినిమానే మానేస్తానని చెప్పి షాక్ ఇచ్చింది. తాజాగా వి ద విమెన్ కార్యక్రమంలో పాల్గొన్న రష్మిక తాను స్మోకింగ్ ను ఎట్టి పరిస్థితిలో ప్రోత్సహించను అని చెప్పుకొచ్చింది. ' వ్యక్తిగతంగా నేను



సిగరెట్ తాగను. సినిమాల్లో కూడా వాటిని నేను ప్రోత్సహించను. అలాంటి సన్నివేశాల్లో నటించడానికి కూడా ఇష్టపడను. ఇది నా పర్సనల్ అభిప్రాయం. ఒకవేళ అలాంటి సీన్స్ కచ్చితంగా సినిమాలో ఉండాలి అని అంటే.. ఆ సినిమాను వదులుకుంటాను' అని చెప్పుకొచ్చింది.ఇక రష్మిక స్టేట్మెంట్ ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. నిజంగా రష్మిక తీసుకున్న నిర్ణయం మంచిదే కానీ, ఆమె సినిమాల్లో ఆల్రెడీ స్మోకింగ్ సీన్ లో నటించింది. భీష్మ సినిమాలో నితిన్ సిగరెట్ కాలుస్తుంటే.. ఆమె లాక్కొని మరీ సిగరెట్ తాగుతుంది. ఆ సిగరెట్ నిజమైందా.. ? కాదా.. ? అనేది పక్కన పెడితే అది కూడా సిగరెట్ తాగినట్లే కదా. ఆ లెక్కన ఆమె ఇచ్చిన స్టేట్మెంట్ తప్పు అని ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. అప్పుడు నీ స్టేట్మెంట్ ఏమైంది. అప్పుడు సిగరెట్ తాగడం నీకు నచ్చదు అని తెలియదా అని ఏకిపారేస్తున్నారు.సిగరెట్ విషయంలో రష్మిక

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861